నవశక్తి

Vol. 2, no. 33

(Aug. 2, 1939)

బెజవాడ, 1939

Record no. 682

Navaśakti

Vol. 2, no. 33

(Aug. 2, 1939)

Bejavāḍa, 1939

Record no. 682

యుద్ధ ప్రతికూల సంచిక

Regd. No. M. 3824

నవశక్తి

సం॥ చందా రు 3

విడి ప్రతి అణా

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వారపత్రిక

సంపుటం 2 } బుధవారం 2–8–39 బెజవాడ { సంచిక 33.



గత ప్రపంచ మహాయుద్ధ ఫలితంగా 1 కోటి 30 లక్షల మంది చనిపోయారు.

ప్రపంచ యుద్ధంవస్తే మనమేమి చెయ్యాలి ?

రాబోయే సామ్రాజ్యవాద యుద్ధంలో భారతీయులు బ్రిటిష్ ప్రభుత్వానికి సహాయం చేయరని కాంగ్రెసు మహాసభ తీర్మానించియుంది. కాని, ఆతీర్మానాన్ని ఏవిధంగా ఆచరణలో పెట్టాలో ప్రజలకు తెలియజెప్పలేదు. మ్యూనిక్ సంధి జరిగే రోజుల్లో యుద్ధము ఏనిమిషాన ప్రకటించబడుతుందో, అని అందరూ ఆందోళనపడుతూంటే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు ఢిల్లీలో సమావేశమైనారేగాని యుద్ధం ప్రకటించబడిన తక్షణము ఎవరేమిచేయాలో సూచించి యుండలేదు. మొన్న భూలాభాయి దేశాయిగారు ఇంగ్లండునుంచి తిరిగి వచ్చాక మహాసంగ్రామం ఏనిమిషాన వస్తుందో చెప్పజాలమని తెలవిచ్చారు: యుద్ధసన్నాహాలు దేశంలో విపరీతంగా జరుగుతున్నాయి. పల్లెటూళ్లలో రిక్రూట్ మెంట్ అవిచ్ఛిన్నంగా సాగుతోంది.

ఇట్టి పరిస్థితుల్లో కాంగ్రెసు తీర్మానాన్ని ఏవిధంగా ఆచరణలో పెట్టాలో ప్రజలకు బోధిస్తేగాని, యుద్ధం ప్రకటించబడిన తర్వాత కష్టసాధ్యమవుతుంది. మొదటి విషయం, రిక్రూట్ మెంటును వ్యతిరేకంగా ప్రచారంచేస్తే అంటీ రిక్రూట్ మెంటు చట్టాన్ని ప్రభుత్వం ఆచరణలో పెట్టి, ప్రచారకుల్ని శిక్షిస్తుంది. రెండోవిషయం కొత్తగా పార్లమెంటులో ప్యాసుకానున్న చట్టం ప్రకారం, కాంగ్రెసు మంత్రులకున్న స్వల్ప అధికారాలు వైస్రాయి లాక్కొని నిర్బంధ విధానం జోరుచేస్తారు. మూడోవిషయం, పీనల్‌కోడు ప్రకారం, సాధారణ చట్టాలక్రిందనే యుద్ధప్రతికూల ప్రచారకుల్ని ప్రభుత్వం శిక్షించవచ్చు. యుద్ధం రాకపూర్వమే తగిన ప్రచారం, చట్టుదిట్టాలు చేసుకొంటే, యుద్ధంవచ్చాక పని సులభమవుతుంది. కాబట్టి కాంగ్రెసు నాయకులు యీక్రింది కార్యక్రమాన్ని యిప్పటి నుంచీ ప్రచారంచేయాలని కోరుతున్నాం. ఇందులో ఒక్క అంశమూ కాంగ్రెసు మూలసూత్రాలకుగాని, కాంగ్రెసు సాంప్రదాయాలకుగాని, ఏవిధంగాను వ్యతిరేకంకాదు. 1914-18 ప్రపంచ సంగ్రామంలో మన కాంగ్రెసు నాయకులు చేసిన పొరపాటు మళ్లీచేయకుండా, కాంగ్రెసు తీర్మానాన్ని ఆచరణలో పెట్టాలనుకుంటే, ఒక కార్యక్రమాన్ని ప్రజలకు సూచించవలసి యుంటుంది. నాయకులు ధైర్యంతో నిలబడి, ప్రజలను నడిపించగలిగితే, సంపూర్ణ స్వరాజ్యం లభిస్తుంది.

పన్నుల నిరాకరణ.

యుద్ధం ప్రకటించబడిన మర్నాడు రైతులు పన్నుల నిరాకరణ ప్రారంభించాలి. ఇందువల్ల ప్రభుత్వానికి 39 కోట్ల రూపాయలు నష్టం వస్తుంది. భూమి శిస్తు కాంగ్రెసు మంత్రుల స్వాధీనంలో ఉందికదా. పన్నులు నిరాకరిస్తే కాంగ్రెసు మంత్రుల్ని బలహీనపరచడంకాదా? అని పాఠకులు ప్రశ్నించవచ్చు. ఇండియా అక్టు 12 వ సెక్షన్ ప్రకారం యుద్ధం వంటి అసాధారణ పరిస్థితులు ఏర్పడితే కాంగ్రెసు మంత్రుల అధికారాలను వైస్రాయి స్వాధీనపరచుకోవడమేకాకుండా పార్లమెంటులో ప్యాసు కానున్న సవరణచట్టం ప్రకారం మన మంత్రుల్ని మట్టి[illegible]బుగా చేస్తారు. అప్పుడు మంత్రులు [illegible]నికి సహాయమైనా చేయాలి, లేదా [illegible]నా రావాలి. మరోమార్గం ఉండదు.

కాని కాంగ్రెసు తీర్మానం ప్రకారం సహాయంచేయరు. అప్పుడు మిగిలింది బయటికి రావడమే.

గవర్నమెంటు రైతులతోబాటు జామీందారీ రైతులు, సంస్థానప్రజలుకూడా పన్నులు చెల్లించడం మానివేయాలి. ఎందువల్లనంటే, జమీందార్లు, సంస్థానాధీశులు, మొదటినుంచీ విదేశ ప్రభుత్వానికి సహాయం చేస్తున్నవారే.

పన్నులతోబాటు ఋణాలుకూడా యివ్వకూడదు. యుద్ధం ప్రకటించబడితే, బ్రిటిష్‌వారికి కొన్నికోట్ల రూపాయలు ఋణం కావలసి వస్తుంది. ప్రజలను మభ్యపెట్టి, ఎక్కువ వడ్డీరేట్లు ప్రకటించి, నిర్బంధవిధానం అవలంబించి వసూలుచేస్తారు గత యూరోపు మహాసంగ్రామములో ఆ విధంగా చేశారు. రేపుకూడాచేస్తారు.

బ్యాంకుల బహిష్కారము

ఇది జరగకుండా యిప్పటినుంచీ జాగ్రత్తపడాలంటే, బ్యాంకులలో డిపాజిట్లు ఉంచుకున్నవారు తక్షణమే వాటిని విత్‌డ్రా చేసుకోవడం మంచిది. యుద్ధంవస్తే, డిపాజిటర్ల అనుమతి లేకుండానే ప్రభుత్వం ఆ ధనాన్ని వాడుకొంటుంది. అపుడు విత్‌డ్రా చేసుకుంటాం అంటే యివ్వరు; కాబట్టి ఇప్పుడే విత్‌డ్రా చేసుకుంటే తమ ధనాన్ని జాగ్రత చేసుకోవడమే కాకుండా, స్వరాజ్య సమరానికి సహాయపడిన వారౌతారు. అదీకాక, యుద్ధంలో ఇంగ్లండు గెలుస్తుందో, ఇంగ్లండు శత్రువు గెలుస్తుందో చెప్పలేము. ఇంగ్లండుఓడిపోతే ఆ ఋణాలు తిరిగి యివ్వడం కల్ల.

పోస్టల్ సేవింగ్సు బ్యాంకులవిషయంకూడా ఇంతే.

రైల్వేలు, స్టీమర్లు, హార్బర్లు.

రైల్వేలలోను, స్టీమర్లలోను, హార్బర్లవద్ద, పనిచేసే కార్మికులు యుద్ధప్రతికూలోద్యమానికి కీలకంవంటివారు. రైల్వేకార్మికులు ఆ సమయాన సమ్మెకట్టితే సిపాయిలు ఒకచోటనుండి మరొకచోటికి వెళ్లడం సాధ్యపడదు. రైతుల మీద నిర్బంధవిధానం ప్రయోగించడానికి పోలీసులు, మిలిటరీ, ఒకచోటనుండి మరొకచోటకు కదలడానికి వీలుండదు. ఇంతేకాకుండా మన దేశంలో ఆయుధాలను తయారుచేసే కర్మాగారాలెన్నో ఉన్నాయి. యుద్ధభూమికి ఆయుధాలను తయారుచేసేకర్మాగారాలెన్నోఉన్నాయి. యుద్ధభూమికి ఆ ఆయుధాలు పోవాలంటే బొంబాయి వగైరా రేవులవరకు రైళ్లలోనే వెళ్లాలి లేక ఇంగ్లండునుంచి ఇంగ్లీషు సిపాయిలుగాని తుపాకులు వగైరా ఆయుధాలుగాని, బొంబాయి వంటి రేవుల్లో దిగితే, వాటిని దేశంలోపలికి రైళ్లే తీసుకుపోవాలి. ఇదేవిధంగా స్టీమర్లుకూడా విదేశాలకుగాని, విదేశాలనుండిగాని, వెళ్లేవచ్చే ఆయుధసామగ్రిని బంద్‌చేయడానికి స్టీమరు కార్మికులు, హార్బరు కార్మికులు తోడ్పడతారు. చివరకు, ఒక చోటినుండి మరొకచోటికి ఉత్తర ప్రత్యుత్తరాలు సహితం పోకుండా మెయిల్ బండ్ల కార్మికులు సమ్మె చేయాలి.

టెలిగ్రాఫ్ టెలిఫోను ఆఫీసులలో పనిచేసే గుమాస్తాలు, కార్మికులుకూడా సమ్మెచేస్తే ఎక్కడివార్త అక్కడే నిలిచిపోతుంది.

ఆయుధ కర్మాగారాలు

తరువాత పూనా, డండం, కర్కీ, వగైరా ప్రదేశాలలో ఆయుధ కర్మాగారాలున్నాయి. జబ్బల్పూరువద్ద క్రొత్తగా కొన్ని నిర్మించబోతున్నారు. జంషెడ్‌పూర్ వగైరా ప్రదేశాలలో యినుము, ఉక్కు పరిశ్రమలున్నాయి. యుద్ధసమయంలో యీ కార్మికులు సమ్మె చేస్తే యుద్ధరంగంలో సిపాయిలకు, సోల్జర్లకు, ఆయుధాలు సప్లయి కావు. నెల్లిమర్ల, చిట్టివలస మొదలైనచోట్ల జూట్‌మిల్లులున్నాయి. ఇసుకసంచులు ఎన్నో లక్షలు యీ మిల్లులలో తయారౌతున్నాయి. ఆ మిల్లుకార్మికులు సమ్మె చేస్తే సంచులు ఉత్పత్తికావు. యుద్ధక్షేత్రానికి సంచులు వెళ్లకపోతే, సోల్జర్లు శత్రువులవల్ల దెబ్బతింటారు.

బొగ్గు గనులలో పనిచేసే కార్మికులుకూడా పనిమానివేస్తే, రైళ్లకుగాని స్టీమర్లకుగాని బొగ్గు దొరకదు.

బర్మా ఆయిల్ కంపెనీ, స్టాండర్డు ఆయిల్ కంపెనీ, మొదలైన పెట్రోలు ఉత్పత్తిస్థలు కూడా మనదేశంలో ఉన్నాయి. పెట్రోలు లేకపోతే మోటార్ లారీలుగాని, యుద్ధవిమానాలుగాని, నడవవు. యుద్ధవిమానం వరుసగా నాలుగు గంటలకంటె ఎక్కువ ప్రయాణం చేయలేదు. ఏదో ఒక ఏరోడ్రోంవద్ద ఆగి, పెట్రోలు పోసుకొని, తిరిగి ప్రయాణం సాగించాలి. కాబట్టి, పెట్రోలు ఉత్పత్తిచేసే కార్మికులు, ఆయా కర్మాగారాలలో సమ్మెచేస్తే యుద్ధవిమానాలకు ఆహారం ఉండదు.

మిలిటరీ

"ఇకమిలిటరీ మిగిలింది. సైన్యంలో చేరవద్దని ప్రజలలో ప్రచారంచేస్తాం. కాని, చేరినతరువాత కూడా వారు దేశస్వాతంత్ర్యానికి ఏవిధంగా తోడ్పడగలరో చెప్పాలి. 1930లో పెషావర్‌లో కాంగ్రెసు వాలంటీర్లమీద తుపాకులు కాల్చవలసిందని మిలిటరీకి ఉత్తరువు చేశారు. సుమారు 20 మంది సైనికులు కాల్చ నిరాకరించారు. వారే గర్వాలీసైనికులు. అదేవిధంగా రేపు పన్నుల నిరాకరణోద్యమాన్నిగాని, సమ్మెలనుగాని, అణచడానికి తుపాకులు కాల్చమంటే మిలిటరీ నిరాకరించాలి. తాముకూడా రైతులు, కూలీల కుటుంబాలనుండే వచ్చారు కాబట్టి, ప్రజాఉద్యమాలయెడల సహజంగా వారికి సానుభూతి ఉంటుంది.

ఈవిధంగా, దేశంఅంతటా సర్వవ్యాపిత సమ్మె (General Strike) ను ప్రకటిస్తే, స్వరాజ్యం లభించదా?

మనం జ్ఞాపకముంచుకోవలసిన విషయం మరొకటి ఉంది. ఇంగ్లండ్, అమెరికా, జర్మనీ ఫ్రాన్సు వగైరా దేశాలలో కార్మికులు యుద్ధసమయంలో సమ్మెచేస్తారు. అక్కడ స్వరాజ్యం ఉన్నప్పటికీ, కార్మికులు అధోగతిలోఉన్నారు. ఒక్క సోవియట్ యూనియన్‌తప్ప మిగిలిన దేశాలలో పెట్టుబడిదార్లదే పెత్తనం అంతా. యుద్ధంలో గెలిస్తే ఆ గెల్చిన లాభాలు కార్మికులకియ్యరు. ధనికులేపంచుకుంటారు. ఈరహస్యము అక్కడి కార్మికులు గ్రహిస్తున్నారు. యుద్ధం వచ్చినప్పుడే తాము విముక్తిని పొంది నిజమైన ప్రజారాజ్యాన్ని స్థాపించడానికి పోరాటం సల్పుతారు. బ్రిటిష్ కార్మికులు ఇంగ్లండులోను, భారతకార్మికులు, కర్షకులు, ఇండియాలోను, సమ్మెచేస్తే, ప్రభుత్వం ప్రజలచేతుల్లోకి సులభముగా వస్తుంది.

పై కార్యక్రమంలో దౌర్జన్యం ఏమాత్రమూ లేదు. కాంగ్రెసు సూత్రాలకుగాని, కాంగ్రెసు తీర్మానాలకుగాని ఏవిధంగాను భంగం వాటిల్లకుండా ఉద్యమాన్ని నడిపించవచ్చు. అది కాంగ్రెసు నాయకుల చేతుల్లోఉంది. ధైర్యంతో ముందుకు రావడమే వారు చేయవలసింది.

'ఉదయభారతి గురుకులం'

విన్నపము

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా తేలప్రోలు గ్రామమునకు రెండుమైళ్ళ దూరమున విశాలమయిన తోటలో "ఉదయభారతి గురుకులం" అను ఆదర్శ బాలబాలికల వసతి పాఠశాల స్థాపించబడినది. ఇందు 7-13 సంవత్సరముల వయస్సుగల బాలబాలికలను చేర్చుకొనబడి విద్యగఱపబడును.

ఇచట విద్య వార్ధా విద్యావిధానంలోని ముఖ్యసూత్రన్ని అవలంబించి అన్ని విషయాలు గృహపరిశ్రమల ననుసరించి నేర్పబడతాయి. పుష్టికరమయిన ఆహారం ఉల్లాసకరమయిన ఖేలనం, బలకరమయిన వ్యాయామం, మనోవికాసకరమయిన విద్యాప్రణాళిక ఏర్పాటు చేయబడిన "ఉదయభారతి"లో గురుకుల వాసము పూర్తిచేసుకొని, జీవితరంగమునందు ప్రవేశించునికి, విద్యార్థులు స్వయం శిక్షణ, స్వయం పోషణ, స్వయం సహాయం, ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, స్వార్థత్యాగంగల ఆదర్శపౌరులు కాగలరు.

ఇందు నవారునేత, నూలువడకుట, ముద్రణ, బైండింగు, గుండీలు చేయుట, వడ్రంగము ప్రారంభింపబడినవి. "ఉదయభారతి" యందు సక్రమముగా ఆరుసంవత్సరములు గురుకుల వాసము పూర్తిచేసిన విద్యార్థులు కాశీ యెంట్రెన్సు పరీక్షలో నెగ్గుటయేగాక తెలుగులో విద్వాన్ ప్రిలిమినరీ, హిందీరాష్ట్రీ భాషలకు సమానమగు జ్ఞానము సంపాదించగలరు. అన్నింటిని మించి చక్కని నడవడి, ఆదర్శము సంస్కారము అలవరచుకొనగలరు.

ఇట్టి సంస్థకు విరాళము లొసగియు, విద్యార్థుల బంపియు "ఉదయభారతి"ని చిరస్థాయిగా యొనర్పవలసిన భారం ఆంధ్రమహాజనులదై యున్నదని మనవిచేయుచున్నాము.

వివరాలకు:—వి యం. శర్మ, యం. ఏ. ప్రిన్సిపాల్, ఉదయభారతి అని వ్రాసిన బడయగలరు.

గుంటక పుల్లారెడ్డి
ఆర్. యస్. విశ్వనాథ్

* * *

విద్యావనం

విద్యావనం నానాటికి అభివృద్ధిచెందుచున్నది. ఇప్పటికి 40 మంది విద్యార్థులు, 10 మంది విద్యార్థినులు వసతి పాఠశాలకో ప్రవేశించినారు. ఇంకను రావలసినవారు 20 మందిదాకా యున్నారు. దైనిక విద్యార్థినులు 30 మందివరకున్నారు. సంగీతము, కుట్టుపని, చిత్రలేఖనము, సవారి, కవాతు, లాఠీ మొదలగు కళలు మామూలు పాఠ్యక్రమంతోపాటు ప్రారంభింపబడినవి. బెనారెస్ ఎంట్రెన్సు పరీక్షకు 5 గురు చదువుచున్నారు. హిందీ ప్రాథమిక పరీక్షకు 6 గురు చదువుచున్నారు. 3 వ ఫారము స్టాండర్డువరకు క్లాసులు విభజింపబడినవి. కార్యక్రమము చక్కగా సాగుచున్నది.

మంతెనవారి పాలెం ప్రధానాధికారి,
గుంటూరు జి॥ తుమ్మల వెంకటసుబ్బయ్య

సంపుటం 2
సంచిక 33

నవశక్తి

బుధవారం
2-8-39

సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు). కంభంపాటి సత్యనారాయణ. పుచ్చలపల్లి సుందరయ్య. తుమ్మల వెంకట రామయ్య.

మునగాల ఖైదీలను విడుదల చేయాలి.

మునగాల సత్యాగ్రహంలో అరెస్టు కాబడిన ఖైదీలు షుమారు 90 మంది యింకా జైలులోనే వున్నారు. సత్యాగ్రహం ఆపుచేయుచూ ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ కార్యదర్శిగారు చేసిన ప్రకటనలో రైతులు — జమీందారు మధ్య నున్న తగవును బ్రహ్మయ్యగారి తీర్పు ననుసరించి పరిష్కారము చేయడానికి ఎర్నేని సుబ్రహ్మణ్యం గారిని ప్రభుత్వము నియమించినట్లును, సత్యాగ్రహం పూర్తిగా ఆపుచేయబడిన కొలది రోజులకే ఖైదీలను విడుదల చేయబడతారని వాగ్దానం గావించబడినట్లును తెలియజేసారు ప్రభుత్వ ఉత్తరువుల ననుసరించి ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు మునగాలవెళ్ళి రైతులు జమీందారు మధ్యనున్న తగవులను విచారించ మొదలిడారు. రైతులు చెల్లించవలసిన శిస్తులను క్రమంగా చెల్లించుతున్నారు. కాని రెవిన్యూ మంత్రిగారిచే వాగ్దానం గావించబడినట్లు చెప్పబడిన ఖైదీల విడుదల మాత్రం యింతవరకు జరుగలేదు.

ప్రస్తుతము జైలునందున్న మునగాల ఖైదీలందరు ఇమ్మడి పాపయ్యగారి భూమి ఆక్రమణను ప్రతిఘటిస్తూ అరెస్టు చేయబడి శిక్షింపబడినవారే. ఆ భూమి జమీందారు తన ఆక్రమణలో వుందనియు, సత్యాగ్రహులు అక్రమంగా తన భూమిలో ప్రవేశించుతున్నారనియు, ప్రభుత్వ ఉద్యోగుల సహాయ మపేక్షించెను. భూమి న్యాయముగా ఇమ్మడి పాపయ్యగారిదేననీ, భూమిపై హక్కు అతనిదేనని రుజువుచేయడానికీ, వ్యవసాయంలో అనికి సహాయం చేయడానికీ, భూమిలో ప్రవేశించిన సత్యాగ్రహులు, జమీందారుకు సహాయంగా వచ్చిన పోలీసువారిచే అరెస్టు చేయబడి, శిక్షింపబడి జైలు కంపబడిరి.

24-7-39 తేదీని ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు సత్యాగ్రహం జరుపబడిన ఇమ్మడి పాపయ్యగారి భూమి విషయమై తీర్పు చెప్పారు. ఆ భూమి యిమ్మడి పాపయ్యగార్కి యిప్పించి వేయబడింది. జమీందారు ఆభూమి విషయమై కోర్టులో వున్న దావాలు ఎత్తివేసికొంటానన్నాడు. అనగా జైలునందున్న మునగాల ఖైదీల అరెస్టుకు కారణమయిన భూమిపై హక్కు ఇమ్మడి పాపయ్యగారిదని తీర్పుద్వారా రుజువుపడింది. ఆ భూమి ఆక్రమణకు శిక్షింపబడిన సత్యాగ్రహులు న్యాయమైన హక్కుకొరకే పోరాడిరని రుజువయింది.

రాయబారవర్గానికి సత్యాగ్రహం సంపూర్ణముగా ఆపుచేయబడిన తరువాత ఖైదీలు విడుదల చేయబడతారని వాగ్దానము గావించబడింది. కాని, యిప్పటికి రెండు నెలలయినను ప్రభుత్వము విడుదల గావించలేదు. సుబ్రహ్మణ్యంగారి తీర్పుతో సత్యాగ్రహము జరుపబడిన భూమిపై హక్కు ఇమ్మడి పాపయ్యగారిదే అని స్పష్టపడింది. ఇక మునగాల ఖైదీలను జైలు నందుంచుట-వాగ్దానం సంగతి వదలివేసినా- న్యాయం కాదు. కాన వెంటనే మద్రాసు ప్రభుత్వము మునగాల ఖయిదీలను విడుదలచేయాలి. రెవిన్యూమంత్రి ప్రకాశంగారు దీనివిషయమై వెంటనే ప్రయత్నము చేస్తారని, తమ వాగ్దానాన్ని నెరవేర్చుకొంటారని ఆశించుతాము.

మునగాల ఖయిదీల విడుదల వెంటనే జరగాలంటే ఆంధ్రరైతాంగము నెరవేర్చవలసిన 'డ్యూటీ' వుంది. కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలదే అయినా, మంత్రివర్గం తనకర్తవ్యం నెరవేర్చుకోనే టట్లు చేసే బాధ్యత ప్రజలపైనే వుంది. గ్రామ గ్రామాన రైతులు సభలు జరిపి మునగాల ఖయిదీలను విడుదల చేయాలని తీర్మానాలు చేసి, మంత్రులకు పంపండి, ప్రజాభిప్రాయము, ప్రజా ఒత్తిడియే మంత్రులను మేల్కొల్పుతుంది. ఇందులకై రైతుసంఘాలు వెంటనే పూనుకోవాలి, రైతుసేవకులు కాంగ్రెసు వాదులందరి సహకారముతో మంత్రులపై ఒత్తిడితేవాలి. మునగాల ఖయిదీలను విడుదల చేయాలనే ఆంధ్రరైతాంగపు ఘోషను తప్పక కాంగ్రెసు మంత్రివర్గము ఆలకించి, వెంటనే విడుదల చేస్తుందని ఆశించుతాము.

కాళీపట్నము తగాదా పరిష్కార మెప్పుడు ?

కాళీపట్నములో రైతులు సత్యాగ్రహం జరపడము, కాంగ్రెసు మంత్రివర్గము సలహాపై సత్యాగ్రహము ఆపుచేయడము అందరెరిగిన విషయమే. రెవిన్యూ మంత్రిగారు స్వయంగా అచటికి వెళ్లి విచారించారు. తరువాత ప్రభుత్వము కలెక్టరు ద్వారా విచారణ జరిపింది. ఇది జరిగి కొన్నినెలలు పైగా గడచిపోయింది. కాని ప్రభుత్వము యింతవరకు ఎట్టి ప్రకటన గావించి యుండలేదు. కాంగ్రెసు మంత్రి వర్గము యీవిధముగా ప్రజలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించక జాగుచేయుట బాగులేదు ప్రజలకు కాంగ్రెసు ప్రభుత్వము యెడల విశ్వాసము, నమ్మిక హెచ్చాలంటే, కాంగ్రెసు మహాసంస్థ గౌరవము పెంపొందాలంటే, యింతకంటే చురుగ్గా పనిచేయాలి.

జమీందారుగారు యీ తగాదా భూములను యితర రైతులకు అమ్మినసంగతి అందరికి విధితమే. కొన్న ఆసామీలకు ఆ భూములను అప్పగించుటకు కొలుచునప్పుడే రైతులు సత్యాగ్రహం సాగించారు. మరల యిప్పుడు ఆ కొన్నవారిని భూములను దున్నుకొనమని జమీందారు ప్రోత్సహించుచున్నట్లు కొన్నవారును అందులకు ఉద్యుక్తులైట్లునగూడ అచ్చటినుండి వార్తలు వచ్చుచున్నవి. మరల కాశీపట్నం రైతులకు జమీందారుకు తగాదారావచ్చును. ప్రభుత్వతీర్పు వెలువడకుండుటచేత, కాలహరణమగుటచేత మరల జమీందారు యీ చర్యలకు గడంగుటకు అవకాశము గల్గినది. ఈ సంవత్సరము వ్యవసాయ తరుణంకూడా మించిపోతూంది. బీదలగు రైతులు భూమిపైనే ఆధారపడువారుగాన, మద్రాసు ప్రభుత్వము కాళీపట్నము తగాదాపై తమ తీర్పును వెంటనే ప్రకటించాలి. అనాది సిద్ధంగా రైతులు అనుభవించుతున్న భూమిపై హక్కును వారికి ఖాయపరచాలి. ఇందుకై కాళీపట్నం రైతులు ఎదురు చూస్తున్నారు. ఈ తమ కర్తవ్యాన్ని వెంటనే నెరవేర్చాలని మద్రాసు మంత్రివర్గాన్ని, ముఖ్యంగా రెవిన్యూ మంత్రిగారిని హెచ్చరించుచున్నాము.

రైతు సంఘాలు, కాంగ్రెసు సంఘాలు ఆందోళన గావించి, మంత్రులపై ఒత్తిడి దెచ్చి, కాళీపట్నం రైతుల న్యాయమైన హక్కులు వెంటనే అమలు జరుగునట్లు చేస్తారని ఆశించుచున్నాము.

మన రాజకీయాలు

ప్రపంచ యుద్ధానికి సన్నాహాలు

రానోయే ప్రపంచ యుద్ధములో ఇండియాను ఆహూతి చేయడానికి బ్రిటిషు ప్రభుత్వము ఎంత తీవ్రంగా సన్నాహాలు గావిస్తూందో ప్రతిరోజునిచ్చే వార్తలవల్ల బోధపడుతుంది. ఇండియా దేశపు యుద్ధ విమానదళంలో ఒక భాగానికి మాత్రమే గత మే మాసంలో బ్లైన్‌హీమ్ ఏయిర్‌క్రాఫ్టు ఆధునిక యంత్రాలు అమర్చబడ్డాయి. రెండో భాగానికికూడా మొన్న జూలై మధ్య రోజుల్లో అమర్చబడినట్లు ఇండియా ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్ నగరంలో విమానాశ్రయం ఒకటి కొత్తగా నిర్మించడానికి స్థలం నిర్ణయించబడింది. "హిందూ" పత్రికయొక్క లండన్ విలేఖరి పంపిన వార్త ప్రకారం, ఛాట్‌ఫీల్డు కమిటీయొక్క సిఫార్సులు ఏ మాత్రము ఆలస్యం చేయకుండా, పూర్తిగా ఆచరణలో పెట్టడానికి ప్రభుత్వము పూనుకొన్నదనీ, ఇండియా దేశపు యుద్ధ వైమానిక దళాన్ని ఎక్కువ చేయడం, వాటికి ఆధునిక యంత్రాలు అమర్చడము, బ్రిటన్‌వద్ద తేలిక మరఫిరంగులు కొనడం, డండం—కిర్కీ—ఇషాపూర్ వగయిరా ప్రదేశాలలో ఆయుధాల ఉత్పత్తి చురుకుగాను, హెచ్చుగాను చేయడము— యీ కార్యక్రమమంతా యీ సంవత్సరాంతము లోపునే పూర్తి చేయబడుతుందనీ, తెలుస్తోంది.

ఇండియా రక్షణకొరకే ఇండియాలో సైన్యాలు ఉంచుతున్నామని చెప్పే ప్రభుత్వపు మాటలు వట్టిబూటకమని రుజువుచేయడానికి ఇండియానుండి ఈజిప్టుకు కొన్ని సైన్యాలు, మలయాకు కొన్నిసైన్యాలు కొద్దిరోజుల్లో పంపబడుతాయని లండన్ యుద్ధకార్యాలయము వారు ప్రకటించారు. అంటే, యుద్ధం వచ్చినప్పుడు ఇండియాగతి ఏమయినా, బ్రిటిష్ సామ్రాజ్యానికి మాత్రం దెబ్బ తగలకూడదు! ఇందుకే నేడు ప్రతిగ్రామంలోను జోరుగా రిక్రూటింగు సాగిస్తున్నారు.

ఇంతేకాక, ప్రజా ఉద్యమాలను అణచడానికి మన సైనికులు పనికిరారని కాబోలు, బ్రిటిష్ సైనికుల్ని పంపుతున్నారు. మొన్న 26 వ తేదీని సౌదాంప్టన్ నుంచి 400 మంది బ్రిటిష్ సైనికులు, ఉద్యోగస్థులు, బొంబాయి రేవులో దిగారు.

సంస్థానాధీశులు

సంస్థానాధీశులు ఫెడరేషన్ విషయమై బ్రిటిషు ప్రభుత్వంతో బేరాలు సాగిస్తున్నప్పటికీ, ప్రపంచయుద్ధము వస్తే, అందరూ ఒక్క పంక్తిని నిలబడి బ్రిటన్‌కు సహాయం చేస్తారు. మ్యూనిక్ ఒడంబడిక రోజుల్లో యుద్ధం రేపా, మాపా అని భయపడే సమయాన భారతసంస్థానాధీశులు రాజభక్తిని ప్రకటించి, సహాయాన్ని అర్పించినట్లే నేడుకూడా జైపూర్ మొదలైన రాజపుత్ర సంస్థానాధీశులు వైస్రాయికి టెలిగ్రాములు పంపుతున్నారు.

ఫెడరేషన్‌మాట యెటున్నా, యుద్ధంలో గ్రేట్ బ్రిటన్ ఓడిపోతే దానితోబాటు తాము నెత్తిమీద గుడ్డ వేసుకుని యెక్కడికో దయచేయవలసిందేనని యీ మహారాజులకు, రాజాధిరాజులకు, బాగా తెలుసు!

సంస్థానాలలో నిరంకుశత్వం

ప్రపంచము, ముఖ్యంగా గ్రేట్ బ్రిటన్, నేడు ఉన్న విషమ పరిస్థితులలో సంస్థాన ప్రజలు రాజకీయంగా ముందుకు వస్తే తమ రాజ్యాలకే భంగము వాటిల్లుతుందని సంస్థానాధీశులు నిరంకుశత్వాన్ని ఎక్కువ చేస్తున్నారు. విల్‌డ్యూరాంట్ అనే అమెరికన్ గ్రంథకర్తచే వ్రాయబడిన "భారతీయుల హక్కు" అను పుస్తకాన్ని మైసూరు సంస్థానపు బ్రిటిష్ రెసిడెంటు నిషేధించాడు. హైదరాబాద్ సంస్థానములో సాధారణంగా రాజకీయ సభలుగాని, ఊరేగింపులుగాని జరుపుకోనివ్వని నైజాం ప్రభుత్వం సంస్కరణలను ఖండిస్తూ మహమ్మదీయులు లేవదీసిన ఊరేగింపుకు అనుజ్ఞ యివ్వడమే కాకుండా, ఆ ఊరేగింపులో ఉన్న మహమ్మదీయులు హిందువులమీద దౌర్జన్యం జరిపినప్పుడు పోలీసులు ఉపేక్షించడంవల్ల యిద్దరి ప్రాణాలు ఎగిరిపోయాయి; 26 గురికి గాయాలు తగిలాయి. పైగా, హిందువులే దౌర్జన్యం చేయడంవల్ల యీ కలహము వచ్చిందని ప్రభుత్వం ప్రకటించింది.

నర్సారావుపేట ఓటర్లకు

నరసారావుపేట డివిజను అసెంబ్లీ పై ఎలక్షను రేపు మూడవ తేదీయే. కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేయుచున్న కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు 1920 నుండి ప్లీడరువృత్తి మాని యథోచితరీతిని ప్రజాసేవ చేయుచున్న విద్యావంతులు వారికి వ్యతిరేకంగా పోటీ చేయుచున్న గావె సింహాచలం పంతులుగారు గత జస్టిస్ పార్టీకి చెందినవారు. సనాతన తత్వంపేర ప్రజల మూఢ నమ్మకాలను ఆసరగాగొని అసెంబ్లీకి వేంచేయ దలచినారని వారి ప్రకటనవల్ల స్పష్టపడుతుంది. నరసారావుపేట ప్రజల కర్తవ్యం స్పష్టమే. వారు తండోపతండాలుగా పోలింగు స్టేషనులకు వెళ్ళి ప్రజా సేవకులు, కాంగ్రెసు అభ్యర్థి అగు రామకోటేశ్వరరావు గార్కి ఓట్లనిచ్చి గెలిపించాలి. జస్టిసువాదులకు రాజకీయాలలో తావులేదని రుజువు చేయాలి.

కేంద్రశాసన సభకు మళ్లీ గడువు

ఒకవైపు రేపో, మాపో గ్రేట్ బ్రిటన్ ప్రపంచ యుద్ధంలో పాల్గొనవలసి వస్తూంటే, మరోవైపు ఇండియాలో ఫెడరేషన్ ప్రవేశపెట్టి కాంగ్రెసును, లిబరల్‌పార్టీని, ముస్లింలీగ్‌ను, చివరకు సంస్థానాధీశులను సహితం, అసంతృప్తి పరిస్తే ఏప్రమాదం వస్తుందోనని కేంద్రప్రభుత్వం భయపడుతోంది. కనుకనే ఫెడరల్ శాసనసభకు ఎన్నికలు జరుపకుండా మరొక సంవత్సరము ఢిల్లీ కేంద్రశాసనసభను పొడిగిస్తూ వైస్రాయి ఒకప్రకటన చేశాడు. ఇట్టి ప్రకటనే యిదివరలో రెండుసార్లు చేయబడింది.

సుభాష్‌బోసు అనేకసార్లు కాంగ్రెసు నాయకుల యెదుటపెట్టిన సమస్య నేడు ప్రత్యక్షమవుతోంది. ఫెడరేషన్ మనపై రుద్దబడినప్పుడు మనం ఏమిచేయాలి, అనేది నేటి సమస్యకాదనీ, ఫెడరేషన్ రాకుండా సాధ్యమైనంతవరకు ప్రభుత్వం నేటివిధానాన్నే పొడిగిస్తే అప్పుడు మనము చేయవలసిందేమిటి, అనేదే నేటి సమస్య అనీ, బోసు ఎన్నోసార్లు తెలియజేశాడు. దేశాన్ని త్వరలో ప్రత్యక్ష పోరాటానికి తయారు చేయవలసిందని నాయకుల్ని హెచ్చరించాడు. కాని, ఎట్టి ప్రయత్నాలు చేయకపోవడమే కాకుండా కాంగ్రెసు నాయకులు ప్రజాచైతన్యాన్ని అణచడానికి కాంగ్రెస్ ఆర్డినెన్సులు తయారు చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం యిప్పుడు చేసిన ఛాలెంజికి సరియైన జవాబు చెప్పవలసిన బాధ్యత కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీమీదవుంది.

సిలోన్ భారతీయుల సమస్య

ఇండియా ప్రభుత్వం కాంగ్రెసు సంస్థను లెక్కజేయకుండా ప్రవర్తిస్తూంటే, కాంగ్రెస్ తరఫున సిలోన్ భారతీయుల సమస్యను పరిష్కరించడానికి వెళ్లిన జవహర్‌లాల్‌ను సిలోన్ ప్రభుత్వం కూడా లెక్కజేయలేదు. సిలోన్ భారతీయులు, సిలోన్ దేశస్థులు, జవహర్లాల్‌కు అఖండమైన సన్మానం యిచ్చినప్పటికీ సిలోన్ మంత్రివర్గం మాత్రం భారతీయుల్ని తిరిగి ఉద్యోగాలలో పెట్టుకొన నిరాకరించింది. నిన్ననే 800 మంది భారతీయులు ప్రభుత్వోద్యోగాలనుండి తొలగించబడ్డారు. ఇంకా అనేకమందిని త్వరలో తొలగిస్తారు. జవహర్లాల్ సిలోన్ వెళ్లినందుకు అక్కడి ప్రజలతో సంబంధం పెట్టుకొని రావడం తప్ప సిలోన్ భారతీయుల సమస్యమాత్రము పరిష్కారము కాలేదు. ఆగష్టు 1 వ తేదీనుంచి ఇండియా ప్రభుత్వపు అనుమతిలేనిదే భారతీయ కూలీలెవరూ సిలోన్ వెళ్లకూడదని ఇండియా ప్రభుత్వం ప్రకటించింది. వెళ్ళబోయేకూలీలమాట అటుంచి, పాతకూలీలవిషయమై ఇండియా ప్రభుత్వం ఏమిచేసిందని ప్రశ్నిస్తున్నాం.

కాంగ్రెసు రాష్ట్రాలలో నిర్బంధ విధానం

ఈ విధంగా, ఒకవైపు కాంగ్రెసు సంస్థ అవమాన పరంపరలకు గురి అవుతోంటే, మరొక వైపు కాంగ్రెసు రాష్ట్రాలలో ప్రభుత్వోద్యోగుల నిర్బంధ విధానము ఎక్కువౌతోంది. బెనారెసులో బి. త్రిపాఠీ, సత్యవ్రతదాసుగుప్తా గారలు ఉపన్యాసాలీయగూడదని, కార్మిక కరపత్రాలు పంచిపెట్టకూడదనీ, నిషేధాజ్ఞలు జారీ చేయబడ్డాయి. బీహార్ రైతు సత్యాగ్రహులమీద దౌర్జన్యాలు జరుగుతూనే ఉన్నాయి. జైళ్ళలో వారి స్థితి అధమాధమం. రైతు సత్యాగ్రహుల్ని రాజకీయ ఖైదీలుగా పరిగణించనందుకు జిమ్మా కర్జీ, ఎ. ఎల్. ఎ గారు, మరి కొంతమంది సత్యాగ్రహులు, మధుబానీ జైలుతో నిరశనవ్రతం చేస్తున్నారు. మద్రాసులో ఎలంగో అనే సోషలిస్టు రెండు నెలలవరకూ ఉపన్యాసాలివ్వకూడదని అతనిపై 144 సెక్షన్ జారీచేయబడింది. ప్రెస్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి ఎ ఎస్ కె. అయ్యంగారికి 1 నెల కఠినశిక్ష విధించారు. శిక్ష విధిస్తూ, మేజస్ట్రీటు యీ విధంగా తీర్పు చెప్పాడు:—

"అసలు సమ్మెచేయడమే దౌర్జన్యం. కాని, ఏ 'లా' ప్రకారం సమ్మెలు సక్రమమో ఆ 'లా' ప్రకారము యజమానియొక్క ఆవరణవద్ద పికెటింగు చేయడము సక్రమపద్ధతికాదు. అట్టి పికెటింగు కట్టుబాట్లతో కూడుకొని యున్నప్పటికీ, మనుష్యుల్ని లోపలికిగాని, బయటికిగాని రాకుండా ఎట్టి అటంకములు పెట్టనప్పటికీ, ఒరులను బెదరించే స్వభావము అట్టి పికెటింగువల్ల ఏర్పడుతుంది....శాంతియుతంగాగాని, ఒప్పించడము ద్వారాగాని, ఒకరిని నిర్బంధించే హక్కు 'లా' ప్రకారం యెవరికీ లేదు."

అనగా, ఎట్టి దౌర్జన్యము లేకపోయినా, పికెటింగు శాంతియుతంగా జరిగినా, ఇతరుల్ని "ఒప్పించ"డానికి ప్రయత్నించినా, అది న్యాయవిరుద్ధమన్నమాట. ఈ తీర్పుతో "ఆంధ్రప్రభ" సహితము ఏకీభవిస్తుందనుకోము.

పది రూపాయలకు ప్రాణాల బలినిచ్చే భారత సిపాయి జీవితం

కామ్రేడ్ కొరపాటి పట్టాభిరామయ్య

[పట్టాభిరామయ్యగారు ఇదివరకు సైనిక జీవితం గడిపిన అనుభవజ్ఞులు]

సామ్రాజ్యవాదుల పాలనలో జీవితంలో స్థిరత్వం లేకుండా, నిరుద్యోగంతో బాధపడువారి సంఖ్య దినదినాభివృద్ధి చెందుట సహజము. అట్టివారు ఏదోవిధముగ జీవితము గడుపుటకై సైన్యంలో చేరుతుంటారు. రిక్రూటింగ్ ఆఫీసర్లు పెద్ద ఉద్యోగాల కొరకు, బిరుదుల కొరకు, కమీషన్‌ల కొరకు, గోరింతలు కొండంతలుగా చెప్పి, వెర్రి భ్రమలు కల్పించి, మాయజేసి, చెప్పుచేతలలో నుండి సర్వవిధముల సామ్రాజ్య రక్షణ కుపయోగపడుదురనే ఆరోగ్యవంతులైన యువకులను మిలిటరీ ఉచ్చులో పడగొట్టుతారు. గత 'ఫీల్డు మార్షల్' సర్ విలియం ఛెట్‌వుడ్ చెప్పినటుల విషవాయువులతోను, యంత్రపూరిత ఆయుధములతోను సాగించే ప్రస్తుత యుద్ధములలో పనిచేయుటకు ఎక్కువమంది విద్యావంతులే కావాలి. దానికై రిక్రూటర్లు విద్యావంతులకు "భోజనం, బస, బట్టలు వగైరా అన్నీ ప్రథమంలో నెలకు రు 16 లు యిచ్చినా, పాతవారంతా చదువులేనివారు కాబట్టి కొద్ది రోజులలోనే మీరు పెద్ద యుద్యోగాలు సంపాదించవచ్చు, నిర్ణీత కాలమయిన వెంటనే 'సివిల్' లోకి వచ్చి పెద్దయుద్యోగాలు సంపాదించవచ్చు" నన్నిన్ని, విద్యలేనివారికి "మిలిటరీనుంచి వచ్చిన తరువాత దరఖాస్తులపై భూములు సంపాదించవచ్చు, పెన్షన్ తీసుకోవచ్చు"నని ఏవేవో కల్లబొల్లి మాటలు చెప్పి 'భక్తి' చేసి, బాండు వ్రాయించి పుచ్చుకుంటారు. వీరిలో ఎవరికైనా రాజకీయవాసన యున్నదని తెలిస్తే, వారిని మాత్రము దరిదాపుకు రానీయకుండా తగిలేస్తారు. మొత్తము మద్రాసు రాజధానిలోనివారిని చేర్చుకొను దళములు "ఇండియన్ సిగ్నల్ కోర్" జబ్బల్‌పూర్, "క్వీన్ విక్టోరియాస్ ఓన్ సేపర్సు అండ్ మైనర్సు" బెంగుళూరు, "11 వ మెడ్రాస్ పైనీర్సు" (ఇండియన్ టెరిటోరియల్‌ఫోర్సు") బెంగుళూరు మాత్రమే.

బండ చాకిరీ చెయ్యాలి

యుద్ధ సంబంధమైన జ్ఞానమెంతో సంపాదించవచ్చునని యువ్విళ్లూరుచూ వెళ్లిన రిక్రూట్లు పట్టుమని 15 రోజులలో నేర్చుకునే డ్రిల్లు, తుపాకి కాల్చుట ఎముకవిరిగేటట్లు 5 లేక 6 మాసములుచేయడం మెదడు కలగేటట్టు 'లెఫ్ట్ రైట్' అంటూ 'మార్కుటైమ్' తొక్కడం తప్ప వేరు నేర్చుకునేది సున్న. గుర్రపు దళములలో స్వారికన్న పాలిష్, లద్ది యెత్తుట ఎక్కువ. 'ఆర్టిలరీ, ట్యాంకు, ఆరమ్డుకార్డ్సు' వగైరా దళములలో వాటిని తోముట, కంచెరగాడెదల కట్టి తోలుట భారతీయులపని. మన రాజధానిలో వారినిచేర్చుకునే దళములలో శిక్షణ చూస్తే 'టెరిటోరియల్ ఫోర్సు'లో నేర్పేది ఒక్క తుపాకి మాత్రమే. 'సేపర్సు అండ్ మైనర్సు'లో ఎన్నో వృత్తులు నేర్చుకునేది బహుస్వల్పము చేసే బండచాకిరీ చెప్పడానికి వీలుకానంత. ఇక 'సిగ్నల్ కోర్'లో 'సిగ్నలింగ్' పని ఏ 25% (నూటికి) మందికో యుంటే, కంచరగాడిదల తోలే పని 50% మందికి. ఇతర పనులు 25% మందికి యుంటుంది. ఇక చదువు-ఎన్నాళ్లు చదివినా ఎరుగూబొరుగూ యుండదు. బ్రిటిష్‌వారికి 'వొకేషనల్ ట్రైనింగు' పేరట వివిధ రకముల వృత్తులు నేర్పెదరు. కాని భారతీయుల కట్టి వేమియు లేవు. అన్నిటికంటె అందరూ బాగుగా నేర్చుకునేదిమాత్రము చెప్పులు తుడుచుట 'చెమడా సఫ్‌చేయుట' అని చెప్పాలి.

మామూలు రోజులలో మిలిటరీలో పని అంటే 2 లేక 3 గంటలు డ్రిల్లు చేయడం తదుపరి అంతా విశ్రాంతియే యని చాలమంది అభిప్రాయం. పూర్వపురోజులలో 'ఇన్‌ఫెన్‌ట్రీ' దళముల విషయములో అది కొంతవరకు నిజమేగాని, ప్రస్తుతం అన్నిరకముల దళములకు ఉదయం (4 గంటలు) లేచింది లగాయతు రాత్రి (10 గంటలు) "లైట్ అవుట్" వరకు విసుగు, విరామము, లేకుండా ఏదో యొకపని చెయ్యవలసిందే. ఏపని లేకపోతే అక్కడ మెరక, పల్లం చెయ్యమని, పల్లం మెరకచెయ్యమని పురమాయిస్తారు. దీనికి తోడు వారానికి 2 లేక 3 రాత్రి డ్యూటీలు కూడా వుంటాయి. అన్నిటికంటె ఎక్కువ విసిగించేపని "డ్రెస్సు, కిట్, ఎక్విప్‌మెంట్, బారక్, ఆయుధాలు ఇన్‌స్పెక్షన్" ఇది శుభ్రత కొరకేకాదు ఏదో పని కల్పించుటకు, ఇంగ్లండులోని సామానుల్ని విడుదలకొరకు.

బ్రిటీషు సోల్జర్‌కుభారత సిపాయికి తేడాలు

బ్రిటిష్ సోల్జరు, ఇండియన్ సిపాయి చేయగలిగిన, చేయుచున్న పనులు ఒకటే అయినప్పటికి వారికిచ్చే జీతాలు, వారు అనుభవించే జీవితాలు ఎక్కడా పోలికుండవు.

	ఇండియన్ సిపాయికి	ఇంగ్లీషు సోల్జరుకి
	రు. అ.	రు. అ.
ప్రారంభంలో జీతం నెలకు	16—0	60—0
2 సం॥ దాటిన పిమ్మట	18—0	80—0
డ్రెస్ అలవెన్సు	2—0	7—8
మషాలా ,,	0—10	6—4

వృత్తి అలవెన్సు ఇండియన్‌కి రోజుకు 2 అణాలు లగాయతు 12 అణాలు వరకు యుంటే ఇంగ్లీషువారికి రోజు 1కి 12 అణాలు లగాయతు రు. 10/- లు వరకు యుంటుంది. ఇండియన్‌కి పెండ్లి అయినా ఎంత మంది పిల్లలున్నా ఏగాని అలవెన్సు లేదుగాని బ్రిటిష్ వారికి మాత్రము కాబోయే భార్యకి, పెండ్లికి, పెండ్లిచేసుకున్న భార్యకి, బిడ్డలకు, బిడ్డల చదువుకు, బసకు మొదలైన ఎన్నో రకరకాల అలవెన్సులు ముడతాయి. పోనీ సిపాయిలకు ఆ కొద్దికొద్ది అయినా రొక్కం ముడుతుందా అంటే, ఆఫీసున్నే అన్ని కోతలుపోను ఆఖరికి చేతులోపడేది ఏ 4 లేక 5 రూ॥లో యుంటుంది, పేరుకు అక్కౌంటులో మాత్రము జమయుంటుంది. దానికని కొంత, దీనికని కొంత తీసివేయగా మిగిలేది మాత్రం బహుస్వల్పం, ప్రతిగుడ్డ, ప్రతిసరకు, ఇంగ్లండులో ప్రత్యేక కంపెనీలచే తయారు చేయబడినవి, వారిష్టము వచ్చినట్లు నిర్ణయించిన ధరలకు, సైనిక సప్లయి కంట్రాక్టర్ల హద్దూపద్దూలేని లాభాలు కలిపి అమ్ముతుంటే మాట్లాడకుండా కొనాలి. సామాన్యంగా సిపాయిలు కొనక్కరలేకుండానే సప్లయిచేసి, జీతములో మినహాయించుకుంటారు.

సరియైన తిండి వుండదు

పోనీ కండలుతిని కండలు పెంచుకుంటారనే మిలిటరీ భోజనం చూద్దామంటే గవర్నమెంటు యిచ్చే రేషన్ సిపాయి 1కి రోజుకి 60 తులాలు బియ్యము లేక గోధుమపిండి 1 తులం ఉప్పు, 6 తులాలు పప్పు, 3 పౌనులు పుల్లలు, వారమునకు ఒకటి లేక రెండు పర్యాయములు 6 తులాలు చొప్పున మాంసము (మాంసమునకు బదులు కొన్ని దళములలో నెయ్యి) మసాలా కాయగూరల గురించి నెలకు పదిఅణాలు. పోనీ ఇదిఅంతా సిపాయికి దక్కుతుందా అంటే, అందు చాలాభాగము ఆఫీసర్ల పొట్టబెట్టుకుంటారు. హోస్టల్ మాదిరిగా నడుపుతారు. పై రేషన్‌గాక నెలకు సిపాయి నుండి సుమారు నాలుగేసిరూపాయిలు వసూలు చేస్తారు. మన రాజధానివారి భోజనం—బర్మా బియ్యం అన్నం, జైలు దేవతాపులుసును మించిన పులుసు. జైళ్ళలోనైనా ప్రస్తుతం మజ్జిగ నీళ్ళు దొరుకుచున్నాయిగాని, అచ్చటమాత్రం మజ్జిగచుక్క కనుపించదు ఇక తినేచోటున శుభ్రంగా సోడాపొడుముపెట్టి తోమిన టేబుల్సు బల్లలు, వాటిపై తెల్లని బట్టలు, దగ్గరలో "లోషన్ బేసిన్" సబ్బు, తెల్లని తువాలు యుంటాయి. కాని యివన్ని అఫీసర్ల యిన్‌స్పెక్షన్ కొరకు మాత్రమే. భోజనాలు చెయ్యడం దూరముగా మైదానంలో మట్టిలో కూర్చొనే. రోజూ ఆఫీసర్లువచ్చి పరీక్షచేస్తారు, ఎట్లా యుందంటే "ఠీక్ హై సాహేబ్" అనే చిలుకపలుకు తప్ప వేరేమి చెప్పకూడదు. వ్యతిరేకంగా ఎవరైనా చెప్పితే వాడిరోజు దగ్గరబడ్డట్టే.

క్యాంపులో అయితే డేరాలలోను, మామూలుగా "బేరక్సు"లోను బస. ఒక్కొక్క సిపాయి కొక్క మంచం పెట్టుస్థలం. అన్ని అక్కడే యిముడ్చుకోవాలి. ఇక బ్రిటిష్ సోల్జరుకి ఒక మంచం, కుర్చీ, టేబుల్, షెల్ఫు పెట్టె, అవిపట్టే స్థలం యుంటుంది డ్రెస్సు పైవారికి చూడడానికి డాబుగా కనుపించవచ్చుగాని, దానికొరకు పడేపాట్లు తలచుకుంటే పగవానికికూడా అబాధలు వద్దుబాబో యనిపించక మానదు. బొత్తాములు, బూట్‌తాళ్ళు, పోలిష్ డబ్బాలుసహా ఇంగ్లండులో ఫలానా కంపెనీలో తయారైనవే వాడాలి. ఎప్పుడు అడిగితే అప్పుడు చూపాలి. ఇక ఎక్విప్‌మెంటుకు, పెట్టి, తాళం వగైరాకు పెట్టేమెరుగు, గోడకున్న నల్లరంగుకు, స్తంభాలకు వ్రాసే నూనెమెరుగులు గురించి ఆలోచిస్తే ఏమీ ప్రయోజనం కనుపించదు.

రోగాల విషయం: పనిచేయుటకు అత్యంతరములేని జబ్బు అయితే "అట్టెండ్ 'ఏ'" కొద్దిపని చేయవచ్చుననే పరిస్థితులలో "అట్టెండ్ 'బి'" ఏపని చెయ్యలేని పరిస్థితులలో అట్టెండ్ 'సి'" యిచ్చుట. హెచ్చుజబ్బు చేసినట్లయితే హస్పిటల్‌లో చేర్చుకొనుట, అసలు ఉద్దేశ్యం. కాని ఆచరణలో మాత్రము అన్నింటికి ఒకటే మొరటువైద్యం. ఎప్పుడు వెళ్ళినా చివాట్లు, బెదిరింపులే కాబట్టి చాలా రోగాలు భయంతోనే జీర్ణించుకు పోతాయి.

సెలవులు యివ్వరు

సంవత్సరానికి మూడు మాసములు జీతము పై సెలవులని, రైలుటిక్కట్లు యిస్తారని చెపుతారు. కాని ఆచరణలో మూడు, నాలుగేండ్లకయినా సెలవు దొరకదు. ఒకవేళ దొరికినా ఒక రైలు వారంటు ఖర్చుపారు, ఒకటి వీపు పెట్టుకోవాలి. అదే బ్రిటిష్ అఫీసర్లకయితే ఎన్నినెలలు కావలిస్తే అన్ని నెలలు సెలవు. ఎంతమందికి ఏ 'పాస్'లు కావలస్తే అవి యిస్తారు. ఇక పనిలో యుండగా వచ్చేవంతగలు, ఆదివారాలు మొదలగు సెలవులు పేరుకు మాత్రమే. పనియున్న రోజులే సుఖమనిపిస్తాయి. ఆ సెలవు రోజులలో చేయించే బాడుకాచాకిరీ వర్ణింప శక్యంగాదు. ఆఫీసర్ల యిండ్లవద్ద మొక్కలకు నీళ్ళు పోయుట మొదలగు వెట్టిచాకిరీ లెన్నెన్నో వుంటాయి.

కొద్ది రోజులు ఏదోవిధముగ శ్రమపడితే ప్రమోషన్, సంపాదించవచ్చునని విద్యావంతులభ్రమ కాని ఆచరణలో వ్యతిరేకం 'డిగ్రేల్లర్సు' అయినప్పటికి మరొక రైసప్పటికి ఒక టేపుంత తండ్రి, తాత లేక ముత్తాత ఎవరైనా మిలిటరీలో పెద్ద యుద్యోగం చేసియుంటే, యీ సిపాయి అన్నింటిలోను బాగుగా పనిచేస్తే అఫీసర్ల కందరకీ ఎల్లప్పుడు ఒత్తులు వత్తుతుంటే ఈ లోపులో వయస్సు ముదరకపోతే, అట్టివారిలో వెయ్యి కొకరికి డేరాడూన్ 'ఇండియన్ మిలిటరీ ఎకాడమీ'కి వెళ్ళేభాగ్యం లభిస్తుంది అది యింకా చేతిచమురు భాగవతం పేరుకు ఆఫీసరు నేర్చుకునేది పూజ్యం. సంపాదించేది సున్న.

ఫీల్డుసర్వీస్ యుంటే (యుద్ధంలో పని చేస్తే) మెడల్సు సంపాదించవచ్చు, బిరుదులు సంపాదించ వచ్చునని చాలమంది వుబలాటపడుతారు ఏవి సంపాదించినా సంపాదించక పోయినా పై అధికారులచేత నిత్యము 'కుత్తా, భంగి, బేమాన్' అనే బిరుదులు [illegible] వచ్చు. పూర్వము యీ మెడల్సుకు కొంచెం విలువయుండేది గాని ప్రస్తుతంలో ఏమి ఉపయోగం గనుపించదు. అమ్ముకుందామన్నా కూడా అణాడబ్బులయినా రావు. [illegible] కాలో, చెయ్యో విరిగిందంటే "డిసెబిలిటీ పెన్షన్" అయినా సరిగా యిస్తారా [illegible] ముప్పుతిప్పలు పెట్టి, చిట్టచివరకు [illegible] ఏదో నామమాత్రపు పెన్షన్ యిస్తారు ఇకచస్తే అదీలేదు, బ్రతికి [illegible]

(మిగతా 20 వ [illegible])

మన రాజకీయాలు

ప్రపంచ యుద్ధానికి సన్నాహాలు

రానోయే ప్రపంచ యుద్ధములో ఇండియాను ఆహుతి చేయడానికి బ్రిటిషు ప్రభుత్వము ఎంత తీవ్రంగా సన్నాహాలు గావిస్తూందో ప్రతిరోజు వచ్చే వార్తలవల్ల బోధపడుతుంది. ఇండియా దేశపు యుద్ధ విమానదళంలో ఒక భాగానికి మాత్రమే గత మే మాసంలో బ్లెన్‌హీమ్ ఏయిర్‌క్రాఫ్టు ఆధునిక యంత్రాలు అమర్చబడ్డాయి. రెండో భాగానికికూడా మొన్న జూలై మధ్య రోజుల్లో అమర్చబడినట్లు ఇండియా ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్ నగరంలో విమానాశ్రయం ఒకటి కొత్తగా నిర్మించడానికి స్థలం నిర్ణయించబడింది. "హిందూ" పత్రికయొక్క లండన్ విలేఖరి పంపిన వార్త ప్రకారం, ఛాట్‌ఫీల్డు కమిటీయొక్క సిఫార్సులు ఏ మాత్రము ఆలస్యం చేయకుండా, పూర్తిగా ఆచరణలో పెట్టడానికి ప్రభుత్వము పూనుకొన్నదనీ, ఇండియా దేశపు యుద్ధ వైమానిక దళాన్ని ఎక్కువ చేయడం, వాటికి ఆధునిక యంత్రాలు అమర్చడము, బ్రిటన్‌వద్ద తేలిక మరఫిరంగులు కొనడం, డెండం—కిర్కీ—ఇషాపూర్ వగయిరా ప్రదేశాలలో ఆయుధాల ఉత్పత్తి మరుకుగాను, హెచ్చుగాను చేయడము—యీ కార్యక్రమమంతా యీ సంవత్సరాంతము లోపునే పూర్తి చేయబడుతుందనీ, తెలుస్తోంది.

ఇండియా రక్షణకొరకే ఇండియాలో సైన్యాలు ఉంచుతున్నామని చెప్పే ప్రభుత్వపు మాటలు వట్టిమాటలని రుజువుచేయడానికి ఇండియానుండి ఈజిప్టుకు కొన్ని సైన్యాలు, మలయాకు కొన్ని సైన్యాలు కొద్దిరోజుల్లో పంపబడుతాయని లండన్ యుద్ధకార్యాలయము వారు ప్రకటించారు. అంటే, యుద్ధం వచ్చినప్పుడు ఇండియాగతి ఏమయినా, బ్రిటిష్ సామ్రాజ్యానికి మాత్రం దెబ్బ తగలకూడదు; ఇందుకే నేడు ప్రతిగ్రామంలోను జోరుగా రిక్రూటింగు సాగిస్తున్నారు.

ఇంతేకాక, ప్రజా ఉద్యమాలను అణచడానికి మన సైనికులు పనికిరారని కాబోలు, బ్రిటిష్ సైనికుల్ని దింపుతున్నారు. మొన్న 26 వ తేదీని సౌదాంప్టన్ నుంచి 400 మంది బ్రిటిష్ సైనికులు, ఉద్యోగస్థులు, బొంబాయి రేవులో దిగారు.

సంస్థానాధీశులు

సంస్థానాధీశులు ఫెడరేషన్ విషయమై బ్రిటిషు ప్రభుత్వంతో బేరాలు సాగిస్తూన్నప్పటికీ, ప్రపంచయుద్ధము వస్తే, అందరూ ఒక్క పంక్తిని నిలబడి బ్రిటన్‌కు సహాయం చేస్తారు. మ్యూనిక్ ఒడంబడిక రోజుల్లో యుద్ధం రేపో, మాపో అని భయపడే సమయాన భారతసంస్థానాధీశులు రాజభక్తిని ప్రకటించి, సహాయాన్ని అర్పించినట్లే నేడుకూడా జైపూర్ మొదలైన రాజపుత్ర సంస్థానాధీశులు వైస్రాయికి టెలిగ్రాములు పంపుతున్నారు.

ఫెడరేషన్‌మాట యెటున్నా, యుద్ధంలో గ్రేట్ బ్రిటన్ ఓడిపోతే దానితోబాటు తాము నెత్తిమీద గుడ్డ వేసుకుని యెక్కడికో దయచేయవలసిందే నని యీ మహారాజులకు, రాజాధిరాజులకు, బాగా తెలుసు.

సంస్థానాలలో నిరంకుశత్వం

ప్రపంచము, ముఖ్యంగా గ్రేట్ బ్రిటన్, నేడు ఉన్న విషమ పరిస్థితులలో సంస్థాన ప్రజలు రాజకీయంగా ముందుకు వస్తే తమ రాజ్యాలకే భంగము వాటిల్లుతుందని సంస్థానాధీశులు నిరంకుశత్వాన్ని ఎక్కువ చేస్తున్నారు. విల్‌డ్యూరాంట్ అనే అమెరికన్ గ్రంథకర్తచే వ్రాయబడిన "భారతీయుల హక్కు" అను పుస్తకాన్ని మైసూరు సంస్థానపు బ్రిటిష్ రెసిడెంటు నిషేధించాడు. హైదరాబాద్ సంస్థానములో సాధారణంగా రాజకీయ సభలుగాని, ఊరేగింపులుగాని జరుపుకోనివ్వని నైజాం ప్రభుత్వం సంస్కరణలను ఖండిస్తూ మహమ్మదీయులు లేవదీసిన ఊరేగింపుకు అనుజ్ఞ యివ్వడమే కాకుండా, ఆ ఊరేగింపులో ఉన్న మహమ్మదీయులు హిందువులపైన దౌర్జన్యం జరిపినప్పుడు పోలీసులు ఉపేక్షించడంవల్ల యిద్దరి ప్రాణాలు ఎగిరిపోయాయి; 26 గురికి గాయాలు తగిలాయి. పైగా, హిందువులే దౌర్జన్యం చేయడంవల్ల యీ కలహము వచ్చిందని ప్రభుత్వం ప్రకటించింది.

నర్సారావుపేట ఓటర్లకు

నరసారావుపేట డివిజను అసెంబ్లీ బై ఎలక్షను రేపు మూడవ తేదీనే. కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేయుచున్న కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు 1920 నుండి ప్లీడరువృత్తి మాని యథోచితరీతిని ప్రజాసేవ చేయుచున్న విద్యాధికులు. వారికి వ్యతిరేకంగా పోటీ చేయుచున్న గాదె సింహాచలం పంతులుగారు గత జస్టిస్ పార్టీకి చెందినవారు. సనాతన తత్వంపేర ప్రజల మూఢ నమ్మకాలను ఆసరాగాగొని అసెంబ్లీకి రేక దలచినారని వారి ప్రకటనవల్ల స్పష్టపడుతుంది. నరసారావుపేట ప్రజల కర్తవ్యం స్పష్టమే. వారు తండోపతండాలుగా పోలింగు స్టేషనులకు వెళ్ళి ప్రజా సేవకులు, కాంగ్రెసు అభ్యర్థి అగు రామకోటేశ్వరరావు గార్కి ఓట్లనిచ్చి గెలిపించాలి. జస్టిసువాదులకు రాజకీయాలలో తావులేదని రుజువు చేయాలి.

కేంద్రశాసన సభకు మళ్లీ గడువు

ఒకవైపు రేపో, మాపో గ్రేట్ బ్రిటన్ ప్రపంచ యుద్ధంలో పాల్గొనవలసి వస్తూంటే, మరోవైపు ఇండియాలో ఫెడరేషన్ ప్రవేశపెట్టి కాంగ్రెసును, లిబరల్‌పార్టీని, ముస్లింలీగ్‌ను, చివరకు సంస్థానాధీశులను సహితం, అసంతృప్తి పరిస్తే ఏ ప్రమాదం వస్తుందోనని కేంద్రప్రభుత్వం భయపడుతోంది. కనుకనే ఫెడరల్ శాసనసభకు ఎన్నికలు జరుపకుండా మరొక సంవత్సరము ఢిల్లీ కేంద్రశాసనసభను పొడిగిస్తూ వైస్రాయి ఒకప్రకటన చేశాడు. ఇట్టి ప్రకటనే యిదివరలో రెండుసార్లు చేయబడింది.

సుభాష్‌బోసు అనేకసార్లు కాంగ్రెసు నాయకుల యెదుటపెట్టిన సమస్య నేడు ప్రత్యక్షమవుతోంది. ఫెడరేషన్ మనపై రుద్దబడినప్పుడు మనం ఏమిచేయాలి, అనేది నేటి సమస్యకాదనీ, ఫెడరేషన్ రాకుండా సాధ్యమైనంతవరకు ప్రభుత్వం నేటివిధానాన్నే పొడిగిస్తే అప్పుడు మనము చేయవలసిందేమిటి, అనేదే నేటి సమస్య అనీ, బోసు ఎన్నోసార్లు తెలియజేశాడు. దేశాన్ని త్వరలో ప్రత్యక్ష పోరాటానికి తయారు చేయవలసిందని నాయకుల్ని హెచ్చరించాడు. కాని, ఎట్టి ప్రయత్నాలు చేయకపోవడమే కాకుండా కాంగ్రెసు నాయకులు ప్రజాచైతన్యాన్ని అణచడానికి కాంగ్రెస్ అర్డినెన్సులు తయారు చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం యిప్పుడు చేసిన 'ఛాలెంజి'కి సరియైన జవాబు చెప్పవలసిన బాధ్యత కాంగ్రెస్‌వర్కింగ్‌కమిటీమీదవుంది.

సిలోన్ భారతీయుల సమస్య

ఇండియా ప్రభుత్వం కాంగ్రెసు సంస్థను లెక్కచేయకుండా ప్రవర్తిస్తూంటే, కాంగ్రెస్ తరపున సిలోన్ భారతీయుల సమస్యను పరిష్కరించడానికి వెళ్లిన జవహర్‌లాల్‌ను సిలోన్ ప్రభుత్వం కూడా లెక్కచేయలేదు. సిలోన్ భారతీయులు, సిలోన్ దేశస్థులు, జవహర్లాల్‌కు అఖండమైన సన్మానం యిచ్చినప్పటికీ సిలోన్ మంత్రివర్గం మాత్రం భారతీయుల్ని తిరిగి ఉద్యోగాలలో పెట్టుకొనను నిరాకరించింది. నిన్ననే 800 మంది భారతీయులు ప్రభుత్వోద్యోగాలనుండి తొలగించబడ్డారు. ఇంకా అనేకమందిని త్వరలో తొలగిస్తారు. జవహర్లాల్ సిలోన్ వెళ్లినందుకు అక్కడి ప్రజలతో సంబంధం పెట్టుకొని రావడం తప్ప సిలోన్ భారతీయుల సమస్యమాత్రము పరిష్కారము కాలేదు. ఆగస్టు 1 వ తేదీనుంచి ఇండియా ప్రభుత్వపు అనుమతిలేనిదే భారతీయ కూలీలెవరూ సిలోన్ వెళ్లకూడదని ఇండియా ప్రభుత్వం ప్రకటించింది. వెళ్ళబోయేకూలీల మాట అటుంచి, పాతకూలీలవిషయమై ఇండియా ప్రభుత్వం ఏమిచేసిందని ప్రశ్నిస్తున్నాం.

కాంగ్రెసు రాష్ట్రాలలో నిర్బంధ విధానం

ఈ విధంగా, ఒకవైపు కాంగ్రెసు సంస్థ అవమాన పరంపరలకు గురి అవుతోంటే, మరొక వైపు కాంగ్రెసు రాష్ట్రాలలో ప్రభుత్వోద్యోగుల నిర్బంధ విధానము ఎక్కువౌతోంది. బెనారసులో బి. త్రిపాఠీ, సత్యవ్రతదాసుగుప్తా గారలు ఉపన్యాసాలీయగూడదని, కార్మిక కరపత్రాలు పంచిపెట్టకూడదనీ, నిషేధాజ్ఞలు జారీ చేయబడ్డాయి. బీహార్ రైతు సత్యాగ్రహులమీద దౌర్జన్యాలు జరుగుతూనే ఉన్నాయి. జైళ్ళలో వారి స్థితి అధమాధమం. రైతు సత్యాగ్రహుల్ని రాజకీయ ఖైదీలుగా పరిగణించనందుకు జిమ్మా కర్జీ, ఎ. ఎల్. ఎ గారు, మరి కొంతమంది సత్యాగ్రహులు, మధుబానీ జైలుతో నిరశనవ్రతం చేస్తున్నారు. మద్రాసులో ఎలంగో అనే సోషలిస్టు రెండు నెలలవరకూ ఉపన్యాసాలివ్వకూడదని అతనిపై 144 సెక్షన్ జారీచేయబడింది. ప్రెస్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి ఎ ఎస్ కె. అయ్యంగారికి 1 నెల కఠినశిక్ష విధించారు. శిక్ష విధిస్తూ, మేజిస్ట్రీటు యీ విధంగా తీర్పు చెప్పాడు:—

"అసలు సమ్మెచేయడమే దౌర్జన్యం. కాని, ఏ 'లా' ప్రకారం సమ్మెలు సక్రమమో ఆ 'లా' ప్రకారము యజమానియొక్క ఆవరణవద్ద పికెటింగు చేయడము సక్రమపద్ధతికాదు. అట్టి పికెటింగు కట్టుబాట్లతో కూడుకొని యున్నప్పటికీ, మనుష్యుల్ని లోపలికిగాని, బయటికిగాని రాకుండా ఎట్టి అటంకములు పెట్టనప్పటికీ, ఒరులను బెదరించే స్వభావము అట్టి పికెటింగువల్ల ఏర్పడుతుంది....శాంతియుతంగాగాని, ఒప్పించడము ద్వారాగాని, ఒకరిని నిర్బంధించే హక్కు 'లా' ప్రకారం యెవరికీ లేదు."

అనగా, ఎట్టి దౌర్జన్యము లేకపోయినా, పికెటింగు శాంతియుతంగా జరిగినా, ఇతరుల్ని "ఒప్పించ"డానికి ప్రయత్నించినా, అది న్యాయవిరుద్ధమన్నమాట. ఈ తీర్పుతో "ఆంధ్రప్రభ" సహితము ఏకీభవిస్తుందనుకోము.

పది రూపాయలకు ప్రాణాల బలినిచ్చే భారత సిపాయి జీవితం

కామ్రేడ్ కొరపాటి పట్టాభిరామయ్య

[పట్టాభిరామయ్యగారు ఇదివరకు సైనిక జీవితం గడిపిన అనుభవజ్ఞులు]

సామ్రాజ్యవాదుల పాలనలో జీవితంలో స్థిరత్వం లేకుండా, నిరుద్యోగంతో బాధపడువారి సంఖ్య దినదినాభివృద్ధి చెందుట సహజము. అట్టివారు ఏదోవిధముగ జీవితము గడుపుటకై సైన్యంలో చేరుతుంటారు. రిక్రూటింగ్ ఆఫీసర్లు పెద్ద ఉద్యోగాల కొరకు, బిరుదుల కొరకు, కమీషన్‌ల కొరకు, గోరింతలు కొండంతలుగా చెప్పి, వెర్రి భ్రమలు కల్పించి, మాయజేసి, చెప్పుచేతలలో నుండి సర్వవిధముల సామ్రాజ్య రక్షణ కుపయోగపడుదురనే ఆరోగ్యవంతులైన యువకులను మిలిటరీ ఉచ్చులో పడగొట్టుతారు. గత 'ఫీల్డు మార్షల్' సర్ విలియం ఛెట్‌వుడ్ చెప్పినటుల విషవాయువులతోను, యంత్రపూరిత ఆయుధములతోను సాగించే ప్రస్తుత యుద్ధములలో పనిచేయుటకు ఎక్కువమంది విద్యావంతులే కావాలి. దానికై రిక్రూటర్లు విద్యావంతులకు "భోజనం, బస, బట్టలు వగైరా అన్నీ ప్రథమంలో నెలకు రు 16 లు యిచ్చినా, పాతవారంతా చదువులేనివారు కాబట్టి కొద్ది రోజులలోనే మీరు పెద్ద యుద్యోగాలు సంపాదించవచ్చు. నిర్ణీత కాలమయిన వెంటనే 'సివిల్'లోకి వచ్చి పెద్దయుద్యోగాలు సంపాదించవచ్చు" నన్నిన్నీ, విద్యలేనివారికి "మిలిటరీనుంచి వచ్చిన తరువాత దరఖాస్తులపై భూములు సంపాదించవచ్చు. పెన్షన్ తీసుకోవచ్చు"నని ఏవేవో కల్లిబొల్లి మాటలు చెప్పి 'బర్తీ' చేసి, బాండు వ్రాయించి పుచ్చుకుంటారు. వీరిలో ఎవరికైనా రాజకీయవాసన యున్నదని తెలిస్తే, వారిని మాత్రము దరిదాపుకు రాకుండా తగిలేస్తారు. మొత్తము మద్రాసు రాజధానిలోనివారిని చేర్చుకొను దళములు "ఇండియన్ సిగ్నల్ కోర్" జబ్బల్‌పూర్, "క్వీన్ విక్టోరియాస్ ఓన్ సేపర్సు అండ్ మైనర్సు" బెంగుళూరు. "11 వ మెడ్రాస్ పైనీర్సు" (ఇండియన్ టెరిటోరియల్‌ఫోర్సు") బెంగుళూరు మాత్రమే.

బండ చాకిరీ చెయ్యాలి

యుద్ధ సంబంధమైన జ్ఞానమెంతో సంపాదించవచ్చునని యువ్విళ్లూరుచూ వెళ్లిన రిక్రూట్లు పట్టుమని 15 రోజులలో నేర్చుకునే డ్రిల్లు, తుపాకి కాల్చుట ఎముకవిరిగేటట్లు 5 లేక 6 మాసములుచేయడం మెదడు కలగేటట్టు 'లెఫ్టు రైట్' అంటూ 'మార్కుటైమ్' తొక్కడం తప్ప వేరు నేర్చుకునేది సున్న. గుర్రపు దళములలో స్వారికన్న మాలిష్, లద్ది యెత్తుట ఎక్కువ. 'ఆర్టిలరీ, ట్యాంకు, ఆరమ్డుకార్డ్సు' వగైరా దళములలో వాటిని తోముట. కంచరగాడెదల కట్టి తోలుట భారతీయులపని. మన రాజధానిలో వారినిచేర్చుకునే దళములలో శిక్షణ చూస్తే 'టెరిటోరియల్ ఫోర్సు'లో నేర్పేది ఒక్క తుపాకీ మాత్రమే. 'సేపర్సు అండ్ మైనర్సు'లో ఎన్నో వృత్తులు నేర్చుకునేది బహుస్వల్పము. చేసే బండచాకిరీ చెప్పడానికి వీలుకానంత. ఇక 'సిగ్నల్ కోర్'లో 'సిగ్నలింగ్' పని ఏ 25% (నూటికి) మందికో యుంటే, కంచరగాడిదల తోలే పని 50% మందికి, ఇతర పనులు 25% మందికి యుంటుంది. ఇక చదువు-ఎన్నాళ్లు చదివినా ఎనుగూ బొదుగూ యుండదు. బ్రిటిష్‌వారికి 'వొకేషనల్ ట్రైనింగు' పేరట వివిధ రకముల వృత్తులు నేర్పెదరు. కాని భారతీయుల కట్టి వేమియు లేవు. అన్నిటికంటె అందరూ బాగుగా నేర్చుకునేదిమాత్రము చెప్పులు తుడుచుట 'చెమడా సఫ్‌చేయుట', అని చెప్పాలి.

మామూలు రోజులలో మిలిటరీలో పని అంటే 2 లేక 3 గంటలు డ్రిల్లు చేయడం తదుపరి అంతా విశ్రాంతియే యని చాలమంది అభిప్రాయం. పూర్వపురోజులలో 'ఇన్‌ఫెన్ట్రీ' దళముల విషయములో అది కొంతవరకు నిజమేగాని, ప్రస్తుతం అన్నిరకముల దళములకు ఉదయం (4 గంటలు) లేచింది లగాయతు రాత్రి (10 గంటలు) "లైట్ ఆవుట్" వరకు విసుగు, విరామము, లేకుండా ఏదో యొకపని చెయ్యవలసిందే. ఏపనీ లేకపోతే అక్కడ మెరక, పల్లం చెయ్యమని, పల్లం మెరకచెయ్యమని పురమాయిస్తారు. దీనికి తోడు వారానికి 2 లేక 3 రాత్రి డ్యూటీలు కూడా వుంటాయి. అన్నిటికంటె ఎక్కువ విసిగించేపని "డ్రెస్సు, కిట్, ఎక్విప్‌మెంట్, బారక్, ఆయుధాలు ఇన్‌స్పెక్షన్" ఇది శుభ్రత కొరకేకాదు ఏదో పని కల్పించుటకు, ఇంగ్లండులోని సామానులు ఏడుదలకొరకు.

బ్రిటీషు సోల్జర్‌కు భారత సిపాయికి తేడాలు

బ్రిటిష్ సోల్జరు, ఇండియన్ సిపాయి చేయగలిగిన, చేయుచున్న పనులు ఒకటే అయినప్పటికి వారికిచ్చే జీతాలు, వారు అనుభవించే జీవితాలు ఎక్కడా పోలికుండవు.

	ఇండియన్ సిపాయికి రు. అ.	ఇంగ్లీషు సోల్జరుకి రు. అ.
ప్రారంభంలో జీతం నెలకు	16—0	60—0
2 సం॥ దాటిన పిమ్మట	18—0	80—0
డ్రెస్ అలవెన్సు	2—0	7—8
మషాలా ..	0—10	6—4

వృత్తి అలవెన్సు ఇండియన్‌కి రోజుకు 2 అణాలు లగాయతు 12 అణాలు వరకు యుంటే ఇంగ్లీషువారికి రోజు 1కి 12 అణాలు లగాయతు రు. 10/- లు వరకు యుంటుంది. ఇండియన్‌కి పెండ్లిఅయినా ఎంత మంది పిల్లలున్నా ఏగాని అలవెన్సు లేదుగాని బ్రిటిష్ వారికి మాత్రము కాబోయే భార్యకి, పెండ్లికి, పెండ్లిచేసుకున్న భార్యకి, బిడ్డలకు, బిడ్డల చదువుకు, బసకు మొదలైన ఎన్నో రకరకాల అలవెన్సులు ముడతాయి. పోనీ సిపాయిలకు ఆ కొద్దికొద్ది అయినా రొక్కం ముడుతుందా అంటే, ఆఫీసున్నే అన్ని కోతలుపోను అభటుకి చేతులోపడేది ఏ 4 లేక 5 రూ॥లో యుంటుంది. పేరుకు అక్కౌంటులో మాత్రము జమయుంటుంది. దానికని కొంత, దీనికని కొంత తీసివేయగా మిగిలేది మాత్రం బహుస్వల్పం, ప్రతిగుడ్డ, ప్రతిసరకు, ఇంగ్లండులో ప్రత్యేక కంపెనీలచే తయారు చేయబడినవి, వారిష్టము వచ్చినట్లు నిర్ణయించిన ధరలకు, సైనిక నల్లయి కంట్రాక్టర్ల హద్దూపద్దూలేని లాభాలు కలిపి అమ్ముతుంటే మాట్లాడకుండా కొనాలి. సామాన్యంగా సిపాయిలు కొనక్కరలేకుండానే నష్టయిచేసి, జీతములో మినహాయించుకుంటారు.

సరియైన తిండి వుండదు

పోనీ కండలుతిని కండలు పెంచుకుంటారనే మిలిటరీ భోజనం చూద్దామంటే గవర్నమెంటు యిచ్చే రేషన్ సిపాయి 1కి రోజుకి 60 తులాలు బియ్యము లేక గోధుమపిండి' 1 తులం ఉప్పు, 5 తులాలు పప్పు, 3 పౌనులు పుల్లలు, వారమునకు ఒకటి లేక రెండు పర్యాయములు 5 తులాలు చొప్పున మాంసము (మాంసమునకు బదులు కొన్ని దళములలో నెయ్యి) మసాలా కాయగూరల గురించి నెలకు పదిఅణాలు. పోనీ ఇదిఅంతా సిపాయికి దక్కుతుందా అంటే, అందు చాలాభాగము ఆఫీసర్ల పొట్టబెట్టుకుంటారు. హోస్టల్ మాదిరిగా నడుపుతారు. పై రేషన్‌గాక నెలకు సిపాయి నుండి సుమారు నాలుగేసిరూపాయిలు వసూలు చేస్తారు. మన రాజధానివారి భోజనం—బర్మా బియ్యం అన్నం, జైలు దేవతాపులుసును మించిన పులుసు. జైళ్ళలోనైనా ప్రస్తుతం మజ్జిగ నీళ్ళు దొరుకుచున్నాయిగాని, అచ్చటమాత్రం మజ్జిగచుక్క కనుపించదు ఇక తినేచోటున శుభ్రంగా సోడాపొడుముపెట్టి తోమిన టేబుల్సు బల్లలు, వాటిపై తెల్లని బట్టలు, దగ్గరలో "లోషన్ బేసిన్" సబ్బు, తెల్లని తువాలు యుంటాయి. కాని యివన్ని అఫీసర్ల యిన్‌స్పెక్షన్ కొరకు మాత్రమే. భోజనాలు చెయ్యడం దూరముగా మైదానంలో మట్టిలో కూర్చొనే. రోజూ ఆఫీసర్లువచ్చి పరీక్షచేస్తారు, ఎట్లా యుందంటే "ఠీక్ హై సాహేబ్" అనే చిలుకపలుకు తప్ప వేరేమి చెప్పకూడదు. వ్యతిరేకంగా ఎవరైనా చెప్పితే వాడిరోజు దగ్గరబడ్డట్టే.

క్యాంపులో అయితే డేరాలలోను, మామూలుగా "బేరక్సు"లోను బస. ఒక్కొక్క సిపాయి కొక్క మంచం పెట్టుకొనే స్థలం. అన్ని అక్కడే యిముడ్చుకోవాలి. ఇక బ్రిటిష్ సోల్జరుకి ఒక మంచం, కుర్చీ, టేబుల్, పెట్టె పెట్టె, అవిపట్టే స్థలం యుంటుంది డ్రెస్సు పైవారికి చూడడానికి బాగుగా కనుపించవచ్చునుగాని, దానికొరకు పడేపాట్లు తలచుకుంటే పగవానికికూడా ఆబాధలు వద్దుబాబో యనిపించక మానదు. బొత్తాములు, బూట్‌తళ్ళు, పోలిష్ డబ్బాలుసహా ఇంగ్లండులో ఫలానా కంపెనీలో తయారైనవే వాడాలి. ఎప్పుడు అడిగితే అప్పుడు చూపాలి. ఇక ఎక్విప్‌మెంటుకు, పెట్టె, శాళం వగైరాకు పెట్టేమెరుగు, గోడకున్న నల్లరంగుకు, స్థంభాలకు వ్రాసే నూనెమెరుగులు గురించి ఆలోచిస్తే ఏమీ ప్రయోజనం కనుపించదు.

రోగాల విషయం: పనిచేయుటకు అత్యంతరములేని జబ్బు అయితే "అటెండ్ 'ఎ'" కొద్దిపని చేయవచ్చుననే పరిస్థితులలో "అటెండ్ 'బి'" ఏపని చెయ్యలేని పరిస్థితులలో అటెండ్ 'సి'" యిచ్చుట, హెచ్చుజబ్బు చేసినట్లయితే హస్పిటల్‌లో చేర్చుకొనుట, అసలు ఉద్దేశ్యం. కాని ఆచరణలో మాత్రము అన్నింటికి ఒకటే మొరటువైద్యం. ఎప్పుడు వెళ్ళినా చివాట్లు, బెదిరింపులే కాబట్టి చాలా రోగాలు భయంతోనే జీర్ణించుకు పోతాయి.

సెలవులు యివ్వరు

సంవత్సరానికి మూడు మాసములు జీతముపై సెలవులని, రైలుటిక్కట్లు యిస్తారని చెపుతారు. కాని ఆచరణలో మూడు, నాలుగేండ్లకయినా సెలవు దొరకదు. ఒకవేళ దొరికినా ఒక రైలు వారంటు ఖర్చుసారు, ఒకటి వీరు పెట్టుకోవాలి. అదే బ్రిటిష్ అఫీసర్లకయితే ఎన్నినెలలు కావలిస్తే అన్ని నెలలు సెలవు. ఎంతమందికి ఏ 'పాస్'లు కావలస్తే అవి యిస్తారు. ఇక పనిలో యుండగా వచ్చేపండగలు, ఆదివారాలు మొదలగు సెలవలు పేరుకు మాత్రమే. పనియున్న రోజులే సుఖమనిపిస్తాయి. ఆ సెలవు రోజులలో చేయించే బాడుకాచాకిరీ వర్ణింప శక్యంగాదు. అఫీసర్ల యిండ్లవద్ద మొక్కలకు నీళ్ళు పోయుట మొదలగు వెట్టిచాకిరీ లెన్నెన్నో వుంటాయి.

కొద్ది రోజులు ఏదోవిధముగ శ్రమపడితే ప్రమోషన్, సంపాదించవచ్చునని విద్యావంతుల భ్రమ కాని ఆచరణలో వ్యతిరేకం 'డిగ్రేల్లర్సు' అయినప్పటికి మరొక రైనప్పటికి ఒక టేపుంత తండ్రి, తాత లేక ముత్తాత ఎవరైనా మిలిటరీలో పెద్ద యుద్యోగం చేసియుంటే, యీ సిపాయి అన్నింటిలోను బాగుగా పనిచేస్తే అఫీసర్ల కందరకీ ఎల్లప్పుడు ఒత్తులు వత్తుతుంటే ఈ లోపులో వయస్సు ముదరకపోతే, అట్టవారిలో వెయ్యి కొకరికి దేరాదూన్ 'ఇండియన్ మిలిటరీ ఎకాడమీ'కి వెళ్ళేభాగ్యం లభిస్తుంది అది యింకా చేతిచముడు భాగవతం పేరుకు అఫీసరు నేర్చుకునేది పూజ్యం. సంపాదించేది సున్న.

'ఫీల్డుసర్వీస్' యుంటే (యుద్ధంలో పని చేస్తే) మెడల్సు సంపాదించవచ్చు, బిరుదులు సంపాదించ వచ్చునని చాలమంది వుబలాటపడుతారు ఏవి సంపాదించినా సంపాదించ పోయినా పై అధికారులచేత నిత్యము 'కుత్తా, భంగి, బేమాన్' అనే బిరుదులు ఓ వచ్చు, పూర్వము యీ మెడల్సుకు కొంచె విలువయుండేది గాని ప్రస్తుతంలో ఏమి ఉపయోగం గనుపించదు. అమ్ముకుందామన్నా కూడా అణాడబ్బులయినా రావు. ... కాలో, చెయ్యో విరిగిందంటే "డిస్ పెన్షన్" అయినా సరిగా యిస్తారా ముప్పుతిప్పలు పెట్టి, చిట్టచివరకు ఏదో నామమాత్రపు పెన్షన్ ము ... ఇకచస్తే అదీలేదు. బ్రతికి ...

(మిగతా 20 వ ...

"స్వరాజ్యం నా జన్మ హక్కు"

అను నినాదమిచ్చిన బాలగంగాధర తిలక్

కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ, ఎం. ఏ.

1896 లో, దక్షిణ ఆఫ్రికా భారతీయుల స్థితిని గురించి ప్రజలలో ఆందోళన చేయడానికి గాంధిమహాత్ముడు పూనా వచ్చినప్పుడు తిలక్, గోఖ్లేగారలను కలుసుకున్నాడట. తిలక్ హిమాలయ పర్వతాల మాదిరిగా ఉన్నతమై, గంభీరమై సమీపించడానికే శక్యం కానట్టు కనపడ్డాడట. గోఖ్లేతో సంభాషించడం మాత్రం పవిత్రమైన గంగానదిలో ధైర్యంగా స్నానం చేయడమంత సులభమట.

బాలగంగాధర తిలక్ 1856 వ సంవత్సరంలో ఒక పేదమహారాష్ట్రి బ్రాహ్మణ వంశమున పుట్టాడు.

1872 లో మెట్రిక్యులేషన్, 1876 లో దక్కన్ కాలేజీలో బి. యే., 1879 లో ఎల్. ఎల్. బి. (న్యాయశాస్త్ర పరీక్ష) ప్యాసయాడు. కాని, బ్రిటిష్‌వారి విద్యావిధానం ఏవిధముగా భారతీయుల్ని బానిసలుగా తయారుచేస్తూంధో గ్రహించి, కాలేజీ విద్య పూర్తిచేశాక చిప్లూంకర్, అగార్కర్, ఆప్టే మొదలైన మిత్రుల సహాయంతో "న్యూ ఇంగ్లీషు స్కూలు" అనే విద్యాసంస్థను 1880 లో స్థాపించాడు. ప్రభుత్వపు గ్రాంటు పుచ్చుకొన్నప్పటికీ విద్యార్థులకు అక్కడ జాతీయభావాలు బోధించబడుతూ ఉండేవి.

ఇట్టి జాతీయ విద్యాలయాలు మహారాష్ట్రి దేశం అంతటా స్థాపించాలని తిలక్ ఆశయం. ఇందుకై 1884 లో "దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ" అనే పేరుతో ఒక కేంద్రసంస్థను కూడా స్థాపించాడు.

1880 లోనే పూనాలో తిలక్ సంపాదకత్వం క్రింద "మహారాష్ట్రి" అనే ఆంగ్ల వారపత్రిక, అగార్కర్ సంపాదకత్వం క్రింద "కేసరి" అనే మహారాష్ట్రి వారపత్రిక, స్థాపించబడ్డాయి. జాతీయ విద్యాప్రచారమే కాకుండా, బ్రిటిష్ ప్రభుత్వంయొక్క నిరంకుశ చర్యలను యీ రెండు పత్రికలు నిర్భయంగా విమర్శించుతూ ఉండేవి.

భయంకరమైన కరవు

1889 లో కాంగ్రెసు సభ్యుడుగా చేరాడు. [illegible]న తేదీనుంచి మహారాష్ట్రిదేశంలో ఎడతెగని [illegible]ఉ ప్రచారముచేశాడు. 1895 మొదలు [illegible] వరకు తిలక్ బొంబాయి లెజిస్లేటివ్ [illegible]ల్‌లో సభ్యుడు. 1896 లో భయంకరమైన [illegible]వు ప్రవేశించింది బొంబాయి రాజధానిలో. [illegible]మారు 50 లక్షలమంది జనం చచ్చిపోయారు. [illegible]భుత్వం క్షామ నివారణ చట్టం ప్రకారం ([illegible]amine code) కొన్ని పనులు ప్రా[illegible]చింది. కాని, చట్టంయొక్క నిబంధనలు [illegible] తెలియక అనేకమంది తమ భూము[illegible] బేరాలకు అమ్మివేసి ప్రభుత్వానికి [illegible]ంచడం ప్రారంభించారు. తిలక్ [illegible]. వెంటనే క్షామ నివారణ చట్టం [illegible]లు తెలియజేసే కరపత్రాలు [illegible]ఎ. ప్రచారకుల ద్వారా ప్రజలలో పంచిపెట్టించాడు. భూములు అమ్మి గవర్నమెంటుకు పన్ను చెల్లించవద్దని స్పష్టంగా ప్రజలకు తెలియచేసేవాడు. ఆస్తి, ప్రాణాలు, పోగొట్టుకొని, పన్నులు చెల్లించవద్దని తిలక్ "కేసరి" పత్రిక ద్వారా ప్రచారం సాగించాడు. 1896 వ సంవత్సరం కలకత్తా కాంగ్రెసులో ఆత దీక్షితంగా ఉపన్యసించాడు:—

"గత 12 సంవత్సరాలనుంచీ మనం ఎడతెగకుండా గోలచేస్తున్నాం. కాని, మనగోల ప్రభుత్వాన్ని యేమాత్రం కదలించకుండాఉంది. దోమచేసే ధ్వనివలె ఉంది వారికి. కాబట్టి యిప్పుడు మనం వారి చెవులు గింగురుమనేలాగు న్యాయసమ్మతమైన అన్నిమార్గాలద్వారా ఆందోళన చేయాలి. అమాయకులైన పల్లెటూరి ప్రజలకు అత్యుత్తమమైన రాజకీయ విజ్ఞానం యివ్వాలి...."

ప్లేగు

1897 లో, అనగా మరుచటి సంవత్సరమే, ప్లేగు వచ్చింది. ఇది సుమారు 1 కోటి మందిని పొట్టనుపెట్టుకుంది. ప్రభుత్వోద్యోగులు ప్రజల సహకారం పొందియున్నట్లయితే రోగనివారణ సులభంగా జరిగేది. కాని, ప్రభుత్వోద్యోగులు మిలిటరీ సహాయంతో యిన్ను ప్రవేశించి, చేయరాని పనులెన్నోచేస్తూ రోగుల్నిదూరంగా తీసుకుపోయి, స్థిరాస్తిని యిష్టంవచ్చినట్లు పాడు చేసి, ప్రజలలో భయోత్పాతం కలిగించారు. ఆసమయంలో బురఖా నాయకులంతా పూనా విడిచిపెట్టి బొంబాయిలో మకాములు పెట్టారు. ఒక్క తిలక్‌మాత్రమే ఒంటిగా ఒక చికిత్సాలయాన్ని స్థాపించి తానుచేయగల సహాయం చేసేవాడు. ప్రభుత్వంయొక్క నిర్బంధ విధానాన్ని ఖండిస్తూ తిలక్ "కేసరి"లో అనేక వ్యాసాలు వ్రాశాడు. ప్రభుత్వానికి సలహా యిచ్చాడు. కాని, వినేవారెవరు?


రాండ్ అనే యూరపియన్ "ప్లేగ్‌కమిటీ"కి అధ్యక్షుడయాక పరిస్థితులు మరీ విషమించాయి. ఎక్కడచూచినా దౌర్జన్యం తాండవం చేస్తోంది. గోపాలకృష్ణ గోఖ్లే ఆసమయంలో ప్రభుత్వోద్యోగులయొక్క, ముఖ్యంగా మిలిటరీయొక్క, దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండించాడు. కాని, ఇండియాకురాగానే, ప్రభుత్వంయొక్క ఒత్తిడికి భయపడి, అవమానకరమైన క్షమాపణ నిచ్చాడు.

కఠిన శిక్ష

ఈ అఘాయిత్యాలు చూచి సహించలేక దామోదర్ చాపేకర్ అనే యువకుడు జూన్ 1897 లో "రాండ్," "ఆయర్స్" లను హత్య చేశాడు. వెంటనే ప్రభుత్వ నిర్బంధ విధానం ప్రారంభమయింది. జూలైలో తిలక్‌ను ఎరస్టు చేశారు. "కేసరి" పత్రికలో "రాండ్" హత్యను సమర్థిస్తూ వ్యాసం వ్రాశాడని అతనిమీద రాజద్రోహనేరంమోపి, 1½ సంవత్సరాల కఠిన శిక్ష విధించారు.

విడుదల అయి వచ్చాక రాజకీయాలలో ద్విగుణీకృతోత్సాహంతో ప్రవేశించాడు. 1899 లక్నో కాంగ్రెసులో సాండ్‌హార్స్టు ప్రభువు (బొంబాయి గవర్నరు) యొక్క నిరంకుశ పరిపాలనను ఖండిస్తూ తిలక్ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు తీర్మానం ప్యాసు కాకూడదని నాయకుల దృఢాభిప్రాయం. సభాధ్యక్షుడైన ఆర్. సి. దత్తు తాను సభను విడిచి వెళ్ళిపోతానని బెదరించాడు. తిలక్ తన తీర్మానాన్ని ఉపసంహరించు కున్నాడు.

1900 సంవత్సరంలో కాంగ్రెసు అధ్యక్ష పదవి సుమారు 10 సంవత్సరాలనుంచి కాంగ్రెసుకు దూరంగా ఉన్న చందావర్కరుకు లభించింది. కారణం, అతడు ప్రభుత్వ దృష్టిలో "మంచిపిల్లవాడు." 20 సంవత్సరాల నుంచి ప్రజాసేవలో నిమగ్నుడై ఉన్న తిలక్ మాత్రం నాయకులకు దూరం అయాడు. కారణం, అతడు ప్రభుత్వ దృష్టిలో "అల్లరి పిల్లవాడు." కాంగ్రెసు నాయకులకు ఆ రోజుల్లో ఉన్న "రాజమాన్య" బిరుదు తిలక్‌కు పోయింది. కాని "లోకమాన్య" బిరుదు వచ్చింది.



తి లక్

1905 లో కర్జన్ ప్రభువు బెంగాల్‌ను రెండుగా విభజించాడు. వెంటనే బ్రహ్మాండమైన స్వదేశీ ఉద్యమం బెంగాల్ అంతటా వ్యాపించింది. దీన్ని యావద్భారత ప్రజా ఉద్యమంగా చేయాలని తిలక్ ఉద్దేశం. కాని, మితవాద నాయకులు దీనికి వ్యతిరేకం. 1905 లో జరిగిన బొంబాయి కాంగ్రెసులో ఆహ్వాన సంఘాధ్యక్షుడు సర్. ఫిరోజ్ షా యీ విధంగా ఉపన్యసించాడు:—

అతివాద, మితవాద పంథాలు

"ప్రతీదీ మన మంచికేనని నమ్మేవాళ్ళలో నేను ఒకణ్ణి. అద్భుతమైన పరిపాలన బ్రిటిష్ ప్రభుత్వం మనకు దయతో ప్రసాదించింది. భగవదేచ్ఛ యిందులో ఉందని నమ్మకపోతే, మనము మూర్ఖులమన్న మాట.... ఇంగ్లండు సరియైన మార్గంలోనే నడుస్తోందని మనం అంగీకరించవలసి యుంటుంది .... ప్రజా ప్రతినిధులమైన మనం ప్రతి సంవత్సరము సమావేశమయి, ప్రజాభిప్రాయాన్ని వెల్లడిచేయవలసి యుంటుంది."

ఈ దృక్పథానికి తిలక్ పూర్తిగా వ్యతిరేకం. ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ప్రజలహక్కులకై పోరాడడానికే కాంగ్రెసు అని తిలక్ వాదం.

తన దృక్పథాన్ని ప్రచారం చేయడానికి "నేషనలిస్టు పార్టీ" అనే అతివాద సంస్థను తిలక్ స్థాపించాడు "స్వరాజ్యం నా జన్మ హక్కు" అనే నినాదాన్ని యీ పార్టీవారు దేశంలో అన్నిమూలల ప్రచారము చేశారు. "స్వరాజ్యం" అంటే బ్రిటిషు ప్రభుత్వంలో భాగముగా ఉండే అధినివేశ స్వరాజ్యం అని మాత్రమే వీరు ప్రచారం. చేస్తూన్నప్పటికీ, ఆస్వరాజ్యం సంపాదించడానికి విదేశీయమైన ప్రతిదాన్ని బహిష్కరించడానికి భారతదేశం అంతటా ఉద్యమాన్ని వ్యాపింపజేయాలని, తిలక్ ఉద్దేశం.

1906 కలకత్తా కాంగ్రెసుకు తిలక్ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉండాలని బిపిన్ చంద్ర పాల్ ప్రచారం ప్రారంభించాడు. బెంగాల్ విభజన ఫలితంగా బయల్దేరిన స్వదేశీ ఆందోళనలో తిలక్ ప్రధానస్థానం ఆక్రమించడం వల్ల సహజంగా డెలిగేట్లు అతనికే వోట్లు యిచ్చేవారు. కాని, మితవాదులొక యెత్తు ఎత్తారు. అతివాదులూ, మితవాదులూ కాదనలేని దాదాభాయి నౌరోజీని అధ్యక్షుడిగా చేశారు. మితవాదులకూ, అతివాదులకూ, మధ్యగల భేదాలలో ప్రధానమైనది ఏమంటే — బ్రిటిషు ప్రభుత్వానికి పదేపదే విన్నపాలు పంపుకుంటే, ప్రభుత్వం మనకు కావలసిన హక్కులిస్తుందని మితవాదుల విశ్వాసం. మనకు ఏహక్కులైనా రావాలంటే, వాటికై బలమైన ఒత్తిడి కలిగించాలని తీవ్రవాదుల అభిప్రాయం. అందుకు కాంగ్రెసును బలమైన పోరాటసంస్థగా మార్చాలని వాదించేవారు.

మహాసభ ప్రారంభమయింది. జాతీయవిద్యను గురించి తిలక్ ప్రతిపాదించిన తీర్మానం విషయ నిర్ణయసభలోనే ఆమోదించబడింది. స్వదేశీ, బహిష్కారోద్యమాలకు సంబంధించిన తీర్మానాలు ఓడిపోయాయని ప్రకటించి, వోట్లు లెక్కించవలసినదని కోరగా, నిరాకరించడంవల్ల సుమారు 60 మంది అతివాదులు తిలక్ నాయకత్వం క్రింద అసమ్మతిని ప్రకటిస్తూ బయటికి వచ్చారు. బహిరంగసభలో మాత్రం తిలక్ బలం కనిపెట్టి మితవాదులు రాజీకి వచ్చారు. తిలక్ భావాలను ప్రత్యేక తీర్మానంలో కాకుండా అసలు తీర్మానంలో చేర్చారు. అందుకు తిలక్ కూడా అంగీకరించాడు. ఉభయ పక్షాలకూ మధ్య రాజీ యేర్పడింది.

సూరత్ కాంగ్రెసు

1907 లో సూరత్ కాంగ్రెసు. దేశంలో పరిస్థితులు తీవ్ర రూపాన్ని దాలుస్తున్నాయి. పంజాబు, మొదలైన రాష్ట్రాలలో భూమి పన్ను ఎక్కువచేయడంవల్ల రైతుల్లో అసంతృప్తి వ్యాపించింది. "పంజాబీ" పత్రిక సంపాదకుని, యజమానిని, ఎరస్టుచేసారు. లజపతిరాయ్, అజిత్‌సింగు, గార్లకు దేశాంతరవాస శిక్షవిధించారు. బెంగాల్‌లో "యుగాంతర్" "సంధ్య" పత్రికా సంపాదకుల్ని జైలుకు పంపించారు. రాజద్రోహ నేరానికి అరవిందఘోష్ కూడా ఎరస్టు చేయబడ్డాడు. "రాజద్రోహ

సమావేశముల" చట్టం ఒకటి క్రొత్తగా ప్యాసు చేయబడింది.

ఇట్టి విషమపరిస్థితుల్లో సూరత్ కాంగ్రెసు సమావేశమయింది. కాని, అతివాదులకూ మితవాదులకూ మధ్య ఐకమత్యం మాత్రం కుదరలేదు. 1906 వ సంవత్సరం కలకత్తా కాంగ్రెసులో ప్యాసైన తీర్మానాలను సూరత్‌లోకూడా అంగీకరిస్తే, తాము ఎట్టి వ్యతిరేకత చేయమని తిలక్ అనుచరులు బహిరంగంగా ప్రకటించారు. అవి:

1. ఇండియా ఆదర్శం ప్రతి కలోనియల్ దేశంలోను ప్రజలు అనుభవించే స్వపరిపాలన అని కలకత్తాలో ఏకగ్రీవంగాతీర్మానించబడింది. సూరత్‌లో "అంతిమ" ఆదర్శంఅని గోఖలే అనుచరులు సవరించారు. ఈ "అంతిమ" ఆదర్శం యెడల నమ్మకం ఉన్నవారే కాంగ్రెసు సభ్యులుగా ఉండాలి. దీని అర్థం అసంఖ్యాకులైన అతివాదుల్ని కాంగ్రెసునుండి తరిమివేయడం అన్నమాట.

2. కాంగ్రెసు సభ్యులందరూ "త్యాగము చేసి అయినా సరే" స్వదేశీ వస్తువులే ఉపయోగించాలని కలకత్తా తీర్మానం. సూరత్‌లో ఆ మూడుమాటలు విడిచిపెట్టబడ్డాయి.

3. బెంగాల్లో బహిష్కారోద్యమం న్యాయమైనదేనని కలకత్తా తీర్మానం. బ్రిటిష్ "వస్తువుల" బహిష్కారోద్యమం అని సూరత్‌లో సవరించారు.

4. ఇండియాలో జాతీయ విద్యను వ్యాపింపజేయడానికి సమయము ఆసన్నమయినదని కలకత్తా తీర్మానం. "జాతీయ" అనే మాట తీసివేసి, దానిస్థానంలో "స్వతంత్రమైన" అని చేరుస్తూ సూరత్ తీర్మానం.

కలకత్తాలో అతివాద, మితవాద నాయకులు ఒకరితో ఒకరు చర్చించి రాజీ చేసుకొన్నపైనలను తీర్మానాను కలకత్తాలో మితవాదులు నిరంకుశంగా మార్చివేయడం సహించలేకపోయారు నేషనలిస్టులు. వారి నాయకుడు తిలక్ రాజీ[illegible]కు ఎంతమంది దగ్గరకో, ఎన్నిసార్లో తిరిగాడు. కాని ఒక్కరూ మనస్సు యిచ్చి మాట్లాడలేదు. అందువల్ల కాంగ్రెసు యుద్ధక్షేత్రంగా మారింది. మొట్టమొదట అధ్యక్షుని (రాష్‌బిహారీ ఘోషు) ఎన్నికను వ్యతిరేకిస్తూ తిలక్ దానికి సభావేదికపైకి వచ్చాడు. మాట్లాడ కాని, అంతా పెద్దగోల. ఆహ్వానసంఘ కార్యదర్శి తిలక్‌ను కిందికి లాగబోయాడు. వెంటనే చెప్పు ఒకటి సభావేదికమీద కూర్చున్న సర్. పి. యమ్ మెహతా, సురేంద్రనాథ బెనర్జీ, అనే మితవాద నాయకులకు తగిలింది. సభలో అల్లరి గోల, ఎక్కువ అయింది. కుర్చీలు, బల్లలు తిలక్‌మీదికి ఎవరో విసిరితే కొందరు వాటిని అటంకపరచారు.

ఇది జరిగిన కొన్నాళ్ళకు తిలక్ "కేసరి" పత్రికలో యీవిధంగా వ్రాశాడు:—

"మితవాదులు, నేషనలిస్టు పార్టీవారు (అతివాదులు) కూడా ఒక్కవిషయాన్ని జ్ఞాపకం ఉంచుకోవాలి. ఉభయపక్షాలవారు దేశక్షేమం కొరకే పనిచేస్తున్నారని గ్రహించకోరుతున్నాను. దేశాన్ని నాశనం గావించాలని యెవరూ పనిచేయడంలేదు. ఈవిషయాన్ని మనస్సులో ఉంచుకొని ఉభయపార్టీలవారు పనిచేస్తే, అభిప్రాయభేదాలు ఉండితీరుతాయనీ, రాజకీయాలలో అవి దముగా ఉండడం మన మంచికేననీ, తెలుసుకొనగలిగితే, దుశ్చింతలకు అవకాశమే ఉండదు. ఐక్యతలోనే క్షేమం అనే విషయాన్ని ఉభయపార్టీలవారు గుర్తించాలి. ఎన్ని అభిప్రాయ భేదాలున్నా, యీఐక్యతను మనం జాగ్రత్తగా కాపాడుకొనవలసి యుంటుంది. ఒకపక్షం రెండోపక్షాన్ని అణచి యుంచాలని కోరరాదు. మహాసభలలో అధికసంఖ్య కొరకు రెండు పక్షాలు ప్రయత్నించవలసినదే. కాని, పెత్తనం ఉంచికొనా అని రెండోపార్టీని నాశనంచేయాలని చూడకూడదు."

ఈవాక్యాలకూ, రాష్‌బిహారీఘోష్ అధ్యక్షోపన్యాసంలోని యీక్రింది వాక్యాలకూ, ఎంత తారతమ్యంఉందో చూడాం:—

"ఈ అతివాదులపార్టీ దేశంయొక్క భావి సౌభాగ్యానికి అపాయం తెచ్చిపెట్టుతుంది ...కాంగ్రెసులో దానికి స్థానంలేదు. కాబట్టి తొలగిపోవడమే వారికి ఉత్తమమార్గం. నెమ్మది నెమ్మదిగా వారు దేశద్రోహంవైపు నడుస్తున్నారని నాభయం."

దేశాంతరవాస శిక్ష

1908 లో ముజఫర్పూరు జిల్లా కలెక్టరు మీదికి విసరబడిన రెండు బాంబులు కెన్నెడీ సతి, అమెకూతురు, మీదపడి వారు మరణించారు. ఖుదీరాంబోసు అనే యువకుణ్ణి పోలీసులు ఎరస్టు చేసి, ఉరితీశారు. కొద్దిరోజుల తర్వాత వ్యక్తిగత హింసావాదాన్ని గురించి విమర్శన పూర్వకంగా తిలక్‌వ్యాసంవ్రాసినందుకు జూలై 1908లో ఎరస్టు చేసి ఆరుసంవత్సరాలు దేశాంతరవాస శిక్ష విధించారు. ఈ 6 సంవత్సరాలు అతడు మాండలేలో గడిపాడు. "గీతారహస్యం" "ఆర్యుల ఉత్తరధృవ నివాసము" అనే రెండు ఉద్గ్రంథములు మాండలేలోనే రచించాడు.

రాజీ ప్రయత్నాలు

జూన్ 1914 లో తిలక్ దేశాంతరవాస శిక్షను పూర్తి చేసి, [illegible] కాంగ్రెసు నాయకులమధ్య రాజీ కుదర్చడానికి, ప్రభుత్వనిర్బంధ విధానానికి గురిమైఉన్న నేషనలిస్టు పార్టీని పునరుద్ధరించడానికి, కృషి చేయ నారంభించాడు. హోం రూల్ (సంపూర్ణమైన అధినివేశ స్వరాజ్యం) ఆందోళనకూడా ప్రారంభించాడు. అప్పటి కాంగ్రెసు నిబంధనావళి ప్రకారం ప్రతి కాంగ్రెసువాది కలోనియల్ స్వరాజ్యాన్ని "అంతిమ ఆదర్శం"గా అంగీకరిస్తూ సంతకం చేయాలి; అట్టి "అంతిమ ఆదర్శా"న్ని అంగీకరిస్తూ జనరల్‌బాడీలో తీర్మానం ప్యాసైనరాజకీయ సంస్థకే డెలిగేట్ల ఎన్నిక హక్కు ఉంటుంది. ఈ రెండు షరతులు తొలగిస్తేనే తాము కాంగ్రెసులో చేరుతామని తిలక్ అనుచరులు వాదించారు. కాని మితవాదులు అంగీకరించలేదు. వారిదే మెజారిటీ. రెండు పక్షాలమధ్య రాజీకుదర్చడానికి న్యాపతి సుబ్బారావు పంతులుగారు ఎంతో ప్రయత్నించారు. తిలక్ కాంగ్రెసులో ప్రవేశిస్తే దేశానికి ఉపద్రవం తప్పదని మితవాదులు భయపడసాగారు. 1914 కాంగ్రెసు అధ్యక్షుని జాబుకు గోఖలే జవాబు ఇస్తూ, తిలక్ కాంగ్రెసులో చేరితే ప్రభుత్వాన్ని బహిష్కరించే కార్యక్రమం పెట్టుతాడనీ, ఐరిష్ పద్ధతులతో ప్రభుత్వాన్ని స్తంభింపచేస్తాడనీ తెలియజేశాడు. ఈ ఉత్తరం ఎలాగో బయటపడి అందరికీ తెలిసింది. దరిమిలాను గోఖ్లే క్షమాపణ కోరుకున్నాడు. అనీబిసెంటుకూడా రాజీకి ఎన్నో ప్రయత్నాలు చేసింది. కాని మితవాద నాయకులు కొంతదిగి రామన్నారు.

గోఖ్లే ఫిబ్రవరి 1915 లో మరణించాడు. స్మశాన భూమిని తిలక్ యీ క్రిందివిధంగా ఉపన్యసించాడు:—

"ఇది చప్పట్లు కొట్టవలసిన సమయంకాదు, కన్నీరు కార్చవలసిన సమయం. భారతదేశపు మణి, మహాత్ముల అలంకారము, దేశభక్తాగ్రేసరుడు, అయిన తిలక్ నేడు అస్తమించాడు. అతనివైపు ఒకసారి చూడుడు, అతన్ని అనుకరించుడు. మీలో ప్రతివ్యక్తి అతని జీవితాన్ని ఆదర్శంగా ఉంచుకొని, అతనులేని కొరతను తీర్చుడు. ఈ విధంగా మీరు అతన్ని అనుసరిస్తే, దివ్య లోకంలో సహితం అతడు ఆనందిస్తాడు."

1915 లో బొంబాయి కాంగ్రెసు. కాంగ్రెసు నాయకుల్లో రాజీకుదరనందున అది మితవాదుల కాంగ్రెసే అయింది. అధ్యక్షుడైన సత్యేంద్ర ప్రసన్న సిన్హా తన అధ్యక్షోపన్యాసంలో భారతదేశాన్ని శిథిలమైయున్న శరీరంతో పోలుస్తూ, దాన్ని బాగుచేయాలంటే బ్రిటిష్ పాలకుల అంగీకారాన్ని పొందిన ఆదర్శాన్నే భారతీయులు కలిగియుండాలని హెచ్చరించాడు. తీర్మానాలు మామూలుమాదిరిగానే రాజభక్తితో, విన్నపాలతో, ప్రార్థనలతోకూడి యున్నాయి. అయితే, నేషనలిస్టుపార్టీవారిని చేర్చుకోవడానికి నిబంధనావళిలోమార్పు ఒకటి కూడా చేయబడింది. డిసెంబరు 1915 నాటికి రెండు సంవత్సరాలనుంచి పనిచేసే ఏ రాజకీయ సంస్థ తరపున అయినా బహిరంగసభ జరిపి ఆ సభలో డెలిగేట్ల ఎన్నిక జరుపవచ్చు. అయితే అట్టి సంస్థయొక్క ఆదర్శం సామ్రాజ్యంలో భాగమై ఉన్న కలోనియల్ స్వపరిపాలన అయి ఉండాలి.

ఇంతవరకైనా మితవాదులు దిగివచ్చినందుకు తిలక్ సంతోషించి, కాంగ్రెసులో చేరడానికి అంగీకరించాడు. మరొక సంవత్సరం హోం రూల్ ప్రచారానికి గడిపి పిమ్మట చేరాలనుకున్నాడు. కాని ప్రభుత్వం, యీతనికి స్వేచ్ఛ యివ్వదలచుకోలేదు ఒక సంవత్సరం వరకు "సత్ప్రవర్తన" గలిగి యుండుటకు రు. 20,000 లకు జామీను కోరుతూ కేసు బనాయించారు. కాని నవంబరు 1916 లో హైకోర్టు యీ ఉత్తరువు అశాస్త్రీయమని నిరాకరించింది.

తిలక్ ప్రజలలో క్రమక్రమంగా పలుకుబడి సంపాదిస్తూ వచ్చాడు. ఈతని షష్టి పూర్తి సందర్భాన వసూలైన ! లక్ష రూపాయలు దేశసేవకు దానంచేశాడు.

ఇంతలో అనీ బెసెంటు రాజకీయ రంగంలో దూకింది. తిలక్, ఆమె, కలిసి 1917 లో అఖిల భారత హోంరూల్‌లీగును స్థాపించారు.

యుద్ధ సన్నాహాలు

1916 లక్నో కాంగ్రెసునాటికి తిలక్ కాంగ్రెసులో చేరాడు. అప్పటికి తిలక్‌కు తనరాష్ట్రంలో మెజారిటీ ఉంది. అయినా అఖిలభారత కాంగ్రెసు కమిటీకి మితవారు, అతివాదులు కలిసియున్న సభ్యుల జాబితాను మొదట తిలక్ సూచిస్తే, మితవాదులు అంగీకరించలేదు. వెంటనే ప్రతిసీటుకు పోటీ పెట్టవలసిందే నన్నాడు. తనరాష్ట్రంలో పేరుకు ఒక్క మితవాదికూడా అ. భా. కాం. కమిటీకి ఎన్నుకోబడలేదు. గాంధీజీకూడా అప్పుడు ఒక సీటుకు పోటీచేసినట్లున్నూ, ఎన్నికలో ఒడిపోయినట్లున్నూ, అయినా గెలిచినట్లు తిలక్ ప్రకటించినట్లున్నూ, పట్టాభి సీతారామయ్యగారు "కాంగ్రెసు చరిత్ర"లో వ్రాశారు.

లక్నో కాంగ్రెసులో (1916) అతివాద, మితవాదుల మధ్య సఖ్యతఏర్పడింది. హిందూ ముస్లిం సమస్యను పరిష్కరిస్తూ ఒక ప్రణాళిక ఆమోదించబడింది. ముస్లింలీగ్‌కూడా దాన్ని అంగీకరించింది. అస్కీము ప్రకారం సంస్కరణలు యివ్వవలసిందనీ, అధినివేశ స్వరాజ్యాన్ని వెంటనే ప్రకటించవలసిందనీ, తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి. బెంగాల్, పంజాబు రాష్ట్రాలలో విచ్చలవిడిగా ప్రయోగించబడుతూన్న డిఫెన్సు ఆఫ్ ఇండియాచట్టాన్ని, 1818 వ బెంగాల్ రెగ్యులేషన్‌నీ, ఖండిస్తూ కూడా తీర్మానించబడింది.

హోంరూలు ఉద్యమం దేశంలో నానాటికి తీవ్రమవుతోంది. ఇదొక ప్రజాఉద్యమముగా వ్యాపించసాగింది. ప్రభుత్వం యిది చూచి జూన్ 1917 లో అనీ బిసెంటు, అరండేల్, వాడియాగార్లను కోయంబత్తూరు, ఉదకమండలములలో నిర్బంధించింది. ఇందువై ఉద్యమం మరింత హెచ్చింది.

1917 లో జరిగిన కలకత్తా కాంగ్రెసుకు అనీ బిసెంటు అధ్యక్షురాలుగా ఎన్నుకోబడింది. అంటే కాంగ్రెసులో అతివాదులసంఖ్య అధికం అయింది. 5000 మంది డెలిగేట్లు, 5000 మంది ప్రేక్షకులు, హాజరయారు. హోంరూల్ ఆదర్శం ఆమోదించబడింది. ఆగస్టు 1917 లో మాంటేగ్యూచేసిన ప్రకటనకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ వాగ్దాన ప్రకారం వెంటనే "బాధ్యతాయుత పరిపాలన" యివ్వడానికి పార్లమెంటులో చట్టం ప్రతిపాదించ వలసిందని కోరుతూ, తీర్మానించబడింది.

ఐక్య కాంగ్రెసు

డిఫెన్సు ఆఫ్ ఇండియా చట్టం విరివిగా అమలు జరుగుతోంది. బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్రపాల్ గారలు పంజాబుగాని, ఢిల్లీగాని ప్రవేశించరాదని ఉత్తరువు చేయబడింది. ప్రజల అసంతృప్తి యింకా హెచ్చింది. ఆ సంవత్సరంలోనే బొంబాయి గవర్నరు యుద్ధసమావేశం ఒకటి జరిపి కాంగ్రెసు నాయకులందరికీ ఆహ్వానం పంపాడు. తిలక్ ఆసమావేశంలో స్వపరిపాలన విషయం ఏముందని ప్రశ్నించాడు. 2 నిమిషాలకంటె ఆయనను ఉపన్యసించనివ్వలేదు గవర్నరు. కొన్నాళ్లయాక ఢిల్లీలో వైస్రాయి మరొక యుద్ధ సమావేశం జరిపినప్పుడు నాయకులు చాలా మంది వెళ్లారు తిలక్‌నుకూడా రమ్మని గాంధీగారు వ్రాశారు. కాని ఢిల్లీ ప్రవేశించరాదని తనపై నిషేధాజ్ఞ ఉన్నదనీ, దాన్ని తొలగిస్తే వస్తాననీ, తిలక్ జవాబువ్రాశాడు. కాని, ప్రభుత్వం అలా చేయదలచుకోలేదు.

సైన్యంలో భారతీయులకు కూడా ఉన్నత పదవులు యిస్తామని బ్రిటిష్ ప్రభుత్వంవద్ద గాంధీజీ వాగ్దానం పుచ్చుకొనగలిగితే, తాను మహారాష్ట్ర దేశంలో 5000 మంది సిపాయిలను రిక్రూటువేస్తాననీ, తాను ఆవిధంగా చేయలేకపోతే రు 50,000 లు వదలుకుంటాననీ తిలక్ గాంధీజీకి ఉత్తరంవ్రాస్తూ, ఉత్తరంతోబాటు రూ 50,000 ల చెక్కుకూడా పంపాడు. కాని గాంధీగారు అంగీకరించలేదు. చెక్కును తిలక్‌కు తిరిగి పంపివేశారు. శత్రువును ఆపత్సమయంలో చికాకు పెట్టకూడదని గాంధీజీమతం. ఇదిజరిగిన వారం రోజులకు జిల్లా కలెక్టరు అనుమతిలేనిదే తిలక్ ఎక్కడా ఉపన్యాసాలివ్వకూడదని 144 వ సెక్షను జారీచేయబడింది. ఇతర కాంగ్రెసు నాయకులంతా, గాంధీజీ సహితం, యుద్ధంలో ప్రభుత్వానికి సహాయం చేశారు. తిలకుమాత్రం చేయలేదు

హసన్ యిమాంగారి అధ్యక్షత క్రింద ఆగస్టు 1918 లో స్పెషల్ కాంగ్రెసు సమా

(మిగతా 22 వ పేజీలో)

సామ్రాజ్య యుద్ధాలలో సోషలిస్టుల కర్తవ్యం

కామ్రేడ్ లెనిన్

[1915 లో గత ప్రపంచ సంగ్రామ సమయములో లెనిన్ మహాశయుడు "యుద్ధం—సోషలిజం" అను కరపత్రం ప్రకటించాడు. ఇందులో సామ్రాజ్యవాద యుద్ధంలో సోషలిస్టుల కర్తవ్యం స్పష్టపరచబడింది. గత సంగ్రామములో రష్యన్ పార్టీతప్ప తక్కినఅన్ని యూరోపియన్ సోషలిస్టు పార్టీలు జాతీయ దురభిమానం పెచ్చుపెరిగి తమతమ దేశాలలోని బూర్జువా ప్రభుత్వాలకు యుద్ధంలో సాయపడినాయి. రష్యాలో బోల్షివిక్ పార్టీ మాత్రము లెనిన్ నాయకత్వాన యుద్ధ అవకాశాన్ని వినియోగించుకొని, ఆదేశంలో కార్మిక, కర్షక రాజ్యాన్ని స్థాపించింది. ఈవ్యాసం పైకరపత్రంలోని భాగాలకు అనువాదం.—సం.]

దేశాల ప్రజలమధ్య జరిగే యుద్ధాలను సోషలిస్టులు ఎల్లప్పుడు అమానుషమైనవిగాను, పశుత్వచిహ్నంగానూ నిరసించుతారు. కాని యుద్ధంఎడల దృక్పథంలో బూర్జువా శాంతికాములతోను, అరాచకవాదులతోనూ, సోషలిస్టులము భేదించుతాం. మొదటివారితో మాకున్న తేడా యిది దేశాలమధ్య యుద్ధాలకు దేశంలోని వర్గపోరాటాలకు అవినాభావ సంబంధమున్నదని మేము నమ్ముతాము: వర్గాలను రద్దుచేసి సోషలిజాన్ని స్థాపించందే యుద్ధాలు లేకుండా చేయడం అసాధ్యమంటాము. అందుచే అంతర్యుద్ధాలయొక్క — అంటే, అణచేవారికి వ్యతిరేకంగా అణచివేయబడినవారు, యజమానులకు వ్యతిరేకంగా బానిసలు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికులుచేసే యుద్ధాల— ఆవశ్యకతను, అభివృద్ధికరపాత్రను న్యాయాన్ని మేము అంగీకరించుతాము: సమర్థించుతాము. బూర్జువా శాంతికాములు, అరాచకవాదుల వలెగాక మార్క్సిస్టులము, ప్రతియుద్ధాన్ని గతితార్కిక సిద్ధాంతాన్ననుసరించి చారిత్రకదృష్టితో పరిశీలించాలంటాము. ప్రతియుద్ధంలోనూ సామాన్యంగా జరిగే క్రౌర్యాలు, భీకరమైన పనులు, బాధలు మొదలైనవన్నీవున్నా, అభివృద్ధికే దారితీసిన అనేక యుద్ధాలు చరిత్రలో జరిగాయి. అంటే అవి అభివృద్ధికి ఆటంకమయిన సంస్థలను, సాంఘిక విధానాలను (నిరంకుశ రాచరికం, వ్యవసాయ బానిసత్వం) నాశనం గావించి మానవ సమాజాభివృద్ధికి తోడ్పడినాయి: యూరపులోవున్న నిరంకుశ పాలకులను (రష్యా, టర్కీలోవలె వున్నవారిని) తొలగించడానికి సహాయపడినాయి. అందుచే ప్రస్తుత యుద్ధాన్ని పరిశీలించడానికి ముందు, దానికి దారితీసిన చారిత్రిక పరిస్థితులను పరిశీలించాలి.

నవయుగ చరిత్రలో జరిగిన యుద్ధాలలో రకాలు.

ఫ్రెంచి మహా విప్లవం మానవజాతి చరిత్రలో నూతన శకారంభమని చెప్పవచ్చును. నాటిమొదలు పారిస్ కమ్యూన్ వరకు అనగా 1789 మొదలు 1871 వరకు జరిగిన కొన్ని యుద్ధాలు జాతీయ స్వాతంత్ర్యంకొరకు గావించబడుటచే బూర్జువా యుద్ధాలైనా అభివృద్ధిసూచకమైనవి. వేరు మాటల్లో చెప్పాలంటే ఆ యుద్ధాలయొక్క ఫలితం చారిత్రక [illegible] నిరంకుశత్వం, ఫ్యూడలిజాలను నాశనం గావించడం, లేదా కనీసం వాని అధికారాలను తగ్గించడం లేక జాతీయుల పరిపాలన తొలగించడమునా వుండేది. అందుచే యీ యుద్ధాలు అభివృద్ధికరమైనవనే చెప్పవచ్చును. ఆ యుద్ధాలు జరుగునప్పుడు విప్లవకారులైన ప్రజాస్వామికవాదులు, సోషలిస్టులు ఎల్లప్పుడు నిరంకుశ రాచరికానికి, ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా పోరాడే బూర్జువా పక్షాన్ని లేక విదేశ అధికారాన్ని తొలగించడానికి పోరాడే ప్రజలపక్షాన్ని సమర్థించేవారు. విప్లవానంతరం ఫ్రాంసు చేసిన యుద్ధాలలో విదేశాలను దోచుకోవాలి, జయించాలనే ఉన్ముఖత వున్నా, ఆ యుద్ధాలు యూరపులో పాతుకొనియున్న ఫ్యూడలిజాన్ని నిరంకుశ రాచరికాలను ప్రాకటి వ్రేళ్లతో పెకల్చివేశాయి. ఫ్రెంచి, జర్మని యుద్ధంలో జర్మని ఫ్రాంసులో భాగాన్ని కాజేసినమాట నిజమే: కాని యీ యుద్ధంవలన [illegible] 3 వ నెపోలియన్ల నిరంకుశ పరిపాలనక్రింద వున్న కోట్ల కొలది జర్మనులు ఫ్యూడల్ బంధనాల నుండి తప్పించుకొన్నారు.



లెనిన్

ఇతరులపైదాడికి - స్వీయరక్షణకు జరిపే యుద్ధానికి భేదం.

1789-1871 మధ్యకాలంలో అనేక విప్లవ స్మారక చిహ్నాలను, జాడలను విడిచింది. ఫ్యూడలిజాన్ని, నిరంకుశత్వాన్ని, విదేశ పరిపాలనను నాశనం గావించనిదే సోషలిజం కొరకు శ్రామికవర్గ పోరాటాన్ని వృద్ధిగాంచడమనేది అసాధ్యమైనపని. అందుచే ఆకాలంలో యుద్ధాలనుగురించి మాటలాడునపుడు సోషలిస్టులు 'ఆత్మరక్షణకొరకు యుద్ధాలను' న్యాయమైన యుద్ధాలని చెప్పేవారు. అంటే ఫ్యూడలిజానికి వ్యతిరేకంగానూ, విదేశపాలనకు వ్యతిరేకంగాను జరుపబడే యుద్ధాలను వారు న్యాయసమ్మత మయినవిగా యెంచేవారు. ఇపుడు కూడా సోషలిస్టులు, న్యాయము కొరకు, అభివృద్ధి కొరకు జరుపబడే యుద్ధాలను అంగీకరించుతారు: ఆత్మరక్షణ కొరకు, మాతృదేశ స్వాతంత్ర్య రక్షణ కొరకు జరుపబడే యుద్ధాల న్యాయాన్ని గుర్తించుతాము. ఉదాహరణకు మొరాకో ఫ్రాంసుకు వ్యతిరేకంగానూ, భారతదేశం ఇంగ్లండుకు వ్యతిరేకంగాను యుద్ధము ప్రకటించితే—పోరాటానికి ఎవరు ముందు కాలు దువ్వినా సరే—మొరాకో, భారత దేశాలను సోషలిస్టులు సమర్థించుతారు. ప్రతి సోషలిస్టు అణచివేయబడిన బలహీన బానిస దేశాల జయాన్ని అభిలషించుతాడు: వాటిని అణచి, బానిసత్వంలోవుంచి దోచుకొంటున్న 'గొప్ప దేశాల' ఓటమికి సాయపడతాడు.

అంతేగాని 100 మంది బానిసలను దోచుకొంటున్న యజమానితో బానిసలను "సమానంగా పంచుకోవడానికి" (లేక దోచుకోవడానికి) యుద్ధం ప్రకటించుతాడనుకొందాం. అపుడు 'ఆత్మరక్షణ'కు లేక పితృదేశమో, మాతృదేశమో రక్షించడానికి యుద్ధం [illegible] అబద్ధమాడటమవుతుంది. అంటే అటువంటి తెలివిగల బానిసల యజమానులు అమాయకులైన ప్రజాసామాన్యాన్ని వచ్చి దగా, మోసం చేస్తున్నారన్నమాట. ప్రస్తుతం సామ్రాజ్యవాదులగు పెట్టుబడిదారులు, బానిసత్వాన్ని ఖాయంచేసి యజమానుల నింకా బలపరచే యుద్ధంలో 'జాతీయత' "మాతృదేశ సంరక్షణ", అను పదాలతో ప్రజలను దగాచేసి, వినియోగించుకొంటున్నారు.

ఇది సామ్రాజ్యవాదుల యుద్ధం.

ఇది సామ్రాజ్యవాద యుద్ధమని దాదాపు అందరూ అంగీకరించుతున్నారు: కాని కొందరు ఒక పక్షానికే యీ సూత్రాన్ని అన్వయింపచేస్తున్నారు. కొందరు బలహీన జాతుల స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి చేయబడుతున్న అభివృద్ధి కరమైన బూర్జువా యుద్ధమని చెబుతున్నారు. 20-వ శతాబ్దంలో పెట్టుబడిదారీ విధానానికి అగ్రమెట్టు అయిన సామ్రాజ్యవాదం అమలులోకి వచ్చింది. ఫ్యూడలిజాన్ని జయించి జాతీయ ప్రభుత్వాలను స్థాపించిన పెట్టుబడిదారీ విధానం యిక జాతీయ సరిహద్దులలో అభివృద్ధి చెందజాలదు. పరిశ్రమలు పెట్టుబడి కొలదిమంది కోటీశ్వరుల చేతులలో కేంద్రీకరింపబడినాయి. ప్రపంచమంతా పెట్టుబడిదారీ దేశాలచే ఆక్రమించబడి, కాలనీలుగా (బానిస దేశాలుగా) చేయబడి దోచుకోబడుతున్నాయి. స్వేచ్ఛావాణిజ్యం, పోటీపద్ధతి పోయి వాటిస్థానే వ్యాపారపు గుత్త, ఇతరదేశాలను జయించుటకు నియంతృత్వ పద్ధతులు అవలంబించబడుతున్నాయి. ఒకప్పుడు జాతీయ స్వాతంత్ర్యానికి దారిజూపిన పెట్టుబడిదారీ విధానము, ఇపుడు సామ్రాజ్యవాద దశలో జాతుల స్వాతంత్ర్యాన్ని హరించేదిగా మారింది. మొదట్లో అభివృద్ధికరమైనదిగా వున్నా ఇపుడు అందుకు ఆటంకంగా వుంది. ఉత్పత్తిశక్తులు తీవ్రంగా వృద్ధిచెందాయి; దీని ఫలితంగా మానవసమాజం సోషలిజము నయినా అవలంబించాలి. లేదా సంవత్సరాలతరబడి నియంతృత్వం, వెనుకబడిన జాతులను దోచుకోడం, ఎడతెగని యుద్ధాలు వగైరా కృత్రిమమార్గాలద్వారా పెట్టుబడిదారీ విధానం కాపాడబడాలి.

మార్క్సిస్టుల నినాదం.

యుద్ధం మూలంగా తీవ్రమైన దుస్థితి కలిగింది: ప్రజాసామాన్యంయొక్క కష్టాలు ఘోరముగా హెచ్చాయి. అన్ని దేశాల పెట్టుబడిదారులు తమతమ దేశప్రజలకు "జాతీయ ఆదర్శాన్ని", కాపాడాలనే మాటలు సిగ్గులేకుండా చెబుతున్నారు. కాని, సంకుచితమైన యీ యుద్ధం వలన కలిగిన దుర్భర పరిస్థితులద్వారా ప్రజాసామాన్యంలో విప్లవభావాలు కలిగాయి. మన కర్తవ్యం యీభావాలను స్పష్టపరచి, రూపమిచ్చి చైతన్యం కలుగచేయడమే. మన కర్తవ్యాన్ని స్పష్టపరచే ప్రస్తుతనినాదం "సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చండి". యుద్ధకాలంలో వర్గపోరాటము, అన్ని ప్రజా ఉద్యమాలు యీనినాదాన్ని ఆచరణలో పెట్టడానికే దారితీయాలి. మొదటి లేక రెండవ సామ్రాజ్యవాద యుద్ధసమయంలో లేక దాని తరువాత ఒక బలమైన విప్లవోద్యమం బయలుదేరుతుంది: అది ఫలానాసమయంలో వస్తుందని మనం చెప్పలేము: కాని మనం అన్నివిధాల అందుకొరకే నిర్మాణయుక్తంగా పనిచేయాలి. తయారుగా వుండాలి.

1912 లో సమావేశమయిన 2 వ అంతర్జాతీయ సమావేశంలో అంగీకరించబడిన బాస్లే ప్రణాళికలో పారిస్ కమ్యూన్ ఉదాహరణగా చూపుతూ, ప్రభుత్వాలమధ్య జరిగే యుద్ధాన్ని అంతర్యుద్ధముగా (సివిల్‌వార్‌గా) మార్చాలని చెప్పబడింది. 50 ఏండ్ల క్రితం శ్రామికవర్గం చాలా బలహీనంగా వుంది; సోషలిజం స్థాపించడానికి పరిస్థితులు అప్పటికింకా పరిపక్వము కాలేదు: వివిధదేశాలలోని విప్లవోద్యమాల మధ్య సహకారం, సన్నిహితత్వం ఏర్పడలేదు: పారిస్ కార్మికవర్గంలో సైతం ఒక భాగం "జాతీయ ఆదర్శాల" దగాలో చిక్కుకొనివుంది: పై అన్నికారణాలవల్లా పారిస్ కమ్యూన్ ఓడిపోయింది. 50 సంవత్సరాలు గడచిన తరువాత నేడు విప్లవాన్ని బలహీనపరచే నాటి పరిస్థితులు లేవు. ప్రస్తుత సమయములో పారిస్ కమ్యూన్ కార్మికులు దేనికై పోరాడారో అందులకు వ్యతిరేకంగా నేడుకూడా సోషలిస్టులు పనిచేయడం క్షమించరానివిషయం.

యుద్ధక్షేత్రంలో ఇరుపక్ష సైనికులలో సోదరభావం.

రెండు పక్షాలకు చెందిన అన్ని దేశాల బూర్జువా పత్రికలు ప్రత్యర్థులకు చెందిన సైనికులు, కందకాలలోసైతం సోదరభావముతో మెలగిన ఉదాహరణలు ప్రకటించాయి. బ్రిటను, జర్మనీ సైనికాధికారులు అలాంటి పనులు జరగరాదని కఠినంగా ఆజ్ఞాపించినా, ఇలా జరగడం చాల ప్రాముఖ్యమైన సంగతి. పశ్చిమ యూరపులోని సోషల్ డిమాక్రేటిక్ పార్టీలు సిద్ధాంతాలు విడిచిపెట్టి, సమయానుకూల వాదంలోకి దిగజారిన ఇపుడు, సోషల్ డిమాక్రేటిక్ పత్రికలన్నీ, రెండవ ఇంటర్నేషనలుకు చెందిన పలుకుబడిగల వ్యక్తులందరూ జాతీయ దురభిమానాన్ని బోధించు సమయంలోనే, యుద్ధరంగంలోని యిరుపక్ష సైనికులు సోదరభావంతో మెలగడం సాధ్యమయితే యిక వివిధదేశాల సోషలిస్టులలో తీవ్రవాదులైనా కనీసం కలసి క్రమబద్ధంగా పనిచేస్తే అంతర్జాతీయ విప్లవోద్యమసంస్థ యిందుకు పూనుకొంటే, సంకుచితము, క్రూరము, బానిసత్వాన్ని వృద్ధిచేసే యీ యుద్ధాన్ని ఆపుచేయడం ఎంత సులభం!

రహస్యసంఘాల ప్రాముఖ్యత.

ఏ యెండకా గొడుగుపట్టే సమయానుకూలవాదులవలెనే 'అనార్కిస్టులు' (ఏ రకం ప్రభుత్వం కూడదనేవారు) కూడా ప్లెఖొనావ్, కాట్‌స్కీల దృక్పథంలోనే సిగ్గులేకుండా జాతీయ దురభిమానాన్ని స్వీకరించారు. దీనివలన ఒక ఉపయోగమైన ఫలితం మాత్రం కలుగుతుంది: ఏమంటే యీ యుద్ధంతోపాటు సమయానుకూలవాదం (అవకాశవాదం) 'అనార్కిజం' నశించుతాయి. సోషలిస్టుపార్టీలు ప్రజాసామాన్యాన్ని సంఘటితమొనర్చడానికి లీగల్ (శాసన క్రమమైన) అవకాశాలన్నీ వినియోగించుకోవలసిందే; కాని శాసనబద్ధంగానే పనిచేయాలనే బానిస ప్రవృత్తి వదలివేయాలి అంతర్యుద్ధాన్ని గురించివ్రాస్తూ, ఎంగిల్సు "పెట్టుబడిదారులారా, ముందుగా మీరే కాల్చండి" అన్నాడు. అంటే అధికారులే శాసనాలు ఉల్లంఘించిన తరువాత, మనం శాసనాతిక్రమణ చేయడం అవసరమన్నమాట. యుద్ధ సమయంలో ప్రతిదేశంలోనూ పెట్టుబడిదారులు వారి శాసనాలనే ఉల్లంఘించుతున్నారు: ప్రజాహక్కులు తొలగించబడినాయి. అందుచే ప్రజాసామాన్యంలో ప్రచారం గావించడానికి, చర్చించడానికి, విప్లవపోరాటంకోసం సన్నాహాలు చేయడానికి రహస్య సంస్థలు నేడు అత్యవసరమయ్యాయి. ఉదాహరణకు జర్మనీలో సమయానుకూలవాదానికి, కాట్‌స్కీదగాకు వ్యతిరేకంగా జరిగే ప్రచారం, పనులు రహస్యంగానే చేయబడుతున్నాయి. ఇంగ్లండులో సైన్యంలో చేరవద్దనే ప్రచారంచేస్తే కఠిన శిక్షకు పాత్రులగుతున్నారు.

సోషల్‌డిమాక్రేట్ పార్టీ రహస్యపద్ధతులు అవలంభించనే రాదని ప్రచారం గావించడం, రహస్య పద్ధతులను లీగల్ పత్రికల్లో ఆక్షేపించుతూ వ్యాసాలు వ్రాయడము, సోషలిజానికి ద్రోహంచేయుటయే.

సామ్రాజ్యవాద యుద్ధంలో తమ దేశ ప్రభుత్వాన్ని ఓడించుట.

జాతీయ దురభిమానం బోధించేవారిలో రెండు రకాలవారున్నారు: ఒకరకం ప్రస్తుత యుద్ధంలో తమ దేశప్రభుత్వం గెలుపొందాలంటారు; రెండోరకం "జయమూలేదు-ఓటమిలేదు" అనే నినాదమిస్తారు. కాని విప్లవకారి అయిన శ్రామికవర్గం ప్రతీ ఘాతుకమైన యుద్ధములో తమ దేశ ప్రభుత్వం ఓడిపోవాలని కోరుకోడం తప్పనిసరి: ఏమంటే యుద్ధంలోప్రభుత్వ అపజయాలు శ్రామికవర్గానికి దాన్ని కూలద్రోయడానికి ఎక్కువ అవకాశాలు యిస్తాయి. ప్రభుత్వాలమధ్య జరిగే యీ యుద్ధాలు ప్రభుత్వాలమధ్య యుద్ధాలుగానే అంతమొందుతాయనీ, అలాగే జరగాలనీ బూర్జువా(పెట్టుబడిదారీ)వర్గం నమ్ముతుంది. వీరికి(పెట్టుబడిదారులకు)యిరుపక్షాలకు చెందిన వివిధ దేశాలలోని సోషలిస్టులుతమ తమదేశ ప్రభుత్వాలు అపజయం పొందాలనికోరుకోడం హాస్యాస్పదంగా కాన్పించుతుంది. [కాని యిరుపక్షాలకు చెందిన వివిధ దేశాలలోని పెట్టుబడిదారులు తమతమదేశ ప్రభుత్వాలు జయం పొందాలని కోరుకోడంలో మాత్రం వీరికి అపసవ్యం కాన్పించదు: పైగా సోషలిస్టులుకూడా అలా ఆశించాలని వీరు కోరుతారు దేశభక్తి పేరుతో] నిజంగా తమ దేశప్రభుత్వం ఓడిపోవాలనే ఈ నినాదంలో ప్రతివర్గచైతన్యం గల శ్రామికుని రహస్య ఆలోచనలు ప్రతిఫలించుతున్నాయి: సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్పుచేయడానికి దారితీస్తున్నాయి.

ఇంగ్లండు, జర్మనీ రష్యాలలో సోషలిస్టులు మనఃపూర్వకంగా యుద్ధవ్యతిరేక ప్రచారం గావించే యెడల ఆయాదేశాల ప్రభుత్వముల మిలిటరీశక్తి తప్పక క్షీణించుతుంది: కాన అట్టి ప్రచారంవల్ల సోషలిస్టుల గణ్యత హెచ్చుతుంది. తమదేశాల ప్రభుత్వాలను విప్లవమార్గాన పడద్రోయనిదే తమకు మోక్షం లేదనీ, ఈ యుద్ధసమయంలో తమ దేశ ప్రభుత్వాల కష్టాలను వినియోగించుకొని అధికారం తమ హస్తగతం చేసికోవాలనీ ప్రజాసామాన్యానికి సోషలిష్టులు నచ్చచెప్పాలి.

శాంతి నినాదం

అభివృద్ధి నిరోధకమైన యుద్ధానికి వ్యతిరేకంగా బయల్పడే ప్రజలఅసమ్మతి, ఆగ్రహము, చైతన్యాలకు ప్రథమచిహ్నంగా ప్రజాసామాన్యంనుండి శాంతికావాలనే భావం బయలుదేరుతుంది. ఈభావాన్ని సోషలిస్టులు వినియోగించుకోవాలి. ఇందుకొరకుచేయబడే ప్రతి ప్రదర్శనంలోనూ, ప్రతి ఉద్యమంలోనూ సోషలిష్టులు పాల్గొనాలి: ప్రధానపాత్ర వహించాలి కాని ఆక్రమణలులేని శాంతి, బలహీన జాతులను అణచివేయని శాంతి, దోపిడిలేని శాంతి, భావికాలంలో మరల ప్రస్తుతప్రభుత్వాల (బూర్జువా) మధ్య యుద్ధాలకు అవకాశం లేకుండా జేసే శాంతి, విప్లవోద్యమం లేకుండా సాధ్యంకాదనే సంగతి ప్రజాసామాన్యానికి సోషలిస్టులు తెలియజేయాలి. అలా చేయకపోతే ప్రజలను మోసపుచ్చినట్లే అవుతుంది: ప్రజలను యిరుపక్షాలకు చెందిన ప్రభుత్వాల రాజకీయ మోసాలకు అప్పగించడమవుతుంది. స్థిరమైన, ప్రజాస్వామికమైన శాంతినికోరే వారంతా బూర్జువా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అంతర్యుద్ధాన్ని సమర్థించితీరాలి.

స్వయం నిర్ణయ సూత్రం.

ప్రస్తుత యుద్ధంలో వినియోగించబడుతున్న అతివ్యాప్తమైన మోసం "జాతీయ స్వాతంత్ర్య ఆదర్శాలను" రక్షించడానికే తాము యుద్ధము చేస్తున్నామని ప్రకటించుకోడం. ఇంగ్లీషు వారుబెల్జియానికి స్వాతంత్ర్యం వాగ్దానం చేస్తున్నారు: జర్మనులుపోలెండుకు స్వాతంత్ర్యం ప్రసాదించుతామంటున్నారు. సరిగా పరిశీలించితే నిజంగా ఇది సామ్రాజ్యవాద దేశాలు ప్రపంచంలోని యితర అన్నిదేశాలను యింకా ఎక్కువగా పీడించి దోచుకోడానికి చేస్తున్న యుద్ధం.

సోషలిస్టులు అన్నిరకాల జాతీయ దోపిడీ విధానాన్ని ఎదిరించి పోరాడితేగాని తమ గమ్యస్థానాన్ని చేరలేరు. అందుచే అధికారం చెలాయించుతున్న 'గొప్ప దేశాల'లోని సోషల్ డిమాక్రేటులు దోచుకోబడుతున్న జాతుల స్వయం నిర్ణయాధికారాన్ని, విడిపోడానికి సైతం సంపూర్ణ అధికారమిచ్చే రాజకీయస్వాతంత్ర్యం అణచివేయబడిన దేశాలకు యివ్వబడాలని కోరాలి. పీడితజాతుల యీ హక్కుకై సోషలిస్టులు పోరాడాలి. సామ్రాజ్యవాదదేశంలోని సోషలిస్టు తమ జాతిచే పీడించబడుతున్న జాతుల యీ హక్కును రక్షించ పూనుకొననిచో సోషలిస్టుకాడు: అతడు జాతీయ దురభిమాని మాత్రమే అవుతాడు.

ఈ హక్కును రక్షించడమంటే చిన్నచిన్న రాజ్యాలు ఏర్పడటానికి ప్రోత్సాహమివ్వడము ఎన్నటికీ కాజాలదు. ఈ హక్కు యివ్వడం ద్వారా స్వేచ్ఛ, నిర్భయం హెచ్చి ప్రపంచమంతటా విశాలమైన ప్రభుత్వాలు, సంయుక్త ప్రభుత్వాలు ఏర్పడుతాయి. అందువలన ప్రజాసామాన్యానికి వారి ఆర్థిక పరిస్థితులు వృద్ధిచెందడానికి యింకా ఎక్కువ లాభకారిగా వుంటుంది.

ఇటువైపు పీడితదేశాలలోని సోషలిస్టులు హృదయపూర్వకంగా పీడిత-పీడించే (రెండు) జాతులలోని శ్రామికులలో ఐక్యత (నిర్మాణ ఐక్యతకూడా) ఏర్పడునట్లు ప్రయత్నించాలి. ఒక జాతికీ-మరొకజాతికీ మధ్య శాసనబద్ధమైన ఎడబాటు వుందనుకోడం సంకుచితమైన అభిప్రాయమే.

సామ్రాజ్యవాద యుగంలో ప్రపంచమందలి అన్ని యితర జాతులను గొప్ప పారిశ్రామిక దేశాలుచేసే దోపిడీ తీవ్రమవుతుంది. అందుచే బలహీన (బానిస) జాతుల స్వయం నిర్ణయ హక్కును అంగీకరించకపోతే సామ్రాజ్యవాదానికి వ్యతిరేకముగా అంతర్జాతీయ సోషలిస్టు విప్లవపోరాటం జరపడం అసాధ్యమవుతుంది. "ఇతర ప్రజలను పీడించే ఏప్రజలు స్వేచ్ఛగా వుండజాలరు" అని మార్క్స్—ఎంగిల్సు అన్నారు. అటులే తనజాతి యితరజాతుల హక్కులను భంగపరచడాన్ని సహించే ఏశ్రామికుడు సోషలిస్టు కాజాలడు.

యుద్ధాలు ఎందుకు వస్తాయి?

1. ఆధుని పరిశ్రమలు సమాజాధీనంలో లేక వ్యక్తులచేతులలో ఉన్నాయి. దరిద్రబాధతో చచ్చిపోయే ప్రజలు—కావలసినంత కాదు—కొనలేనంత వస్తువులు తయారుచేస్తారు ఈ పెట్టుబడిదారులు.

2. దీనివల్ల

(a) దేశంలోని మార్కెట్లు వినియోగించ గలిగిన వాటికంటె వస్తువులు అధికమవుతాయి. అందువల్ల వస్తువులు చౌకయై లాభాలు తగ్గుతాయి.

(b) అధికంగా ఫ్యాక్టరీలు, ఇతర ఉత్పత్తి సాధనాలు అధికోత్పత్తి చేయడంవల్ల, పెట్టుబడి, అప్పులమీద లాభం తగ్గుతుంది.

ఈవిధమైన క్లిష్టదశలు పారిశ్రామిక దేశాలకు చాలాసార్లు వచ్చాయి. చివరకు 1870 లో ఉన్నతదశకు క్లిష్టస్థితి వచ్చింది.

3. ఈ క్రింది విధంగా తాత్కాలికంగా, ఆక్లిష్టస్థితిని తప్పించుకోగలిగారు,

(a) ఆయాదేశాలలోని పరిశ్రమలను కలిపి (National Systems of monopoly and Combination) టారిఫ్ అడ్డుగోడల సృష్టించి ధరల తగ్గించడం.

(b) పారిశ్రామికంగా అభివృద్ధికాని దేశాలకు ఈవస్తువులను ఎగుమతిచేసి, దేశంలో వస్తువులు ఎక్కువగాకుండా చూచుకోడం.

(c) అలాగే రోజురోజూ వృద్ధిఅవుతున్న పెట్టుబడిని పారిశ్రామికంగా వృద్ధికాని దేశాలలో పెట్టుబడిపెట్టి పరిశ్రమల స్థాపించడం.

వీటివల్ల ప్రపంచ మార్కెటులో పోటీలు హెచ్చాయి. వలసదేశాలను పలుకుబడిలో ఉంచుకోదగిన ప్రదేశాలను, బలహీన దేశాలను జయించడం సాగించారు. 1910 నాటికి, ఆఫ్రికా ఈ పెట్టుబడిదారుల తృష్ణకు గురిఅయ్యింది. ఆసియా విభజింపబడింది దక్షిణ అమెరికాను ఆక్రమించుకొన్నారు ప్రపంచంలోని అనేక దేశాల సరిహద్దులే మారిపోయాయి.

4. ఈపారిశ్రామిక దేశాలు పెంపొందడమే తగాదాలకు కారణముయింది.

(a) 'వెనుకబడ్డ, జాతులను జయించడానికి పెద్ద మిలటరీని, నౌకాదళాలను నిర్మించాలని వచ్చింది. పోటీ హెచ్చినకొలదీ, ప్రతిద్వంద్వి దేశాలనుండి రక్షణకై మరింత వృద్ధి చేయాలనివచ్చింది ఈ సైన్యాలను. 1890 నుంచి 1910 లోగా బ్రిటిషు, ఫ్రెంచి, జర్మను, అమెరికాల యుద్ధఖర్చులు వృద్ధి అయాయి.

(b) ఇంకొకరి దేశాన్ని కాజేయకుండా తమ పెత్తనాన్ని పెంపొందించుకొనే అవకాశం మరొక దేశానికి ఉన్నంతవరకు యుద్ధం లేకుండానే 'రాజకీయ చాతుర్యాల'తో గడచిపోతుంది. కాని ఈ చాతుర్యాల [illegible] తప్పనిసరిగా ఆయుధాలతో బహిరంగంగా యుద్ధం చేయాలని వచ్చింది.

5. తమ మార్కెట్లు ఇక పెంపొందడానికి అవకాశంలేదు అనే పరిస్థితి రాగానే రాజకీయ ఆర్థిక క్లిష్ట పరిస్థితు లేర్పడుతాయి.

(a) ఆయా దేశాలు, ముఖాముఖి కలబడ్డాయంటే కారణం, ఇతరదేశాల మార్కెటును హరించిఅయినా తమ మార్కెటు వృద్ధి అవుతుందనే ఆశ పూర్తిగా అంతరించడంవలననే. అందువలనే ఎన్నో నెలలుకూడా పట్టలేదు. 1914 జూన్‌లో సారజెవోవద్ద ఆర్చ్‌డ్యూక్, ఫ్రాంజ్ ఫెర్డినాండ్‌ను హత్యగావించారనే వంకతో ప్రపంచయుద్ధం ప్రారంభమయింది.

(b) పైకి కన్పడు ఈ క్లిష్టదశలే గాక లోపల ఆర్థిక, పారిశ్రామిక క్లిష్టదశకూడా సంభవించింది. సాంఘికవిప్లవం వచ్చే భయంకూడ కల్గింది పూర్వంలా పారిశ్రామిక ప్రదేశాలను పెంపొందించడం అసాధ్యమైపోయింది. ఈ సమస్యను వెంటనే పరిష్కరింపవలసివచ్చింది.

1915 వ సంవత్సరము ప్రపంచ సంగ్రామము యొక్క ప్రథమ దశను చూపించడమేగాదు. ప్రపంచ ఆర్థిక క్లిష్టస్థితినికూడా చూపింది.

6. 1914-18 ప్రపంచ యుద్ధం ఈ సమస్యను పరిష్కరించలేదు. యుద్ధంలో ఓడిపోయిన వారిని దోచుకోడంవలన పూర్వపు పోటీలను మరొకనూతనమార్గాన్ని పట్టించినయి.


ప్రపంచానికి నూతన సిద్ధాంతాలను సమర్పించిన ప్రముఖుడు ఎంగిల్సు

కామ్రేడ్ లెనిన్

[ఎంగిల్సు మరణించి 44 సంవత్సరాలైంది. అతని సిద్ధాంతాలు మాత్రం, ప్రపంచ కార్మిక వర్గానికి ఆదర్శాలుగా విశేషవ్యాప్తి చెందుతూనే వున్నాయి. 1895 ఆగస్టు 5వ తేదీని. లండను నగరంలో అతడు తనజీవితాన్ని చాలించాడు. అతనినిగురించి లెనిన్ వ్రాసినవ్యాసం ఇది.]

ప్రపంచానికి సోషలిస్టు సిద్ధాంతాన్ని ప్రసాదించిన వారిలో మార్క్సు తరువాత ఎంగిల్సునే చెప్పుకోవాలి. పరస్పర స్నేహం ఏర్పడింది మొదలు, వీరిరువురి జీవితాశయాలు ఒకటిగానే వుండిపోయాయి. ఈ ఆధునిక ఆర్థిక విధానంలో, తన హక్కుల కోసం పోరాడే కార్మిక వర్గం తప్పనిసరి అవుతుంది: మానవ సమాజాన్ని ఉద్ధరించడం మహాత్ముల భావాలమీదని చెప్పుకునే ఏ [illegible] చేతలలోనో లేదు: శ్రామిక వర్గం సాగించే సంఘటిత వర్గపోరాటం ద్వారానే మానవ సంఘం శాంతి సౌఖ్యాలను పొందకలుగుతుంది: సోషలిజం, కలలుగనే వారి భ్రాంతికాదు: ఈ ఆధునిక ఉత్పత్తి శక్తులు అభివృద్ధి పొందుతూ వస్తూంటే వచ్చే పర్యవసానం: ఇంతవరకు జరిగిన మానవ సంఘంయొక్క చరిత్రంతా, ఒక వర్గం వేరొక వర్గముమీద అధికారము చెలాయించడానికి జరిపే పోరాటాల చరిత్రే: ఈ వర్గ పోరాటం దానికి మూలకారణమైన స్వంత ఆస్తి, ఒక ప్లాను లేకుండా ఎవరి స్వార్థం కోసం వారు అవలంబించే అరాజకపు ఉత్పత్తి విధానం, రూపుమాసిపోయేవరకు సాగుతూనే వుంటుంది. ప్రతివర్గ పోరాటమూ ఒకరాజకీయ పోరాటమే. ఈ సిద్ధాంతాలను, ప్రపంచానికి మొట్టమొదట మార్క్సు ఎంగిల్సులే చూపారు.

మార్క్సుఎంగిల్సుల ఈ అభిప్రాయాలను ఇప్పుడు తనవిముక్తి కోసంపోరాడే శ్రామికవర్గమంతా తన సిద్ధాంతంగానే అంగీకరిస్తోంది. కాని ఆరోజుల్లోఅప్పటి వారికి ఇవన్నీ చాలా వింతగా కనబడేవి. అప్పుడు మేధావంతులనుకోబడే వారుకూడా ఆపోరాటాలలో బడి కొట్టుకు పోయేవారే గాని, బూర్జువా వర్గానికీ, శ్రామికవర్గానికీ వారివారి ప్రయోజనాలలో వుండే స్పర్థను గ్రహించలేకపోయారు. శ్రామికవర్గం ఒక స్వతంత్రమైన సాంఘికశక్తి అనే భావాన్నే వారు ఒప్పుకునేవారు కాదు. ఇంకా విచిత్రమైన మహాత్ములు కూడా వుండేవారు. వారు అవడానికి మంచి తెలివిగలవారే. కాని, అధికారవర్గానికి, ఇప్పుడు సమాజంలో వున్న అన్యాయాన్ని గుర్తించి నచ్చజెప్పి వారిలో హృదయపరివర్తనను గలిగించితే. సులభంగా శాంతిని. సౌఖ్యాన్ని నెలకొల్పవచ్చునని ఆశించేవారు. పోరాటం లేకుండానే సోషలిజం వస్తుందని కలలుగనేవారు పాపం! అప్పుడు శ్రామికవర్గం యొక్క క్షేమంగోరేవారంతా, సమాజానికి ఈవర్గం ఒక పుండులాంటిదని పరిశ్రమలు అభివృద్ధి చెందినకొలదీ ఈపుండుకూడా పెద్దది అవుతూ వుంటుందని, అందుచేత అవి మాని పోవాలంటే యంత్ర పరిశ్రమాభివృద్ధి కాకూడదని, అవి అరికట్టడం ఎట్లాగా అని ఆలోచించేవారు. అంటే కాల (చరిత్ర) చక్రాన్ని ఆపాలని ప్రయత్నించే వారన్నమాట! మార్క్సు, ఎంగిల్సులు ఇట్టి పిచ్చిప్రయత్నాలకు వ్యతిరేకంగా, శ్రామికవర్గాభివృద్ధిని కోరుతూ.



ఎంగిల్స్

దానినొక విప్లవశక్తిగా భావించారు. వారు శ్రామిక వర్గానికి తన శక్తిని, ప్రాముఖ్యతను తెలుసుకుని, వర్గ చైతన్యం పొందేమార్గం చూపారు. ఊహాజనిత సిద్ధాంతాలకు బదులు శాస్త్రీయసిద్ధాంతాలను ప్రవేశపెట్టారు. ఇందుకొరకే, ఎంగిల్సు జీవితాన్ని కార్మికోద్యమంలో పనిచేసేవారంతా తెలుసుకోవాలి.

ఎంగిల్సు 1820 సం॥ లో జన్మించాడు అతని జన్మస్థానం, ప్రష్యారాజ్యంలోని రైన్ రాష్ట్రంలో, బర్‌మెన్ అనే గ్రామం, తండ్రి ఒక మాన్యుఫాక్చరర్. కుటుంబ పరిస్థితులవల్ల, ఎంగిల్సు 18 వ ఏటనే (1838 లో) జిమ్నాషియమ్‌లో (హైస్కూలు) తన చదువు పూర్తికాకుండానే, బ్రెమెన్‌లో ఒక కమర్షల్ హౌసులో ఉద్యోగానికి కుదరవలసి వచ్చింది. అయినా ఈ ఉద్యోగం అతని రాజకీయ జ్ఞానాభివృద్ధికి ఆటంకము కలిగించ లేకపోయింది. జిమ్నాషియమ్‌లో (హైస్కూలు) నుండగానే ఎంగిల్సు, అధికారుల నిరంకుశ ప్రవర్తనలను అసహ్యించుకుంటూ వుండేవాడు. అదిగాక వేదాంత విజ్ఞానం అతన్ని ఇంకా ముందుకు తీసుకుపోయింది. ఆ కాలంలో జర్మనీలో హెజెల్‌యొక్క వేదాంత సిద్ధాంతాలు ఎక్కువ ప్రాముఖ్యతలో వుండేవి. ఎంగిల్సు హెజెల్‌కు శిష్యుడయాడు. హెజెల్, బెర్లిన్ యూనివర్సిటీలో ప్రొఫెసరు. ప్రభుత్వశాఖలలో వున్నాడు కనుక హెజెల్‌కు నిరంకుశమైనదైనా, ప్రష్యన్ ప్రభుత్వమంటే గుడ్డి గౌరవం ఉండేది కానిఅతని ఉపదేశాలు అప్పటిలో అభివృద్ధి దాయకములుగానే వుండేవి. హెజెల్ వేదాంతంలోని ముఖ్య సూత్రమైన, ప్రకృతిలో క్షణక్షణమూ మార్పు, అభివృద్ధి ఎప్పుడూ కలుగుతూ వుంటాయనే సిద్ధాంతం అతని శిష్యులలో ఒక చక్కని మార్పును తెచ్చింది. ఈ సిద్ధాంతమే రైటయితే, ఈ నిరంకుశ ప్రష్యన్ ప్రభుత్వంగాని రష్యన్ జార్ దుర్మార్గాలుగాని, ఇంత కాలం నిరాటంకంగా ఎందుకు సాగాలి? అత్యల్పసంఖ్యాకులైన కొద్దిమందే ఎక్కువ భాగ్యవంతులవడం, ప్రజల మీద బూర్జువా వర్గంయొక్క అధికారం చలాయించడం శాశ్వతంగా సాగవలసిందేనా? అని వారికి పెద్ద సందేహం కలిగింది.

హెజెల్ శిష్యులైన మార్క్సు ఎంగిల్సులు ప్రకృతి మార్పు ఎల్లప్పుడూ కలుగుతూ వుంటుందనే సిద్ధాంతాన్ని అంగీకరిస్తూ ప్రకృతిని భౌతికదృష్టితో పరిశీలించి హెజెల్ కంటె ముందుకు సాగిపోయారు. ప్రకృతి యొక్క, మానవుని యొక్క, మానవ సమాజం యొక్క సాంఘిక సంబంధాలయొక్క అభివృద్ధి, ఎక్కడో వుందనుకునే మనస్సు యొక్క అభివృద్ధిని బట్టి వుంటుందనే హెజెల్ సిద్ధాంతం తప్పు: ఈప్రకృతి, మానవ సమాజం, పరస్పర సంబంధాలు వీటినిబట్టే మనస్సు అభివృద్ధి చెందుతుందని మార్క్సు ఎంగిల్సులు గ్రహించారు. అదేవిధంగా, మానవులకు, తమ అవసరాలను తీర్చే వస్తువుల ఉత్పత్తిని గురించిన సంబంధాలు, ఆవస్తువుల ఉత్పత్తి విధానంలో కలుగుతూ వుండేమార్పులను బట్టి మారుతూ వుంటాయి. ఈసంబంధ బాంధవ్యాలను బట్టే సాంఘిక జీవనం, ఉద్దేశాలు కోర్కెలు, చట్టాలు వుంటాయి. ఇదే మార్క్సు ఎంగిల్సులు అప్పటి వేదాంతంలో తెచ్చిన గొప్పమార్పు.

1842 లో ఎంగిల్సు, మాంఛెస్టరు (ఇంగ్లండులో)

ఒక బ్రిటిషు పరిశ్రమలో ఉద్యోగానికి వెళ్లవలసి వచ్చింది. ఆపరిశ్రమలో ఇతని తండ్రికూడా వాటాదారు. ఇక్కడే ఎంగిల్సుకు శ్రామికులతో పరిచయం కలిగింది. ఎప్పుడూ ఫ్యాక్టరీ ఆఫీసులోనే కూర్చోకుండా కార్మికులు పనిచేసే చోటికి పోయి వారి దారిద్ర్యం, దురవస్థ కళ్లార చూస్తూ వుండేవాడు. కేవలం వారి దీనావస్థను చూసి జాలి చెందడంతోనే సంతృప్తి పడలేదు. బ్రిటిషు కార్మికుల స్థితిగతులను గురించిన గ్రంథాలు, ముఖ్యంగా ప్రభుత్వ డాక్యుమెంట్లు సంపాదించి జాగ్రత్తగా చదివేవాడు. 1845 లో "ఇంగ్లండు కార్మికుల స్థితి" అనే గ్రంథాన్ని వ్రాశాడు. ఇంతకు పూర్వం బ్రిటిషు కార్మికుల స్థితిని గురించి వ్రాయబడిన గ్రంథాలున్నాయి: గాని, ఇతనివలె, కార్మిక వర్గం కేవలం బాధపడడానికే ఏర్పడినదిగాదనీ, ఇప్పుడు కార్మిక వర్గం అనుభవిస్తూన్న, అవమానకరమయిన ఆర్థిక దుస్థితే వారి నెప్పటికయిన ముందుకు వచ్చి తమ విముక్తి కోసం పోరాడేటట్లు చేస్తుందనీ, కార్మిక వర్గపు ఈ రాజకీయ ఉద్యమమే, వారిలో తప్పనిసరిగా, సోషలిజం తప్ప తమ విముక్తికింకొక మార్గం లేదనే చైతన్యాన్ని కలిగించుతుందనీ, అంతే గాక, కార్మిక వర్గం సాగించే రాజకీయ పోరాటం (వర్గ పోరాటం)యొక్క ఆశయమైనప్పుడే సోషలిజం, ఒక శక్తిగా పరిగణింపబడుతుందనీ వ్రాసినవారులేరు. అందుచేతనే ఈతని పుస్తకం ఎక్కువ ప్రాముఖ్యత వహించింది. చాలచోట్ల బ్రిటిషు కార్మికులను గురించిన విషయాలకు ప్రమాణంగా ఈ పుస్తకాన్ని చూస్తూ వుండేవారు.

ఎంగిల్సు ఇంగ్లెండులో వున్నప్పుడే సోషలిస్టు అయాడు. మాంఛెస్టరులో, బ్రిటిషులేబరు ఉద్యమంలో పనిచేసే వారితో అతనికి పరిచయం ఏర్పడింది, ఇంగ్లీషుసోషలిస్టు ప్రచురణాలకు పుస్తకాలు వ్రాసి పెట్టేవాడు. 1844 లో జర్మనీకి తిరిగివెడుతూ పారిస్ నగరంలో ఎంగిల్సు, మార్క్సును మొదటిసారి కలుసుకున్నాడు. అంతక్కు పూర్వంకూడా మార్క్సుతో పరిచయం వుందిగాని, అది ఉత్తరప్రత్యుత్తరాలలోనే వుండేది. పారిస్‌లో నివసించడం వల్లను, ఫ్రెంచి సోషలిస్టులతో పరిచయం కలగడంవల్లను మార్క్సు కూడా సోషలిస్టు అయాడు. పారిస్‌లోనే ఈ మిత్రులిద్దరుకలసి "పవిత్రకుటుంబం" (Holy family) అనే గ్రంధాన్ని వ్రాశారు. "పవిత్ర కుటుంబం" ఒక వ్యంగ్యరచన, ఇది బౌర్ సోదరులయొక్క, వారి అనుచరులయొక్క వేదాంత సిద్ధాంతాలను ఎగతాళి చెయ్యడానికి వ్రాయబడింది. ఈ బౌర్, అతని అనుచరులు, ఎవ్వరితోను సంబంధం లేకుండా, ఏవిధమైన కార్యక్రమం లేకుండా, పైనకూర్చుని అందరిని విమర్శిస్తూవుండేవారు. ఈ 'పవిత్రకుటుంబం' ప్రకటింపబడక పూర్వం అర్థ శాస్త్రంమీద ఎంగిల్సు ఒక వ్యాసం వ్రాశాడు. అది మార్క్సు, రూజ్ కలసి ప్రకటించుచుండిన "జర్మన్—ఫ్రెంచి యాన్యువల్స్"లో ప్రకటింపబడింది. ఎంగిల్సుతో ఏర్పడిన పరిచయంవల్లనే మార్క్సు అర్థ శాస్త్రాన్ని ఎక్కువ శ్రద్ధతో చదవడానికి నిశ్చయించుకున్నాడు. అంతేకాదు, అర్థ శాస్త్రంలోనే గొప్ప మార్పును తెచ్చాడు.

ఎంగిల్సు, పారిస్, బ్రస్సెల్సు నగరాలలోని జర్మను కార్మికులలో పనిచేస్తూ, ఆ అనుభవాలతో తన శాస్త్రీయ సిద్ధాంతాలను సమన్వయం చేసుకుంటూ 1845 మొదలు 1847 వరకు అక్కడే వుండి పోయాడు.

ఈ కాలంలోనే మార్క్సు ఎంగిల్సులకు, రహస్య సంఘమైన "జర్మను కమ్యూనిస్టులీగ్" తో సంబంధ ఏర్పడింది. ఈసంఘమే వీరిని, సోషలిస్టు సిద్ధాంతాలను వ్రాయవలసినదిగా నియమించింది. అదే ప్రపంచ విఖ్యాత గ్రంథమైన "కమ్యూనిస్టు కరపత్రం" (Communist Manifesto) వ్రాయడానికి కారణం. ఇది 1848 లో ప్రకటింపబడింది. ఈ చిన్ని కరపత్రం ఎన్నో పెద్దపెద్ద గ్రంథాల విలువచేస్తుంది. ప్రపంచ కార్మికకోద్యమానికిది ప్రాణం పోస్తుంది.

1848 లో ఫ్రాన్సులో బయలుదేరిన విప్లవం, పశ్చిమ యూరోపా ఖండములో ఇతర దేశాలకుకూడా వ్యాపించి మార్క్సు ఎంగిల్సులను వారి స్వస్థానానికి వెళ్లేటట్లు చేసింది. రేనిష్ ప్రష్యాకు మరలిపోయారు. ఇక్కడ "న్యూ రేనిష్ గెజెట్" అనే పత్రికను ప్రారంభించారు. దీనిలో వీరు ప్రజల హక్కులను స్వాతంత్ర్యాన్ని ఎక్కువగా సమర్థిస్తూ వ్రాయడంవలన ప్రభుత్వం ఆ పత్రికను అణచివేసింది. మార్క్సు చాల కాలం క్రిందటనే తన దేశం విడిచిపెట్టి పోయాడని అతని పౌరసత్వం రద్దయిందని ప్రష్యానుంచి అతన్ని వెళ్లగొట్టింది ప్రభుత్వం. ఎంగిల్సు మాత్రం ప్రజల సాయుధ తిరుగుబాటులో పాల్గొని, మూడు యుద్ధాలలో పోరాడి, పోరాటాలు ఓడిపోగానే స్విజర్లండుమీదుగా లండనుకు పారిపోయాడు.

మార్క్సుకూడా అప్పుడు లండనులోనేనివసించుతూ వుండేవాడు. ఎంగిల్సు మళ్లీ మాంఛెస్టరులో గుమాస్తా ఉద్యోగం సంపాదించి,తరువాతఆకంపెనీలో వాటాదారు కూడాఅయాడు. 1870 వరకుఅక్కడేవున్నాడు. ఈమిత్రులిద్దరూ ఒక్క చోటనే లేకపోయినప్పటికీ, ఒక్క చోటనే నివసించినట్లుండేది. ప్రతి రోజూ వీరి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూనే వుండేవి. 1770 లో ఎంగిల్సుకూడా లండను నగరానికి వచ్చేశాడు. 1883 లో మార్క్సు చనిపోయేవరకు అతనితో కలసే వున్నాడు. ఈ మధ్య కాలంలోనే వీరనేక గ్రంధాలు వ్రాశారు. మార్క్సు, అర్థ శాస్త్రంమీద "కాపిటల్" (పెట్టుబడి) అనే గ్రంధాన్ని: ఎంగిల్సు, ముఖ్యంగా, "ఆంటిడ్యూహ్రింగ్" (Anti Duhring) "కుటుంబం ఎలా ఉద్భవించింది" (Origin of family) 'లడ్విగ్ ఫ్యూయర్ బాహ్' (Ludwig Feuer bach) అనే పుస్తకాలను. గృహనిర్మాణ సమస్యపైన, రష్యన్ ఆర్థికాభివృద్ధిపైన చక్కని వ్యాసాలను, రచించారు. మార్క్సు తన పుస్తకాన్ని (కాపిటల్‌ను) పూర్తి చేయకుండానే చనిపోయాడు. అతని మరణానంతరము, అతని చిత్తునోట్సును బట్టి ఎంగిల్సు ఆపుస్తకాన్ని పూర్తి చేశాడు. 1885 లో రెండవ భాగాన్ని, 1894 లో మూడవ భాగాన్ని ప్రచురించాడు. నాల్గవ భాగము ఇతడు కూడా పూర్తిచేయలేక పోయాడు. మార్క్సుయెడల ఎంగిల్సుకున్న ప్రేమాదరాలు అపరిమితం. ఒకసారి ఒక పాతస్నేహితునికి ఉత్తరం వ్రాస్తూ దానిలో "మార్క్సును నేను నా ప్రాణంగా చూచుకుంటాను" అని వ్రాశాడు. మార్క్సు చనిపోయిన తరువాత కూడా అతని యెడల అత్యంత గౌరవాన్ని ప్రదర్శించేవాడు.

1848-49 విప్లవానంతరం, ప్రవాసంలో వున్న మార్క్సు ఎంగిల్సులు కేవలం పుస్తకాలతోనే కాలం గడపలేదు. 1864 లో మార్క్సు ప్రథమ అంతర్జాతీయ కార్మికవర్గ సంఘాన్ని స్థాపించాడు. దీని ఆశయం, వివిధదేశాలలోని కార్మికుల్ని ఐక్యపరచడం, దీనిని నడపడంలో మార్క్సుతోపాటు ఎంగిల్సుకూడా ఎక్కువ శ్రద్ధవహించాడు. ఈ కృషిఫలితంగా వివిధ దేశాల కార్మికోద్యమాలు ఎక్కువ అభివృద్ధిచెందాయి. మార్క్సు మరణానంతరము ఎంగిల్సు ఒక్కడే యూరపియన్ సోషలిస్టులకు సలహాదారుడుగా పని చేస్తూ వచ్చాడు. ఇతని సలహాలు ఒక ఇంగ్లండు, జర్మను సోషలిస్టులే కాకుండా, స్పెయిన్, రుమేనియా రష్యా మొదలైన దేశాలలోని వారుకూడా గౌరవించి ఆచరించేవారు.

ఎంగిల్సు పోరాటంలో వెనుకంజవేయని వీరుడు, మేటిమేధావి. హృదయం అతిసున్నితం. ఈతని మరణము వలన ప్రపంచ కార్మికవర్గం ఒక ప్రియ బాంధవుని గోల్పోయింది.

గత ప్రపంచ మహాయుద్ధం

ప్రారంభం: 1914 ఆగస్టు 1
సమాప్తి: 1918 నవంబరు 11
యుద్ధము జరిగినకాలము: 4 ఏండ్ల 3 నెలల 11 రోజులు

★ ★ ★

అమెరికా యుద్ధములో పాల్గొన్నది: 1917 ఏప్రిల్ 6

★ ★ ★

ఏయే దేశాలు ఏ పక్షము వహించాయి.

1. జర్మనీ, ఆస్ట్రియా—హంగేరీ, టర్కీ, బల్గేరియా.
2. అమెరికా బ్రిటన్, [:కెనడా, :ఇండియా, :ఆస్ట్రేలియా, :న్యూజీలాండ్, :దక్షిణాఫ్రికా] ఫ్రాంసు, రష్యా (జారిస్ట్), బెల్జియం, సెర్బియా, మాంటెనిగ్రో, జపాను, ఇటలీ, రుమేనియా, పోర్చుగల్, గ్రీసు.

★ ★ ★

చనిపోయినది.

1 కోటి 30 లక్షల మంది.

ధనవ్యయం.

1,30,000 కోట్ల రూపాయలు, అంటే సుమారు గంటకు 3 కోట్ల రూపాయలు!

నౌకలు.

15 000,000 టన్నుల నౌకలు నాశనమయాయి.

★ ★ ★

శాంతి

పారిస్ శాంతిమహాసభ ప్రారంభం: 1919 జనవరి 18
జర్మను శాంతిసంధికి దస్కతు చేసినది: 1919 జూన్ 28
ఆస్ట్రియా శాంతిసంధికి దస్కతు చేసినది: 1919 సెప్టెంబరు 10
బల్గేరియా శాంతి సంధికి దస్కతుచేసినది: 1919 నవంబరు 27
హంగేరియా శాంతి సంధికి దస్కతు చేసినది: 1920 జూన్ 4
టర్కీ శాంతి సంధికి దస్కతు చేసినది: 1920 ఆగస్టు 9

★ ★ ★

శాంతి ఒడంబడికలు

రష్యాతో: బ్రెస్ట్‌లిటోవ్‌స్క్ సంధి: 1918 మార్చి 3
జర్మనీతో: వర్సైల్సు సంధి: 1919 జూన్ 28
ఆస్ట్రియాతో: సెంటు జర్మైన్ సంధి: 1919 సెప్టెంబర్ 10
బల్గేరియాతో: న్యూయిల్లీ సంధి: 1919 నవంబర్ 27
హంగేరితో: గ్రాండ్ ట్రినాన్ సంధి: 1920 జూన్ 4
టర్కీతో: సెవ్రెస్ సంధి: 1920 ఆగస్టు 10

ఛాంబర్లేను చైనాకు ద్రోహం తలపెట్టాడు

బ్రిటన్ లొంగుబాటు — అమెరికా - జపాను వర్తక సంధి రద్దు — సోవియట్ రష్యా, జపానుఘర్షణ

టిరాల్ సమస్య — సోవియట రష్యాతో సంప్రదింపులు

ప్రాచ్యదేశపరిస్థితుల గురించి వివి నవశక్తి పాఠకులు మూడువారాలైనది. ఈ మూడు వారాలలోని విశేషాలను ఇప్పట సింహావలోకనం చేద్దాం.

బ్రిటన్ : జపాను

బ్రిటిషువారిని సిగ్గులాటివేయుటంలో ప్రారంభమయిన జపాను మిండిగాలు లిక్సిదేసు. ఒక ప్రక్క ఆంగ్లో-జపాను సంభాషణలకు అంగీకరించి. మరొక ప్రక్క బ్రిటిషు వ్యతిరేకసభలు; ప్రదర్శనాలు. తీర్మానాలు సాగించారు ఈ సభలు. ప్రదర్శనాలు పట్టి బ్రిటిషు వ్యతిరేక తీర్మానాలలో. బ్రిటిషు వస్తువుల బహిష్కార నిశ్చయాలలో ఆగిపోలేదు. విదేశ రాయబారుల కార్యాలయాలపైన రాళ్ళు విసురు వేయడం. తుపాకులతో కాల్చడం. బాంబులు వేయడంతో అంతమయింది. అనేక సభలలో ఈ క్రింది తీర్మానం ప్యాసయింది.

"బ్రిటిషు సామ్రాజ్యాన్ని చంగ్-కై-షేక్ గంపున ఉంచే దేశాలను నమ్ముకున్న-బ్రిటిషు సామ్రాజ్యాన్ని — నాశనంచేయనిదే చైనాలో జపాను జరుపుతున్న పవిత్ర యుద్ధపు ఆశయం ఫలించదు....

ఆసియాలో 'నూతనవిధానం'సృష్టించాలంటే బ్రిటిషు సామ్రాజ్యాన్ని నాశనంచేయాలి."

ఇలా తీర్మానాలేగాదు. సినానులో చైనా వర్తకులు బ్రిటిషు వస్తువులకు కొనరాదనీ. కొంటే శిక్షింపబడతారని బెదిరించారు.

ఆంగ్లో-జపాను సంభాషణలు ప్రారంభించక పూర్వం, చైనా ద్రోహి వాంగ్ను. జపాను 'కీలుబొమ్మ ప్రభువు'గా చేయాలని తలచుచున్నట్లు తెలిసింది. వాంగ్ కూడా తాను 'బాధ్యత



ఛాంబర్లేను

వహించడానికి సిద్ధంగా ఉన్నానని' వ్రాశాడొక పత్రికలో. ఆంగ్లో-జపాను సంభాషణలలో. ఇతని ఆధిపత్యంక్రింద ప్రభుత్వం ఏర్పడితే దాన్ని గుర్తించడాన్ని గురించి చర్చలు వస్తాయనికూడా తెలిసింది. జపానుకు బ్రిటను లొంగే సూచనలు ముందే కన్పించాయి. ఛాంబర్లేను 18 వ తేదీన ఇలా అన్నాడు. "బహుశా జపానుకోరేది. చైనా 'జపాను యుద్ధములో జపాను కష్టాలు. జపానుపక్ష వాదనలు వినడానికి ప్రయత్నించమని కాబోలు." ఈ జపాను కష్టాలేమిటో ఛాంబర్లేనుకు తెలుసు. ఆ కష్టాలను 24 వ తేదీ ప్రకటనలో వెల్లడించేసాడు. చైనాలో జపాను దురాక్రమణకు సహాయం చేస్తామనే ధోరణిలో ఇలా మాట్లాడాడు.

"చైనాలోని పరిస్థితులు ప్రభుత్వానికితెలుసు. ఇరుపక్షాలు తీవ్రంగా యుద్ధం సాగిస్తున్నాయి. ఇలాంటి సమయంలో, తాను జయించిన ప్రదేశాలలో శాంతి భద్రతల కాపాడుకోడానికి, తమ భద్రతకు, జపానుకు కొన్ని అవసరాలున్నాయి. తమ శత్రువులకు లాభించేటటువంటి గాని, తమనాడికి అడ్డుగలిగేటటువంటిగాని చర్యలను జపాను అరికట్టాలి

పైన తెలుపబడిన జపాను అవసరాలకు విఘాతం కలిగించాలనే ఉద్దేశ్యం బ్రిటిషు ప్రభుత్వానికి లేదు. చైనాలో బ్రిటిషు ప్రభుత్వవైఖరి ఇదియేనని మరొకసారి దృఢంగా చెప్పాలి. కాబట్టి చైనాలోని బ్రిటిషు అధికారులకు, బ్రిటిషు ప్రజలకు. జపాను వ్యతిరేక చర్యలకు గడంగివలదని హెచ్చరిస్తున్నాను." ఇదీ ఆ బ్రిటన్ జపానుల సంధి ఫలితం.

బ్రిటన్ లొంగిపోయిందని, జర్మన్ పత్రికలు వ్రాశాయి. జపాను తమకు విజయం లభించందని పొగుడుకుంటున్నది. షాంఘైలో బ్రిటిషు ఛాంబరు ఆఫ్ కామర్సుకూడ "చైనాలోని బ్రిటిషు హక్కులకు స్వత్వాలకు, వాగ్దానాలకు గొప్ప ద్రోహం చేయడం" అని అన్నది. ఇక సహజంగా చైనా పత్రికలు ఆగ్రహావేశాలు వెల్లడించడంలో ఆశ్చర్యము లేదు. ఈవైఖరికి కారణం ఏమిటి?

యూరపులో సంతృప్తి విధానం సాగిస్తున్న ఛాంబర్లేను ఇక్కడకూడా సాగించాడు. ఈవిధముగా లొంగడంవలన తాత్కాలికంగా కొంత నష్టం జరిగేమాట నిజమే. కాని స్పెయిన్లో ఫ్రాంకోకు అప్పులు ఈయవచ్చుననే ఉద్దేశ్యముతో, త్వరత్వరగా స్పెయిన్ను నష్టపట ముందుపేగాక. బ్రిటిషు నౌకలెన్నిటినో ముంచివేసినా ఊరుకున్నాడు. ఇప్పుడు జపానును సహాయంలోకూడ అంతరార్థం ఇదే. ఛాంబర్లేను అంతర్వాణి అనదగిన టైమ్సుపత్రిక ఏమి వ్రాస్తున్నదో చూడండి.

"బ్రిటన్ ఎప్పుడూ ప్రాచ్యప్రదేశంలో రెండు దేశాలతోను (చైనా, జపాను) సఖ్యత కోరుతున్నది....

బ్రిటన్ ఇప్పుడు కష్టపరంపరల మధ్య రక్షించేది తననుమాత్రమేగాదు యూరోపియన్ అమెరికన్ దేశాల హక్కులన్ని రక్షించుచుంది. ఈదేశాలన్నీ జపానుతో కలిసి (చైనా ప్రజల సమ్మతితోనే లెండి) చైనా వస్తుకాభివృద్ధి (రిసోర్సెస్)ని పెంపొందించకొన దలచినయి.

ఫ్రెంచి. అమెరికన్ పెట్టుబడిదారులను బుజ్జగించడానికే ఇలా అన్నది. యుద్ధం చాలా కాలం కొనసాగితే ఇరుపక్షాలవారు మనవద్దకు అప్పులకు వస్తారు. అప్పుడు పెట్టుబడిపెట్టి లాభాలు తీద్దాం. ఇపుడీ లొంగుబాటుకు ఆగ్రహం చెందవద్దని అమెరికాను చెప్పడమే ఈ వాక్యంయొక్క తాత్పర్యం.

ఇంతేగాదు. 'హిస్ మాష్టర్సు వాయిస్' అయిన మన దేశపు 'టైమ్సు ఆఫ్ ఇండియా' పత్రికకూడా ఇలా వ్రాస్తున్నది.


"కొందరివాదన బ్రిటన్, అమెరికాలు జపానుతో వర్తకం మానివేస్తే, జపానుకు ఇనుము ఉక్కు. మెషనరీ మొదలైనవి కొనలేదు, అప్పుడు కొన్ని నెలలలో చైనా నుండి జపానును తరిమివేయవచ్చుగదా' అని అంటారు.

అది అంత మలభమైన పనికాదు ....బ్రిటన్కు కూడా గొప్ప అపాయంఉంది తన కష్టాల నుండి తప్పించుకోలేక జపాను బ్రిటనుపై యుద్ధం ప్రకటించవచ్చు బ్రిటన్ ఆసియాలో యుద్ధంలో తగుల్కొంటే. యూరప్లో, ఇటలీ. జర్మనీలు చెలరేగుతాయి."

ఒకానొకప్పుడు జిల్లియకస్ (ప్రఖ్యాత జర్నలిస్టు. పూర్వం జినీవా సెక్రటేరియట్ మెంబరు) బ్రిటన్ వైఖరినిగురించి ఇలా అన్నాడు. "ప్రాచ్య దేశంలో క్లిష్ట పరిస్థితులున్నాయి కాబట్టి డాంజిగ్ పై యుద్ధం వస్తే: డాంజిగ్లో క్లిష్ట పరిస్థితులున్నాయి కాబట్టి ప్రాచ్యదేశంలో యుద్ధంవస్తే" "టైమ్సు ఆఫ్ ఇండియా పత్రికవాదమూ ఇదే. అసలు విషయం ఇదికాదు. జపాను ఓడిపోతే యుద్ధం కాదు వచ్చేది. విప్లవమే రావచ్చు. జపానులో విప్లవం వస్తే ఇండియా సరిహద్దులలో 3 విప్లవదేశాలుంటాయి. (1) సోవియటు జపాను. (2) చైనా, (3) సోవియటు రష్యా. దానికంటే ఫేసిస్టు జపాను జయించడమే ఛాంబర్లేనుకిష్టం. అయితే సాధ్యమైనంతవరకు తమకు ఆర్థికంగా దెబ్బ తగలకుండాలి అందుకనే తమ ప్రదేశాలలోని చైనా దేశభక్తులను పట్టి ఈయడానికి అంగీకరించినా, జపానుకోరిన ఆర్థిక విధానంలో సహకారం చేయడానికి పేచీలు పెడుతున్నాడు. ఏమైనా జపాను కొద్దికొద్దిగా అవకాశాలిస్తే పరువుకుంటుందని బ్రిటన్ తలపడం భ్రమ మంచూరియా ఆక్రమణలో జపాను ఆగిందా జపాను సామ్రాజ్యానికి మార్కెట్టు క్రింద యూరప్ చైనాను ఉపయోగించుకోవాలని జపానుకాంక్ష. ఇంతేగాదు. చైనా-జపాను యుద్ధంవల్ల, తాము అప్పులు పెట్టి పోషించుకోవాలనుకోవడంకూడా పొరపాటే. సోవియటు రష్యా, అమెరికాలున్నాయి. అదిగాక చైనా అపజయం పొందడం అనేది వట్టిది.

అమెరికా : జపాను

ఫేసిస్టు దీపేటర్లకు లొంగుతున్న బ్రిటన్ వైఖరిని అమెరికా ఎప్పుడూ కనిపెట్టేయుంది.



రూజ్వెల్టు

మాటిమాటికీ ప్రకటనలు చేయడమేకాదు. ఈసారి ఆచరణలోపెట్టి సూచించింది జపానులోఉన్న వర్తక. నౌకాసంధిని రద్దుచేసుకొంటున్నది ఈసంధి 1911 లో చేసికోబడింది. ఏపక్షంవారైనా ఈ సంధిని వదులుకోవాలంటే 6 నెలల నోటీసివ్వాలి. అందుకని ఈ ప్రకటన 1940 జనవరి 26 వ తేదీవరకు అమలుకోకిరాదు. ఇది జపానుకు పెద్దదెబ్బ అని వేరే చెప్పనవసరం లేదు. 'తటస్థ చట్టాన్ని' కూడా వెల్లు మార్పించలేక పోవడంవల్ల. ఫేసిస్టులకు మంచి అవకాశం దొరకింది. శాంతికాముకులకు కొంత దెబ్బతగిలింది. ఈ అవకాశాన్నిచూచే జపాను బ్రిటన్పై అత్యాచారాలను నిరాఘాటముగా సాగించింది. జపానుకు మొదటినుంచీ అమెరికా అంటే భయంగానే ఉంది. టీన్సిన్ ఉదంతం జరిగాక అప్పటి అమెరికాకోరక పోలేదు. టీన్సిన్ తగాదా కేంద్రంగా తీసుకొంటే నంలోకూడ అర్థమిదే. ఇక్కడ అమెరికా



అంత పెట్టుబడిలేదు. కులాంగ్సును బ్లాకేడ్ చేసినా అక్కడ అమెరికాతో తగవు పెట్టవలసి వస్తుందని జపాను అల్లప్లు చేయలేదు. అమెరికా హక్కులు ఎక్కువగా ఉన్నది. షాంగేలోని ఇంటర్నేషనల్ సెటిల్మెంటులో. అందుచేతనే దానిపై చేయి వేయడానికి జపాను భయపడుతుంది.


అయినా జపాను అంటే అమెరికాలో తీవ్ర వ్యతిరేకాభిప్రాయం లేకపోలేదు. జపానుకు ఆయుధాలకు పనికివచ్చే సామగ్రిని అమ్మవలదని 100 కి 72మంది. జపానువస్తువుల బహిష్కరించాలని 100కి 66 గురు అమెరికనులంటున్నారు.

ఇంతేగాదు. జపాను దురంతాలు చేయకపోయినా వర్తకానికి నష్టం కల్గింది. 1937 లో టీన్సిన్ నుండి అమెరికాకు అయిన ఎగుమతులలో 3 వ వంతుకూడ 1938 లో లేదు. జపానుకు ఇదేసమయంలో టీన్సిన్నుండి ఎగుమతులు 3 రెట్లు హెచ్చినయి.

కాబట్టి ఈ 6 నెలల్లో జపాను. అమెరికాకు వర్తకంలో తగినభాగం ఈయకపోతే తన సహాయము మానివేస్తుంది. జపానుకొనే ఆయుధసామగ్రిలో ఎక్కువ అమెరికా అమ్ముతున్నదంటే ఆశ్చర్యంలేదు. పెట్టుబడిదారీ విధానమే అలాంటిది. తమపైకి ఎదురుతన్నే ఆయుధాలనుకూడా అమ్మవలసి వస్తుంది లాభాల కోసం. మాంచెష్టర్ గార్డియన్ పత్రికలో హెచ్. జె. టి. పర్లే ఇలావ్రాశాడు. జపానుకు కావలసిన ఆయుధసామగ్రిని "ప్రజాస్వామ్య" దేశాలనబడేవే 100 కి 86 చొప్పున అమ్ముతున్నాయి.

అమెరికా నూటికి 56 పాళ్లు
బ్రిటన్ నూటికి 20$\frac{1}{2}$ పైగా
నెదర్లాండ్స్, డచ్, ఈస్టిండీస్ 8$\frac{1}{2}$
సోవియటు రష్యా 0

జనవరికి వాయిదాఉన్నా ఈలోగాతటస్థ చట్టం అమలుపరచి ఆయుధాలమ్మడం ఆపివేయవచ్చు దీనివల్ల చైనాకుకూడా కొంత తాత్కాలిక నష్టం ఉంది. ఆయుధాలుతక్కువ అవుతాయి. బ్రిటన్ చేస్తున్న ద్రోహాన్ని గుర్తించి, ఈ ఆపద గుర్తించి. సోవియటు రష్యా 450,000,000



రూపాయలు అప్పు నిస్తున్నది. (ఈ వార్త ఇంకా రూఢీకాలేదు. అయినా తప్పక సహాయం చేస్తుంది.)

అమెరికా ఈ వైఖరివలన, జర్మనీ అవకాశము తీసుకొంటున్నది. జపాను సిల్కును. బట్టలను కొనగల శక్తి ఇటలీ జర్మనీలకులేదు. ఆర్థికంగా కూడా సహాయం చేయలేదు. కాని జర్మనీ జపానులు ఒక వర్తకపు ఒడంబడిక గావించుకొన్నాయి జపానునుండి. చేపలు ఇతర వ్యవసాయపదార్థాలు తీసుకొంటుందట: 800 లక్షల మార్కుల జర్మనీ సామగ్రిని జపాను దిగుమతి చేసికొంటుందట కాని ఇది అమెరికా కొట్టినదెబ్బను పూర్తిచేయ లేదు.

సోవియటురష్యాపై దెబ్బకొట్టడానికి బ్రిటను జపానుకు లొంగింది. కాని ఇంకా జపాను కోరే కరెన్సీ సమస్య పరిష్కారంకాలేదు. షాంగేలో అల్లర్లు సాగుతూనే ఉన్నాయి. బ్రిటిషువారిని కొందని అరెస్టుచేసి తర్వాత విడిచిపెట్టారు. ఉత్తర కియాంగ్సు రోడ్డులో అడ్డుగోడల (బ్యారికేడ్సు)ను కట్టుచున్నందుకు జపానుకు బ్రిటను అసమ్మతి తెలియజేస్తుంది. మరొకచోట లీయ్యాన్నూనుండి బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శనాలవలన 16 గురు మతగురువులు పారిపోయారు.

జపాను బ్రిటన్ను కోరినది ఇది. జపాను ఫెడరల్ రిజర్వుబాంకు కరెన్సీని బ్రిటను గుర్తించాలి. చైనా బ్యాంకులలోని ధనాన్ని (టీన్సిన్లో బ్రిటిష్ కన్సెషన్లోఉన్న) జపానుకు అప్పజెప్పాలి. ఇంకా ఏమి తేలలేదు. జపానుకోరిన చైనావారిని అప్పగించుటలో మాత్రం బ్రిటన్ వెనుదీయదు. ఛాంబర్లేను ద్రోహం జపానును ఉత్సాహపరుస్తున్నది. ఔటర్ మంగోలియా సరిహద్దులవద్ద తగాదాను ఇంకా జపాను జరుపుతూనేఉంది

రష్యా—జపాను

మంగోల్ సోవియటు ప్రభుత్వ కార్యాలయం జూలై 12 వ తేదీన బూయిర్నర్ సరస్సువద్ద జరిగిన యుద్ధాన్ని గురించి ఇలా ప్రకటించింది. "100 మంది జపానువారు చనిపోయారు", 21 వ తేదీన జరిగిన విమాన యుద్ధాన్ని గురించి తెల్పుతూ "120 జపాను విమానాలు, 100 మంగోల్ సోవియటు విమానాలు పోరాడినయి. 14 జపానువి. 3 మంగోల్ సోవియటువి కూలిపోయినవి. యుద్ధం మంగోలులో జరిగింది."

ఉత్తర సకాలిన్లో జపాను కన్సెషన్ (ప్రదేశం) ఉంది. అచ్చట తమనూనె. బొగ్గు హక్కులను ఉల్లంఘించుతున్నదని సోవియటు రష్యాకు అసమ్మతిని తెలియజేశారు. కాని ఈ అసమ్మతిని సోవియటు రష్యా అంగీకరించలేదు. సోవియటు 'లా'ను ఉల్లంఘించడమే గాకుండా పన్నులుకూడా సరిగా కట్టడం లేదని సోవియటు రష్యా తెల్పింది. గట్టిగా ఒక హెచ్చరిక ఈక్రింది విధంగా ఇచ్చింది.

"సోవియటు రష్యా, తన సూత్రాలకు బద్ధురాలైఉంటుంది. జపాను సోవియటు సరిహద్దులలో, సంధిసూత్రాలను, 'లా'ను కూడ. తప్పకుండా అమలు పరచాలని హెచ్చరిస్తుంది "

సోవియటు నావెల్ కమిస్సార్ ఒకచోట ఉపన్యసిస్తూ జపానును గట్టిగా హెచ్చరించాడు. "కొంతమంది నిద్రపట్టని మా పొరుగువారికి ముఖ్యంగా ప్రాచ్య దేశంవారికి (జపానుకు) మా సాయుధ సైన్యాలు పాఠం నేర్పాలి. మా సరిహద్దులు దాట శక్యము కానివని, ఎవరినీ ఉల్లంఘించనీయమనీ వారు తెలుసుకొనేముందు ఒక పాఠం నేర్చుకోవాలి.

మంగోలియన్ సోవియటు మరొక ప్రకటన గావించింది. ఖాల్కాను నది ఒడ్డున మంగోల్ సైనికులను. మంచుకో సైనికులు, జపాను సైనికులు ఎన్నిసార్లు ఎదిరించినా వెనుదగ్గలేదు. జూలై 23 వ తేదిన జరిగిన విమానయుద్ధములో జపాను 19 విమానాలను, మంగోల్ సోవియటు 5 విమానాలను పోగొట్టుకొన్నవి 24 వ తేదిన 36 జపాను విమానాలు, 9 సోవియటు విమానాలు కూలినవి. 25 వ తేదిన 25 జపాను విమానాలు, 6 మంగోల్ విమానాలు కూలినవి."

డాంజిగు సమస్య

ప్రాచ్య దేశాల నుండి ఒక్కసారి మధ్య యూరపుకు దృష్టి మర్లిద్దాం. డాంజిగ్లో పైకి ఏమీ కన్పించక లోపల బాగా రాజుతూనేఉంది. పోలండు, అల్సాస్-లోరైన్, స్విజర్లండు హద్దులలో 100,000 సైన్యాన్ని పంపారు. అగస్టు నెలాఖరులోగా డాంజిగ్లో పెద్ద మిలిటరీ ప్రదర్శనం చేస్తారని, ఈస్టు ప్రష్యన్ సైనికాధికారుల క్రిందకు డాంజిగ్లోని వివిధ డిఫెన్సు సైన్యాలు వస్తాయని వార్త.

సెలవుమీద నున్న హిట్లర్ హఠాత్తుగా రిబ్బన్ట్రాప్ను కలసికొని సంభాషించాడు. వీరిద్దరూ సార్లోని కోటలను పరీక్షించారు. సెప్టెంబరులో జరిగే నాజీపార్టీవార్షికోత్సవంనాటికి డాంజిగ్ను శాంతియుతంగా మ్రింగాలని చూస్తున్నాడు హిట్లర్. ప్రఖ్యాత ఫ్రెంచి జర్నలిస్టు మదాం'టాబూ' హిట్లరు ప్లానులను ఇలా వివరించింది.

1. డాంజిగ్లోని నాజీ సెనేట్ పోలండు సరిహద్దులలోని భాగాలను నెమ్మదినెమ్మదిగా ఆక్రమించుకొంటుంది.

2. ఈలోగా నాజీ ఏజంట్లు తిరుగుబాటు తీసుకురావడం.

హైకమీషనర్ బర్క్హార్డు ఇలాఅన్నాడు. "భవిష్యత్తు సరిగ్గా ఇలా జరుగుతుందని చెప్పలేను. కాని డాంజిగ్పై తగాదా వస్తుందని బాధ్యతగలవాడెవడూ అనడు." ఇంతేగాక, డాంజిగ్ సమస్యపై జర్మనీ పోలండులను స్వయంగా మాట్లాడుకొనేందుకు బ్రిటన్లోని ఛాంబర్లేను మరల అవకాశం కల్గించుతుందని తెలుస్తుంది. బ్రిటన్ ఇస్తానన్న అప్పుకూడా తగ్గించింది. 80 లక్షల పౌనుల మాత్రమే పోలండుకు అప్పు ఇస్తున్నది. కనీసం 2 కోట్ల పౌనులయినా ఇస్తారని పోలండు ఆశించింది. ఇటు ఒకప్రక్క బ్రిటను ద్రోహానికి తయారు చేస్తున్నది. మరొకప్రక్క నాజీ ఏజంట్లు ఫ్రాన్సులో పని చేస్తున్నారు.

ఫ్రాన్సులో ఫాసిస్టు పద్ధతులు

ఈమధ్యనే, ఫ్రాన్సులో ఇద్దరు ఏజంట్లను. ఇద్దరు నాజీలను అరెస్టుచేశారు. 1934 లో ఫ్రాన్సులో ఫేసిస్టు కుట్రను కార్మికుల సంయుక్త బలంవల్ల నాశనంచేశారు. కాని ఇపుడు అధికారులలో కుట్రదారులున్నారు. ఈఅరెస్టులలో, విదేశమంత్రి బోనెటుకు మరికొంతమంది మితవాద పత్రికాధిపతులకు సంబంధం ఉన్నదని తెలిసింది. నానాటికి ఫ్రెంచి ప్రభుత్వం



దలదీర్

ఫాసిస్టు పద్ధతులను అవలంబించుతున్నదంటే. సంతృప్తి పరచే విధానం ప్రోత్సహించుతున్నదంటే ఎందుకో మనకిపుడు అర్థమవుతున్నది. ఈ ఫేసిస్టు విద్రోహాన్ని బయటపెట్టినందుకు, "విద్రోహవార్తలను బయటపెట్టడాన్ని నిషేధించే" చట్టం క్రింద కమ్యూనిస్టు పత్రికా మేనేజర్ అయిన 'యూనియన్ సాంపైక్సు'ను అరెస్టుచేశారు. ప్రజాందోళన వలన ఇతనిని విడుదల చేశారు. ప్రభుత్వం కొన్ని క్రొత్త డిక్రీలను తీసుకవస్తున్నది.

1. 1940 లో జరగవలసిన ఎన్నికలు రెండేళ్ళవరకు వాయిదావేయుట,

2. రేడియోస్టేషనులన్ని ప్రధాని చేతిక్రింద నుండుట

3. బ్రహ్మచారులకు, రెండేండ్ల క్రిందట వివాహం జరిగినా పిల్లలు పుట్టని దంపతులకు, విధవలకు, భార్యలు లేనివారికి పన్నులువిధించి పుట్టుకను ప్రోత్సహించడం. గర్భస్రావం. బర్త్ కంట్రోలు ప్రచారంచేసే ఫిల్ములను నిషేధించారు. అంటే యుద్ధంలో చావడానికి మనుష్యులవసరం అని తెలుస్తుంది. ఇపుడు యుద్ధములో మనుష్యులు చనిపోతే తర్వాత, గత మహా యుద్ధానంతరం జర్మనీలోవలె పురుషులు తగ్గిపోతారని భయం.

(4) ఎవరైనా చనిపోతే తప్ప ఎన్నికలు జరగవు. వ్యక్తిగతంగా గాని, గుంపులగాగాని ఏ సభ్యులు రాజీనామా ఈయడానికి ఈ డిక్రీ అడ్డుపడుతుంది.

ఈ డిక్రీలన్నీ ఫ్రాంసును దాదాపు ఫాసిస్టు దేశంగా మార్చుతున్నాయి. ఫాసిస్టుకుట్రలను బయటపెట్టడమే నేరమంటే ఇంక ఫ్రాంసుగతి ఏమిటో చూడింది. 1934 లో కార్మికుల ఐక్య ప్రదర్శనంవల్ల, పాప్యులర్ ఫ్రంటువల్ల ఫేసిస్టుల కుట్రలు ఫలించలేదు. కాని వారు పని చేయడం మానలేదు. ఒకప్రక్క దేశం ఆపదలో ఉన్నదని చెబుతూ, మరొకప్రక్క పౌరస్వత్వపుహక్కులను, కార్మికుల హక్కులను దలదీరు ప్రభుత్వం నాశనం చేసింది. దలదీరు ప్రభుత్వంవచ్చి 15 నెలలయింది. ఈ 15 నెలలలోనూ, 3 సార్లే పార్లమెంటుకూడింది. ప్రతిసారి దలదీరుకు ప్రత్యేకాధికారం ఇవ్వబడినాయి 1938 జూన్ — సెప్టెంబరు మాసాల మధ్య-అంటే జక్ ఉపద్రవం వచ్చినప్పుడు పార్లమెంటు సమావేశం కాలేదు. తర్వాత అక్టోబరులో విశ్వాసం ప్రకటింపించుకోడానికి మాత్రం కలిసింది. ఇప్పుడీ డిక్రీలు. 'ఫామిలీ కోడ్'లు ఫ్రాంసును ఫాసిస్టుదేశంగా మారుస్తున్నాయంటే ఆశ్చర్యంలేదు. ప్రజాస్వామ్యానికి ఫ్రెంచి శ్రామికవిప్లవానికిపుట్టినిల్లయిన శ్రామిక వర్గం, ద్రోహులను — ఫేసిస్టు మిత్రులను ప్రభుత్వాన్నుండి కూల్చితే తప్ప ఫ్రాంసుకూ-తద్వారా ప్రజాస్వామ్యాలకు-ప్రపంచానికీ ముక్తి లేదు.

స్పెయిన్లో కల్లోలం

ఇటలీ విదేశాంగ మంత్రి కౌంటుసియానో స్పెయిన్ వెళ్లాడు. జనరల్ఫ్రాంకో గొప్ప స్వాగతం ఇచ్చాడు. ఆనాటినుండి గృహచ్ఛిద్రం బయలుదేరింది. బ్రిటన్ ఫ్రాంసులవలలో బడకుండా తమ కంటిపెట్టుక కూర్చోవాలని ఇటలీ జర్మనీల ప్రయత్నాలు. ఫ్రాంకోకూడ సెప్టెంబరులో ఇటలీని సందర్శించడానికి నిశ్చయింపబడినది. సియానో మాడ్రిడ్ను సందర్శించడంవలన కల్గిన ఫలితంఏమిటి? ఇటాలియన్ పత్రికలు. "ఇటలీ స్పెయిన్ల ఐక్యత మరింత

(మిగతా 21 వ పేజీలో)

సోవియటు రష్యా ప్రపంచశాంతికై పోరాడుతుంది!

1922 లో జినోవాలో జరిగిన అయుధ నిస్సత్త్వ మహాసభలో, సోవియట్ ప్రతినిధియైన చిచెరిన్ అన్ని దేశాలూ కూడా అయుధవిసర్జన చేయాలని సూచించాడు

"యుద్ధకారకము ప్రపంచాన్ని ఆవరించి యున్నంతకాలమూ, ప్రపంచ ఆర్థికస్థితిని చక్క బెట్టాలని చేసే ప్రయత్నాలన్నీ వ్యర్థమే అవుతాయి.......అన్ని దేశాలూ అయుధాలను విసర్జించి, తమ తమ మిలిటరీవాదాన్ని తగ్గించుకునే సూచనలను సోవియట్ యూనియన్ చేస్తుంది" అని అతను చెప్పాడు.

ఈ సూచన ఫ్రాంసుకు చాలా ఆగ్రహం కలిగించింది. చివరకు సోవియట్ సూచనను కాన్ఫరెన్సులో ప్రవేశపెట్టనివ్వలేదు.

అయుధవిసర్జన

1922 డిసెంబరునెలలో సోవియట్ యూనియన్, ఒక అయుధవిసర్జన మహాసభను ఏర్పాటు చేసింది. దీనికి పోలెండ్, ఫిన్‌లండ్, లట్వియా, ఇస్తోనియా దేశాలు ఆహ్వానింపబడ్డాయి. దీనిలో సోవియట్ యూనియన్ ఒక స్పష్టమైన, ఆచరణయోగ్యమైన సూచనచేసింది. అయాదేశాలు తమ బలాన్నిబట్టి ప్రపోర్షనల్‌గా అయుధాలను తగ్గించుకోవాలని ఆ సూచన. చివరికి ఆదేశాలుకూడా దానికి ఒప్పుకోలేదు.

1922 లో నానాజాతి సమితిలో నావికాభివృద్ధికి హద్దులు ఏర్పరచాలనే సూచన వచ్చినపుడు, ఇతరదేశాలు కూడా అట్లుచేస్తే తాను తన నావికాసైన్యాన్ని ఎంత తగ్గించుతుందో సోవియట్ యూనియన్ ప్రకటించింది. కాని ఆ సమావేశంకూడా నిష్ఫలమే అయింది.

1927 లో జాతిసమితి అయుధవిసర్జన కమిషన్‌యొక్క నాల్గవ సమావేశానికి సోవియట్ విదేశమంత్రియైన లిట్వినోవ్ కూడా హాజరయ్యాడు. మరల అన్ని దేశాలూ అయుధ విసర్జన చేయాలని సూచించాడు. అతని సూచనను ఉచ్చరించిన వెంటనే త్రోసివేశారు.

1928 లో లిట్వినావ్ జాతిసమితి కార్యదర్శికి సర్వ అయుధ విసర్జనను గురించి ఒక తీర్మానం పంపాడు. అది నిరాకరించబడింది. మరల ఒక కార్యక్రమాన్ని పంపాడు. అదికూడా త్రోసివేయబడింది

జాతి సమితి

1935 లో హిట్లరు వర్సేల్సు సంధిలోని మిలిటరీ షరతులను తిరస్కరించినపుడు జరిగిన జాతిసమితి అత్యవసర సమావేశములో (1935 ఏప్రిల్ 17) లిట్వినోవ్, వర్సేల్సు సంధిని సోవియట్ యూనియన్ ఎప్పుడూ అంగీకరించలేదని ప్రకటిస్తూ ఉపన్యసించాడు.

1935 మే నెలలో సోవియట్ యూనియన్ ఫ్రాన్సుతో, దేశాలమీదికి దండెత్తినపుడు పరస్పర సహాయం చేసుకోవాలని ఒక ఒడంబడిక చేసుకుంది. ఇతర దేశాలతో కూడ ఈ విధమైన సహకారాన్ని ఆహ్వానించింది. 1935 అక్టోబరులో ఇటలీ అబిసీనియామీదికి యుద్ధానికి వెళ్ళినపుడు ఇటలీపై ఆంక్ష విధించవలసిందని సోవియట్ యూనియన్, జాతిసమితిని కోరింది.

1936 జూలై 1 తేదీని అబిసీనియా యుద్ధాన్ని గురించి లిట్వినోవ్ ఇలా చెప్పాడు: "ఈ ఇటలీ - అబిసీనియా యుద్ధంలో ఎప్పుడైనాసరే జాతిసమితి సభ్యులందరు కలసి నిర్ణయించి అచరించే ఇటలీపై ఆంక్షలన్నిటిని సోవియట్ యూనియన్ ఆచరణలో పెట్టడానికి నిశ్చయించుకుంది."

హిట్లరు రైన్‌లాండ్‌లో కోటలు నిర్మించుతానని ప్రకటించినప్పుడు జాతిసమితి కౌన్సిలులో లిట్వినోవ్ ఇలా చెప్పాడు:

"అంతర్జాతీయ మర్యాదలను అతిక్రమించే వారిపై అందరూ కలసి చర్య తీసుకోకుండా శాంతిని సమకూర్చడానికి ఎవరూ ప్రయత్నించలేరు. అంతర్జాతీయ సంధినియమాలన్నీ అతిక్రమింపబడుతూ వుంటే, అందరూ కలసి ఆ దురాక్రమణ చేసేవారికి లొంగిపోవడం, ఇందుమూలంగా వారికి ప్రోత్సాహమివ్వడం, వారికి అనుకూలించి, వారు అనుమతించే ఒడంబడికలను చేసుకోడం మొదలైన పనులు ఇప్పుడు జరుగుతున్నాయి. ఇవి శాంతి స్థాపనకొరకే చేయబడుతున్నాయని మేము అనుకోము."

స్పెయిన్ యుద్ధం

స్పానిష్ రిపబ్లిక్ ప్రభుత్వం మీద ఫ్రాంకో తిరుగుబాటు చేసినప్పుడు, తటస్థవిధాన పత్రంమీద సోవియట్ యూనియన్ కూడా సంతకం చేసింది.

కాని అట్లు తటస్థవిధానానికి ఒప్పుకున్నవారే దానిని ఉల్లంఘించుతూన్నట్లు చాలా నొట్లు తెలియుటచేత "ఇతర దేశాలంకటె ఎక్కువగా మేమేమీ ఆ విధానానికి బద్ధులము కాము"ని సోవియట్ యూనియన్ 1936 అక్టోబరుతో ప్రకటించింది.

స్పానిష్ యుద్ధం జరుగుతున్నంత కాలమూ కూడా, ఇటలీ జర్మనీల దురాక్రమణను అరికట్టుటకు సహాయపడతాయనే, నయన్ ఒడంబడిక మొదలైనవాటిలో కలుగజేసుకుంటూనే వుంది

చైనా

1937 అగస్టు 21 వ తేదీని, చైనా, సోవియట్ యూనియన్‌ల మధ్య ఒక కొత్త నాన్ ఎగ్రెషన్ పాక్ట్ (ఒకరిపై ఒకరు దండెత్తకూడదనే ఒడంబడిక) జరిగింది.

చైనా, స్పెయిన్ దేశాలకు సహాయం చేయాలని చెబుతూ జాతి సమితి సమావేశంలో (1937 సెప్టెంబరు 21 వ తేదీని) లిట్వినోవ్ ఇలా ఉపన్యసించాడు "దురాక్రమణ చేసేవారి నుంచి తప్పించుకోడానికి వారికి కొన్ని కన్సెషన్లు ఇవ్వడం అవసరమని తలచే రాజకీయవేత్తలున్నారని నాకు తెలుసు........ జాతి సమితి అటువంటి సలహాల నివ్వడానికే ఏర్పడి వుండలేదు........ఈ దురాక్రమణ విధానం, మనం దానిని ఎదుర్కొనకపోతే, ఒక దేశంనుంచి ఇంకొక దేశం మీదికి ఎట్లు పాకిపోతోందో చూస్తూనే వున్నాం."

అంతా కలసి ఈ దురాక్రమణ చేసేవారినెదుర్కోవాలనీ, శాంతిని కాపాడడానికి పాటుపడాలనీ అతడు హెచ్చరించాడు.

ఆస్ట్రియా

1938 జర్మనీ ఆస్ట్రియానుఆక్రమించినపుడు ప్రత్యేక విదేశ పత్రికా విలేఖరులతో లిట్వినోవ్ ఇలా చెప్పాడు:

"పరస్పర సహాయంచేసుకోడానికి, ఫ్రాన్సు జకోస్లొవేకియా దేశాలతో సోవియట్ యూనియన్ ఒడంబడిక చేసుకున్నమాట నిజమే. దానిలో తన కర్తవ్యాన్ని నెరవేర్చడానికి, దురాక్రమణ విధానము నెదుర్కొడానికి ఇతర దేశాలతో కలసి సంయుక్త కార్యాచరణకు దిగడానికి సోవియట్ యూనియన్ ఎల్లప్పుడూ సిద్ధంగానేవుంది. ప్రస్తుతపరిస్థితులగురించి, జాతి సమితిలోచేరిన దేశాలతోను, లేని దేశాలతోను కూడా కలసి చర్చించి ఒక కార్యక్రమాన్ని వెంటనే నిర్ణయించుకోడానికి మేము ఒప్పుకుంటాము."

కాని మార్చి 24 వ తేదీని బ్రిటిష్ ప్రధాని ఛాంబర్లేను ఈ సూచనను నిరాకరించుతూ ఉపన్యసించాడు.

జకోస్లోవేకియా

1938 సెప్టెంబరునెలలో జర్మనీ జకోస్లొవేకియాను బెదిరించుతున్నప్పుడు, లిట్వినోవ్ ఇల్లా అన్నాడు:

"కొలది రోజులక్రిందట నేను జినీవా వెళ్ళినపుడు జకోస్లొవేకియా మీదికి యుద్ధం వస్తే మీరేమిచేస్తారని ఫ్రెంచి గవర్నమెంటు నన్ను ప్రశ్నించింది.

"అప్పుడు మేము ఇదివరకే చేసుకున్న ఒడంబడిక ప్రకారము, ఫ్రాన్సుతో కలసి, మాకున్న అన్ని మార్గాలద్వారా జకోస్లొవేకియాకు సహాయం చేస్తాము. అవసరాన్నిబట్టి ఏ చర్యలు తీసుకోవాలో నిర్ణయించడానికి, ఫ్రెంచి, జకోస్లొవేకియా ప్రభుత్వాలతో కలసి సంయుక్త సమావేశంలో చర్చించడానికి మా యుద్ధశాఖ సంసిద్ధముగానే వుంది"

లిట్వినోవ్ జకోస్లొవేకియా ప్రభుత్వానికి కూడా, సోవియట్ యూనియన్ సహాయం చేయడానికి సిద్ధంగానే వుందని తెలియజేసింది. కాని ఫ్రాన్సు ఇంగ్లాండులు దిగాబెయుడం వలన జకోస్లొవేకియా పోరాటం లేకుండానే జర్మనీకి లొంగిపోయింది.

1939 మార్చినెలలో నాజీలు జకోస్లొవేకియాలో ప్రవేశించినప్పుడు, ప్రజాస్వామ్యరాజ్యాల యొక్క, చిన్నచిన్న దేశాలయొక్క సంయుక్త సమావేశం పిలువవలసిందని సూచించింది. మార్చి 21 వ తేదీని సోవియట్ ప్రభుత్వం ఈ క్రింది ప్రకటనను చేసింది.

"....మార్చి 18 వ తేదీని బ్రిటిషు ప్రభుత్వం, కొలది రోజులలో రుమేనియా మీద యుద్ధం ప్రకటింపబడవచ్చుననీ, అట్టిదే సంభవిస్తే సోవియట్ యూనియన్ దృక్పధమేమిటో తెలియజేయవలసినదిగా కోరింది. దీనికి సమాధానంగా, బ్రిటన్, ఫ్రాన్సు, పోలండ్, రుమేనియా, టర్కీ, సోవియట్ యూనియన్‌ల సంయుక్త సమావేశం పిలచి కర్తవ్యం నిర్ణయించవలసిందిగా సోవియట్ ప్రభుత్వం సూచించింది.

"సోవియట్ యూనియన్ అభిప్రాయం ప్రకారం అట్టి సమావేశం సరియైన పరిస్థితులను స్పష్టంగా తెలియజేస్తుంది. కాని బ్రిటిష్ ప్రభుత్వం ఈసూచనను త్రోసిపుచ్చింది"

సోవియట్ విదేశ నీతి

స్టాలిన్ కమ్యూనిస్టు పార్టీ 18 వ కాంగ్రెసులో ఈ క్రింది విధంగా చెప్పాడు.

1. మనం శాంతిని కాపాడుతాం, అన్ని దేశాలతోను వర్తక సంబంధాలను బలపరచుతాం. అది మన పరిస్థితి; ఈ పరిస్థితికి సోవియట్ యూనియన్‌తో ఇతరదేశాలు తమ సంబంధాన్ని ఇలా ఉంచినన్నాళ్లు వాళ్లు మన దేశపు హక్కులను ఉల్లంఘించనంతకాలం ఈ పరిస్థితికి మనం అంటిపెట్టుకు కూర్చుంటాం.



స్టాలిన్

2. సోవియట్ యూనియన్‌తో సరిహద్దులు గల అన్ని పొరుగు దేశాలతోనూ, మేము శాంతియుతంగా, స్నేహంగా, దగ్గరగా ఉంటాం అదీ మన పరిస్థితి; ఈదేశాలు సోవియట్ యూనియనుతో తమ సంబంధాలను ఇలాగే ఉంచినన్నాళ్లు; ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని సోవియట్ రాజ్యంయొక్క సరిహద్దులను దాటి నీతిని ఉల్లంఘించుటకు ప్రయత్నం చేయనంతకాలమూ, ఈ పరిస్థితికి మనం అంటిపెట్టుకుంటాము.

3. దాడికి గురియైన, దేశాలకూ, తమతమ దేశస్వాతంత్ర్యానికి పోరాడే జాతులకూ మనం సహాయం చేస్తూ నిలబడతాం.

4. దాడిసల్పే వారి బెదరింపులకు మనం లొంగం. యుద్ధాన్ని ప్రేరేపించడం, సోవియట్ సరిహద్దులను దాటదలచే వారిని దెబ్బలు కొడతాం.

ఇదే మన విదేశరాజ్యాంగ నీతి.

తన విదేశాంగ రాజనీతితో సోవియట్ యూనియన్ ఈ క్రిందివాటిపై ఆధారపడి ఉంటుంది.

1. సోవియట్‌లో పెరుగుచున్న ఆర్థిక, రాజకీయ, వైజ్ఞానిక బలంమీద

2. సోవియట్ సంఘం యొక్క నైతిక, రాజకీయ, ఐకమత్యంమీద

3. మన దేశంలోని వివిధజాతుల పరస్పర స్నేహమందు

4. రెడ్ ఆర్మీ, రెడ్ నేవీమీద

5. మన దేశపు శాంతి విధానం మీద

6. శాంతిని కాపాడడంలో, ముఖ్యావసరమైన అన్ని దేశాల కార్మికవర్గం మీద

7. శాంతిని భంగపరచుదామని ఏకారణం చేతనైతేనేం-ఉద్దేశ్యంలేని దేశాల మంచితనం మీద.

విదేశనీతిలో మన పార్టీ చేయవలసిన కర్తవ్యాలు.

1. శాంతినీతిని కొనసాగిస్తు, అన్ని దేశాలతో వర్తక సంబంధాలను బలపరచుట.

2. తమకోసం ఇతర్లను నిప్పులలోకి దూకించుటలో అలవాటుపడ్డ యుద్ధ ప్రేరేపకులవల్ల తగాదాలలో చిక్కుకొనకుండా మన దేశం జాగ్రతవహించి ఉండుట.

3. సాధ్యమైనంతదాకా రెడ్‌ఆర్మీని, రెడ్ నేవీని బలపరచుట.

5. శాంతిలోను, వివిధజాతుల సఖ్యతలోను ఆసక్తిగల అన్ని దేశాల కార్మికవర్గంతో అంతర్జాతీయ స్నేహపు టొడంబడికలనుబలపరచుట.

యుద్ధవ్యతిరేక తీర్మానాలు

కాంగ్రెస్ యుద్ధ వ్యతిరేకతకు కంకణం కట్టుకొంది

[కాంగ్రెస్, సామ్రాజ్యయుద్ధాలలో పాల్గొనకూడదని మొట్టమొదట 1927 మద్రాస్ కాంగ్రెస్‌లో తీర్మానించింది. అప్పటినుంచి ఇప్పటివరకు తన యుద్ధవ్యతిరేకతను ప్రకటించుతూనేవుంది. గత కొలది సంవత్సరాలనుండి యుద్ధభయం ఎక్కువ అవుతూ ~~వుండడంవలన, ఫైజ్‌పూర్~~ మహాసభ మొదలు ఇప్పటివరకు కాంగ్రెసు చేస్తూవచ్చిన యుద్ధ వ్యతిరేక తీర్మానాలన్నీ ఇక్కడ ఇస్తున్నాం. వీనితోపాటు కాంగ్రెసు తీర్మానాలకంటె అంతర్జాతీయ పరిస్థితులను ఎక్కువ విపులంగా తెలియజేస్తూ, యుద్ధసమయాన్ని మన స్వాతంత్ర్య సంపాదనకు వినియోగించుకోవాలనే విషయంలో కాంగ్రెసుకంటె ఒకడుగు ముందుకు దారితీసిన అఖిలభారత కాంగ్రెసు సోషలిస్టుపార్టీ(లాహోరు)తీర్మానాన్ని కూడా ప్రకటించుతున్నాం ---సం॥]

ఫైయిజ్‌పూర్ (1937)

"సామ్రాజ్యవాద యుద్ధాన్ని గురించి కాంగ్రెస్ అనేకసార్లు హెచ్చరిస్తూ వచ్చింది. ఆ యుద్ధంలో హిందూదేశం ఎట్టి జోక్యం కలిగించుకోదని ప్రకటించింది. గత సంవత్సరం నుంచి ఈ యుద్ధభయం మరీ ఎక్కువైంది. ఫాసిస్టులు విజృంభించి, యూరప్‌లోను, ప్రపంచమంతటిలోను అధికారం చెలాయించడానికి, సాంఘిక, రాజకీయ స్వాతంత్ర్యాలను నాశనము చేయడానికి తలపడ్డారు. వారిలో వారు ఏకమౌతున్నారు. ఈ ఉపద్రవాన్ని, ప్రపంచ జనసామాన్యముతోను ముఖ్యంగా సామ్రాజ్యవాదుల, ఫాసిస్టులచే దోచుకోబడే దేశాల ప్రజలతోను కలసి, ఎదుర్కోవలసిన అవసరాన్ని కాంగ్రెసు గుర్తించియేవుంది. ప్రపంచయుద్ధమే వస్తే, బ్రిటిషు సామ్రాజ్యవాదులు తమ రక్షణకొరకు భారతీయులను, భారతీయ సాధనములను ఉపయోగించుకొనే అపాయం వుంది. అందుచేత ఇటువంటి ప్రయత్నాలు సాగకుండా ఎదుర్కోవలసినదని కాంగ్రెసు ప్రజలను హెచ్చరించుతూవుంది. అట్టి యుద్ధానికి, అప్పు ఇవ్వడంగాని, విరాళాలివ్వడంగాని చేయకుండా ఆ ప్రయత్నాల నన్నింటిని ఎదుర్కోవాలి."

హరిపురా (1938)

"....హిందూ దేశస్థులు శాంతినే కోరుతారు. తమ స్వాతంత్ర్యంకోసం పోరాడుతూవున్నవారు యితరుల స్వాతంత్ర్యాన్నికూడ గౌరవించుతారు. అంతర్జాతీయ సహకారం మీద, మంచితనం మీద తమ బలాన్ని వృద్ధిచేసుకోడానికి ప్రయత్నిస్తారు. .... కాని, అట్టి సహృద్భావంతో కూడిన సహకారం రావాలంటే, ప్రస్తుతపు అంతర్జాతీయ సంఘర్షణలకు మూలకారణమైన ఒకజాతిపై ఇంకొకజాతి అధికారం చెలాయించడం పోవాలి. ప్రపంచశాంతి ఏర్పడాలంటే సామ్రాజ్యవాదం అంతమొందాలి.

"గత కొలది సంవత్సరాల నుంచి అంతర్జాతీయ పరిస్థితులు మరీ అధ్వాన్నమవుతున్నాయి.........బ్రిటన్ నిలకడలేని, తప్పించుకు తిరిగే విదేశరాజనీతి నవలంబించి జర్మనీ, స్పెయిన్, మొదలగు దేశాలలో ఫాసిస్టు శక్తులకు సహాయం చేసింది. నాజీ జర్మనీతోను, స్పానిష్ విద్రోహులతోను దగ్గర సంబంధాలు ఏర్పరచుకుంటోంది. అందుచేత ఈ అధ్వాన్నపు ప్రపంచ పరిస్థితికి బ్రిటనే ఎక్కువ కారణం. ప్రపంచయుద్ధానికి దారితీసే దిగజారుడువిధానాన్ని అవలంబించుతోంది.

"హిందూదేశము అట్టి యుద్ధంలో భాగస్వామిగా వుండి, తన మనుష్యులను, సాధన సంపత్తిని బ్రిటిషు సామ్రాజ్యవాదముచే దోచుకొనబడనివ్వదు. అందుచేత హిందూదేశములో చేయబడుచున్న యుద్ధ ప్రయత్నాలను, పన్నుగడలను, యుద్ధ వాతావరణాన్ని కలిగించే, బాంబులనుండి రక్షణమార్గాలు చెప్పడం మొదలైన చర్యలన్నిటి పట్ల కాంగ్రెస్ తన అసమ్మతిని ప్రకటిస్తూవుంది. యుద్ధంలోకి హిందూదేశాన్ని లాగే ప్రయత్నాలన్నీ ఎదుర్కొనబడతాయి."

త్రిపురీ (1939)

"కాంగ్రెసు, మ్యూనిక్ ఒడంబడికకు, ఆంగ్లో-ఇటాలియన్ అగ్రిమెంటుకు, స్పెయిన్ విద్రోహ ప్రభుత్వాన్ని గుర్తించుటకు దారితీసిన బ్రిటిష్ విదేశరాజనీతి యెడల తన పూర్తి అసమ్మతిని ప్రకటించుతూ వుంది. బ్రిటిష్ ప్రభుత్వ మవలంబించు తున్న ఈ విధానం ప్రజాతంత్ర సూత్రాన్నే (డిమాక్రసీ) దారుణంగా మోసగించడమే అవుతుంది. ఈ విధానం వలన ప్రపంచంలో అరాజకత్వం ఏర్పడి దుర్మార్గమే జయం పొందుతోంది. మహాదారుణమైన యుద్ధాలకు తీవ్రప్రయత్నాలు జరుగు తున్నాయి. అంతర్జాతీయ నీతి నియమాలు అడుగంటుతున్నాయి. జర్మన్ నాజీలు యూదులను క్రూరంగా హింసించడం, స్పెయిన్‌లో విద్రోహులు పట్టణాలపై బాంబులువేసి నిరపరాధులైన ప్రజలను నాశనం గావించడం మొదలైన అఘాయిత్యాలు ఎక్కువవుతున్నాయి.

"ప్రజాస్వామ్య దేశాలను నాశనము గావించడానికి సహాయపడి, ఫాసిస్టుశక్తులతో సహకారం గావించుతున్న ఈ బ్రిటిష్ విదేశనీతితో కాంగ్రెసు ఎట్టిసంబంధము పెట్టుకోదు. ప్రపంచ శాంతి ఏర్పడాలంటే, ఫాసిజము, సామ్రాజ్యవాదము ఈ రెండు అంతమొందాలని కాంగ్రెసు కోరుతుంది. అందుచేత భారతదేశము తన స్వాతంత్ర్య పోరాటమార్గాన్ని సాగిస్తూ, ఒక స్వాతంత్ర్యదేశముగా తన కిష్టమువచ్చిన విదేశనీతిని అవలంబించి, ఈ ఫాసిస్టు, ఇంపీరియలిస్టులకు దూరంగా వుండడం అవసరమని కాంగ్రెసు తలుస్తూవుంది"

కలకత్తా ఎ. ఐ. సి. సి. (ఏప్రిల్ 1939)

"అంతర్జాతీయ యుద్ధభయం ఎక్కువ అవుతూవుండడంవలన ఇంతవరకు కాంగ్రెస్ పదే పదే ప్రకటించుతూ వచ్చిన యుద్ధ ప్రతికూల విధానాన్ని గురించిదేశానికి, కాంగ్రెసుయొక్క ఈ విధానంతో సంబంధం ఉన్నవారందరికీ ఈ సమావేశం మరొకసారి జ్ఞాపకం చేస్తూంది. ఈ విధానాన్ని పూర్తిగా అమలు జరుపుతూ, భారతదేశంమీదికి యుద్ధాన్ని తెచ్చిపెట్టి, భారత ప్రజల అనుమతి లేకుండా భారతీయ సాధన సంపత్తిని యుద్ధంకోసం వినియోగించే ప్రయత్నాల నన్నిటిని ఎదుర్కోడానికి కాంగ్రెసు నిశ్చయించుకుంది

"ఏడెన్‌కు భారతీయ సైనిక దళాన్ని పంపడం కేవలం బ్రిటిషు సామ్రాజ్యవాదులు స్వప్రయోజనాలకు మనలను ఉపయోగించుకొనడమే గాన ఆ చర్యను ఈకమిటీ నిరశించుతూవుంది.

"ముఖ్యంగా యుద్ధ సమయంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి ఏజెంటుగా పనిచేసే సెంట్రల్ గవర్నమెంటు చేతులలో అధికారాన్నంతనీ కేంద్రీకరింపజేయుడానికి, ఇండియా చట్టములో బ్రిటిష్ ప్రభుత్వం చేస్తూన్న మార్పులను ఈ కమిటీవారు నిరశిస్తున్నారు. కాంగ్రెసు అసలు ఇండియా చట్టమునే భగ్నం గావించడానికి పని చేస్తూ వుంది. ఒటువంటప్పుడు, రాష్ట్రీయ స్వపరిపాలనా సూత్రాన్నే పరిహాసాస్పదం చేస్తూ, యుద్ధ సమయంలో సెంట్రలు గవర్నమెంటుకు నియంతృత్వ మిచ్చి రాష్ట్రప్రభుత్వాలను సామ్రాజ్యవాదాన్ని బలపరచే అసహాయ ప్రతినిధులను గావించే ఇట్టి సవరణలను అసలే సహించదు. బలవంతంగా మెడకు చుట్టే ప్రయత్నము దేనినైనా కాంగ్రెసు తనకు వీలైన అన్ని పద్ధతుల ద్వారా ఎదిరించి తీరుతుంది

"ఈ విషయమై, అఖిలభారత కాంగ్రెస్ సంఘంగాని, వర్కింగుకమిటీగాని నిర్ణయించిన విధానాన్ని అమలు జరుపడానికి సంసిద్ధముగా నుండవలెనని రాష్ట్ర ప్రభుత్వముల హెచ్చరింపడమైనది."

★

అఖిలభారత కాంగ్రెసు సోషలిస్టు పార్టీ

లాహోరు కాన్ఫరెన్సు తీర్మానము

(ఏప్రిల్ 1938)

"సామ్రాజ్యవాద శక్తులమధ్య స్పర్ధలు పోటీ పెచ్చు పెరిగిపోయాయి. అయుధాలకు, గత ప్రపంచయుద్ధానికి ముందు ఖర్చుపెట్టినదానికి మూడురెట్లు ఇప్పుడు ఖర్చుపెట్టబడుతోంది. మారణయంత్రాల కోసం చేయబడే ఈ ఖర్చు అంతా ప్రపంచాన్ని మరొక మహాసంగ్రామముతో ముంచెత్తడానికే చేయబడుతోంది

"పెట్టుబడివారీ విధానం, 5 సంవత్సరాల విరామానంతరం మరల ఆర్థిక సంక్షోభం వైపుకు, నిరుద్యోగం వైపుకు, వలసదేశ ప్రజల దారిద్ర్యం వైపుకు ప్రయాణం చేస్తోంది. సోషలిజం రానిదే శాంత్యభివృద్ధులుండవనే విషయం చూపడానికే కాకుండా మరియొక భయంకర ఆర్థికక్షోభకు దారితీస్తూవున్న పెట్టుబడివారీ విధానంతో పోరాడవలసిన ఆవశ్యకత, మరీ ఎక్కువౌతోంది.

"పారిశ్రామిక దేశాల్లో సోషలిస్టు, ప్రజాస్వామ్య రాజ్యాలపైనను, వలస దేశాలలో జాతీయస్వాతంత్ర్యం మీదను, ఫాసిస్టు, ఇంపీరియలిస్టు శక్తుల దండయాత్ర ఎక్కువ అవుతోంది. ఫాసిస్టులు తమ దేశప్రజలకే స్వాతంత్ర్యం ఇవ్వకపోగా, స్పెయిన్, ఆస్ట్రియా మొదలైనచోట్ల విద్రోహులకు సహాయం చెయ్యడం, చైనా స్వాతంత్ర్యాన్ని నాశనం చేయడానికి దండయాత్ర సాగించడం ప్రారంభించారు. ఈ ఫాసిస్టుశక్తుల విజృంభణ, జర్మనీ ఇటలీ, జపానుదేశాలు కలసి చేసుకొనిన, కమ్యూనిస్టు వ్యతిరేక ఒడంబడికవల్ల స్పష్టపడుతుంది.

"సోవియట్ యూనియన్ (U.S.S.R) ఒక్కటే నిజమైన ప్రపంచ శాంతికోసం, స్వాతంత్ర్యం కోసం పనిచేస్తోంది వారు పెట్టుబడివారీ విధానాన్ని నాశనం గావించి సోషలిజాన్ని నెలకొల్పారు, వారి యూనియన్‌లోని నేషనల్ మైనారిటీల సమస్యను చక్కగా పరిష్కరించారు. వారికి ఇతరదేశాలు ఆక్రమించుకోవాలని, యుద్ధాలు చేయాలని కోరికలు లేవు. సామ్రాజ్యవాదాన్ని నాశనంగావించడం వారి ప్రధానసూత్రంగా పెట్టుకున్నారు. అందుచేత ఈ ఫాసిస్టు ఇంపీరియలిస్టు శక్తుల కోపమంతా వారిమీదనే కేంద్రీకరింపబడి వుంది.

"బ్రిటన్, సోషలిజమంటే భయపడి, ఫాసిస్టులను యుద్ధాన్ని ప్రోత్సహిస్తోంది. ఇట్టి పరిస్థితులలో జాతీయ స్వాతంత్ర్యోద్యమాలు, సోషలిస్టు, ప్రజాస్వామ్యశక్తులు కలసి సాగించే సంయుక్తపోరాట మొక్కటే ఈ ఫాసిస్టు, ఇంపీరియలిస్టులను ఎదుర్కొనగలుగుతుంది.

"ఈ ప్రపంచశాంతి స్థాపనకు ప్రధమసోపానము, భారతదేశము, బ్రిటిషు పరిపాలననుండి, అంటే ఫాసిస్టు పక్షపాతియైన బ్రిటిష్‌సామ్రాజ్యవాదమునుండి, సంపూర్ణ స్వాతంత్ర్యం పొందడమే. అందుచేత బ్రిటన్‌కు సంబంధంవున్న ఏయుద్ధములోను భారతీయులు సహాయం చేయకూడదనే కాంగ్రెసు విధానాన్ని హృదయపూర్వకముగా అంగీకరిస్తూ, అందుకు ప్రజలను తయారు చేయడమే కాకుండా, అట్టి అవకాశాన్ని మన స్వాతంత్ర్య సంపాదనకు ఉపయోగించుకోవాలి."

ఆగష్టు 6 "డిటెన్షన్ డే"

విద్యాశాఖ మంత్రి వార్కీగారి వాగ్దానము నాధారముగా తీసుకొని "డిటెన్షన్ డే" జరుపవలసరంలేదని విద్యార్థి సంఘాలకు యిదివరలో నోటీసు పంపబడినది. కాని, ఆ వాగ్దానం అస్పష్టముగా ఉన్నందునను, వార్తాపత్రికలు సరియైన వార్త ప్రకటించక పోయినందునను, "డిటెన్షన్ డే" ఆగష్టు 6 వ తేదీని జరుపవలెనని విద్యార్థి సంఘాలను హెచ్చరించుచున్నాను.

జి. రామకోటేశ్వరరావు,
కార్యదర్శి,
ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘం.

"జీవచ్ఛవాలవలె పడియుండుట కంటె, మా హక్కుల కొరకు ప్రాణాలు విడుచుట మంచిది"

బెంగాల్ రాజకీయ ఖైదీల విజ్ఞప్తి

గత మాసం 7 వ తేదీ నుంచి, అనగా యిప్పటికి 25 రోజులనుంచి, బెంగాల్ జైళ్ళలో 89 గురు రాజకీయ ఖైదీలు నిరశనవ్రతం చేస్తున్నారు. వారు అఖిలభారత పౌరసత్వ హక్కుల సంఘమునకు, అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్‌కు, అఖిలభారత సంస్థాన ప్రజల మహాసభకు, "నేషనల్ ఫ్రంటు" పత్రికా సంపాదకునికి, యీక్రింది విజ్ఞప్తిని చేయుచున్నారు:—

"మా విజ్ఞప్తి మీకు, మీ ద్వారా దేశీయులందరికి, చేయుటకు యీ అంతిమ ప్రయత్నం మేము చేస్తున్నాం. ఇది తప్ప మాకు మరొక మార్గం యేదీలేదు. పీడిత ప్రజా సామాన్యంయొక్క విముక్తికై యుద్ధరంగములో ముందున ఉండి పోరాడే మీరు తప్ప, మాకు సహాయం చేసేవారుగాని, ఉత్సాహం యిచ్చేవారుగాని యెవరు?

"శరత్‌బోసు—గాంధీజీల ఉత్తర ప్రత్యుత్తరాలు చూడగా, మా రాజకీయ ఖైదీల గతి యింతేనని స్పష్టమైపోయిం. బెంగాల్ ప్రభుత్వపు నిరంకుశత్వం అంత్య దశకు వచ్చిందని తేటతెల్లమయింది. భారతీయుల ఐక్య అభీష్టమును బెంగాల్ ప్రభుత్వము పెంకెతనంగా నిరాకరిస్తోంది. ఈ మొండితనానికి ఇదే చివరి అధ్యాయమని తోస్తూంది.

"ఈ పరిస్థితులలో రెండేరెండు మార్గాలు కనపడుతున్నాయి.

"బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గులాములగు యీ పాలగురు బోతులకు పూర్తిగా లొంగిపోవడమో, లేక మా హక్కులను రక్షించుకోవడానికి పోరాటము సల్పి ఆ పోరాటంలో మా సర్వస్వమును ధారపోయడమో, యీ రెండుమార్గాలే మాకు కనపడుతున్నాయి.

"కాని, సోదరులారా! లొంగిపోవడం మాకు సాధ్యం కాదు. అవమానించబడిన భారతజాతికి చిహ్నంగా, జీవచ్ఛవాలవలె, పడియుండుట కంటె మా న్యాయమైన హక్కులు రక్షించుకొనే ప్రయత్నంలో ప్రాణాలు విడుచుట నూరురెట్లు మంచిదని మా అభిప్రాయం.

"కాబట్టి, రాజకీయ ఖైదీలకు జరిగిన అన్యాయాన్ని యెదుర్కొనుటకు తుదిప్రయత్నం యిప్పుడే చేయుట మాధర్మమని తలుస్తున్నాము.

"సోదరులారా! భారతీయుల ఐక్య అభీష్టము నెరవేరదా? మా త్యాగాలు వ్యర్థమవుతవా? జైళ్లలో ఉన్న స్వసోదర దేశీయుల విన్నపం ఆలకించేవారు ఉండరా?

"ఈ ప్రశ్నలకు జవాబు చెప్పవలసినది, స్వాతంత్ర్యాన్ని అభిలషించే మీరు.

"సోదరులారా! మన ఉభయులమధ్య స్థూలదృష్టికి కానరాని భ్రాతృబంధము ఒకటి ఉంది. ఈ క్లిష్టదశలో మాపోరాటం జయప్రదమయేలాగు మీశక్తి నంతటిని కేంద్రీకరించి కృషిచేయవలసినదిగా ప్రార్థించుచున్నాము.

"మనదేశముయొక్క బలిష్ఠమైన ప్రజాఉద్యమానికి ప్రతినిధులు మీరే కాబట్టి మీలో ఎంతశక్తి ఉన్నదో అంతవరకు మాకు సహాయపడండి! మా ఆదర్శం నెరవేరుటకు, భారతీయుల అభీష్టం సిద్ధించుటకు, తోడ్పడండి!


"ఐకమత్యంతో కూడిన బలముతో మీరు గట్టిగా కృషి చేస్తే, బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమపు వెల్లువ ప్రవహించి తీరుతుంది.

"మీ ఆందోళన ఫలితంగా ప్రభుత్వం ప్రజాభిప్రాయానికి లొంగి, సలాం చేస్తూ వచ్చితీరుతుంది. అట్టి ప్రజా ఉద్యమపు వెల్లువతో మా బందిఖానాల గేట్లు తప్పక తెరువబడతాయి."

ఇట్లు, మీ సోదరులు,
బెంగాల్ రాజకీయ ఖైదీలు.

రాజన్‌బాబు ప్రకటన

ఈ 89 గురు రాజకీయ ఖైదీలలో 63 గురు ఆసుపత్రిలో ఉన్నారు. కొందరు ప్రమాదావస్థలోకూడా ఉన్నారు.



రాజేంద్రప్రసాద్

కాంగ్రెసు అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ బెంగాలు ఖైదీల విడుదలకై ఎడతెగని ఆందోళన గావించవలసిందని ప్రజలకూ, కాంగ్రెసు కమిటీలకు హెచ్చరించాడు.

గాంధీజీ రాజకీయ ఖైదీలను నిరశన దీక్ష మానవలసిందిగా విజ్ఞప్తి చేశాడు. వ్రాతమూలకమైన మరొక విజ్ఞప్తిని మహాదేవదేశాయి గాంధీజీ వద్దనుంచి స్వయంగా తీసుకొచ్చి, జైళ్ళలో ఉన్న వారికి అందజేశాడు కాంగ్రెసు అధ్యక్షుడయిన రాజేంద్రప్రసాద్ కూడా నిరశన వ్రతము మానవలసినదిగా ఖైదీలను కోరాడు.

సుభాస్‌బోసు ప్రకటన

సుభాసుబోసుకూడా తన సంచారాన్ని ముగించుకొని కలకత్తాకు తిరిగి వచ్చాడు. జైళ్ళలో రాజకీయ ఖైదీల స్థితిని స్వయంగా చూచి వచ్చి, యీ క్రింది ప్రకటన చేశాడు:—

"రాజకీయఖైదీల విడుదల విషయమై స్పష్టమైన హామీ వారికి యివ్వబడేవరకు నిరశనవ్రతం ఆపు చేయవలసిందని నేను వారిని కోరను....బెంగాలు మంత్రివర్గమును గవర్నరుగాని, ఇండియా ప్రభుత్వం గాని, అభ్యంతర పెట్టినచో, యీ బందీల విడుదలసమస్యపై మంత్రివర్గము రాజీనామా యిచ్చినచో, మరొక మంత్రివర్గము యేర్పడకుండా చేయుటకు కాంగ్రెసు పార్టీకృషిచేయును. అధికారంలో ప్రవేశించుటకు కాంగ్రెసు పార్టీ ఎంత మాత్రం అభిలషించదు. రాజకీయ బందీల విడుదల కాంగ్రెస్ శాసనసభా కార్యక్రమంలో ఒక భాగమే కాబట్టి యీ సమస్యపై ఏ మంత్రివర్గము రాజీనామా యిచ్చినా, ఆ పరిస్థితులలో కాంగ్రెసు మంత్రివర్గము రాజీనామా యిచ్చినట్లే భావించబడును."

ఈ విధమైన హామీ యిచ్చినప్పటికీ, బెంగాలు మంత్రివర్గము సమావేశమై, తమ పూర్వపు విధానాన్ని యెంత మాత్రము మార్చుకొనజాలమని తీర్మానించుకున్నారు.

నెహ్రూ వింతవైఖరి

బొంబాయిలో జరిగిన ఒక బహిరంగ సభలో జవహర్లాల్ నెహ్రూ యీక్రింది ధోరణిలో ఉపన్యసించాడు.:-

"ఈ పోరాటము బ్రిటిష్ ప్రభుత్వంతో ప్రత్యక్షంగా జరిపే పోరాటముకాదు. ఈ పరిస్థితికంతటికీ బెంగాల్ ప్రభుత్వమే బాధ్యత తీసుకొంది... నేనే సంయుక్త రాష్ట్రానికి ప్రధాన మంత్రినై యుండి, బెంగాల్ ప్రభుత్వము రాజకీయ బందీలను విడుదల చేయలేదు గనుక రాజీనామా యిస్తున్నానని వైస్రాయికి చెబితే, అతడు యిలాసమాధానము చెపుతాడు: 'బెంగాల్ ప్రభుత్వము విషయంలో నే నెలాగ కలుగజేసుకుంటాను?'

ఉద్యమం ఆరంభించాలి.

29 వ తేదీని సుభాష్‌బోసు కలకత్తాలో ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, శాసన బద్ధ పద్ధతులన్నీ విఫలమైతే సత్యాగ్రహం ప్రారంభించబడుతుందనీ; యిందుకై వారం రోజుల్లో పదివేల రూపాయలు, పదివేలమంది వాలంటీర్లు, అవసరమన్న: తెలియజేశాడు. అట్టి ఉద్యమం ప్రారంభిస్తే యితర రాష్ట్రాలనుంచి మరొకపదివేలమంది వాలంటీర్లుబెంగాలు వస్తారని చెప్పాడు. జవహర్లాల్ ఉపన్యాసాన్ని బట్టి, రాజకోటలో గాంధీజీ నిరశనవ్రతం చేసినప్పుడు రాజీనామాలు యిస్తామన్న కాంగ్రెసు మంత్రులు బెంగాలు రాజకీయ ఖైదీల విడుదలకయి ఎట్టి ప్రతిష్టంభన కలుగజేయరనీ, యిక తమ కాళ్ళపై తామే నిలబడవలసి యుంటుందనీ, బోసు తన ఉపన్యాసంలో చెప్పాడు.



సుభాస్ చంద్ర బోసు

సభలో అనేకులు సత్యాగ్రహప్రతిజ్ఞను గైకొన్నారు.

వర్కింగు కమిటీ విధి

రేపు 9 వ తేదీని జరుగు అఖిలభారత కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ బెంగాల్ రాజకీయ ఖైదీలవిషయమై ఏర్పడిన విషమ పరిస్థితిని గురించి ఆలోచించి, బ్రిటిష్ ప్రభుత్వంతో వారిని విడుదల చేయించనైనా చేయించాలి, లేక కాంగ్రెస్ రాష్ట్రాలలో ప్రతిష్టంభన యేర్పరచనైనా యేర్పరచాలి. ఇది రాష్ట్రీ సమస్యకాదు. అఖిలభారతసమస్య. ఈ సమస్యను పరిష్కరించడానికి బెంగాల్ కాంగ్రెసు మాత్రమేకాదు, కాంగ్రెసు సంస్థయే పూనుకొనవలసి యుంది. ఈలోగా కాంగ్రెసు వాదులు, ముఖ్యంగా అతివాదులు, తీవ్రమైన ఆందోళన చేయవలసి యుంటుంది.

సుభాషితాలు

"యుద్ధము మహా చెడ్డది, చెడ్డ లాభకర (పెట్టుబడిదారులకు) మైనది కూడా." —లెనిన్

★

"ఈ రోజుల్లో యుద్ధాల్ని ఎవరూ ప్రకటించరు, ప్రారంభిస్తారు....

ప్రజా సామాన్యము ఎవరూ యుద్ధాల్ని కోరడము లేదు" —స్టాలిన్

"పెట్టుబడిదారీ విధానం ఉన్నంతవరకు, యుద్ధాన్ని ఆపవచ్చుననడము భ్రమ అని, ఆ సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తూనే; యుద్ధాన్ని ఆపడానికి మా శాయశక్తులా పని చేస్తున్నాం, చేస్తాం. యుద్ధాన్ని ఆపేటందులకు చేసిన కార్మిక వర్గ, ప్రయత్నాలన్నీ విఫలమయినపుడు, సామ్రాజ్య యుద్ధాన్ని అంతర్యుద్ధముగా మార్చి పెట్టుబడిదారీ విధానాన్ని కూలద్రోయడానికై, బూర్జువాకు-ఫేసిజానికీ వ్యతిరేకముగా - శాంతికై సంఘటపరచబడిన యుద్ధ వ్యతిరేకులను నడుపుతాం."

అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ మహాసభ 7 వ కాంగ్రెస్. తీర్మానం,

★

"యుద్ధము నశించుగాక!" ప్రభుత్వము నశించుగాక! ప్రపంచ మహాజనులారా! లేవండి! మేల్కోండి ఇదే నా ప్రార్థన!"

★

"ఇదే రాజద్రోహం అయితే—శాంతినికోరుటయే రాజద్రోహమయితే—రాజద్రోహి అని పిలిపించుకోడం ఎంతో గౌరవ ప్రదమైన విషయం.

"మానవసంహారాన్ని ఆపడానికై శాంతికోసం పని చేయడమే దేశద్రోహమని పిలువబడితే, అది మన సాంఘిక విధానముయొక్క నేరమని, న్యాయాధీశులు తెలిసికోలేరా? శాంతి ప్రదర్శనాలను, శాంతి ప్రచారాన్ని కత్తితో, తుపాకి గుండ్లతో ఆపడం ధర్మమట! యుద్ధప్రచారం, ప్రజాసామాన్య హత్యను ప్రేరేపించడము దేశభక్తుని లక్షణమట! ఏమిన్యాయము?"

—కారల్ లిబ్నెక్

[కారల్ లిబ్నెక్ జర్మను కమ్యూనిస్టు. రీచ్‌స్టాగ్ (శాసనసభ) లో ప్రభుత్వానికి యుద్ధఋణం ఇవ్వవలదని పోరాడాడు. అలా పోరాడింది ఇతను ఒక్కడే. తర్వాత అరెస్టు చేయబడ్డాడు. 1918 అక్టోబరు విడుదల అయాడు. జర్మనీలో విప్లవంలో పాల్గొన్నాడు. కాని విప్లవం ఓడిపోయింది. ఇతన్ని జైలునుండి తప్పించుకోడానికి ప్రయత్నించాడనే వంకతో, 1919 జనవరి 16 వ తేదీన కాల్చివేసింది ప్రభుత్వం.]

★ ★

ఈ యుద్ధవిలయ తాండవములో, ఆయుధాలను పెంచే ఈ పిచ్చి పరుగులాటలలో, కార్మిక ప్రజాసామాన్యముయొక్క, నిశ్చల ధీరప్రవర్తనమే, కార్యాచరణకు కార్మికవర్గము సంసిద్ధమై యుండుటే, ప్రపంచశాంతిని కాపాడగలదు, ప్రపంచ విభేదాలను రూపుమాపగలదు."

—రోజా లక్సంబర్గు

[రోజా, జర్మను కమ్యూనిస్టు, లిబ్నెక్‌తోపాటు కాల్చబడి చంపబడింది.]

★ ★

"కార్మికుల శ్రమనుదోచుకొని, విందులుగుడిచే, జూదాలాడే, వ్యభిచరించే కొద్దిమంది పెట్టుబడిదారుల కోసమే ఈ యుద్ధాలూ, యుద్ధమువలన జరిగే ఘోరాలూ సంభవించుతున్నాయి."

—ఎర్నెస్టుటాలెర్

[ఎర్నెస్టు టాలెర్ మహాకవి, జర్మను దేశస్థుడు, యుద్ధములో జర్మనీ తరఫున పోరాడాడు. కాని తరువాత తెలుసుకొని బవేరియా విప్లవంలో పాల్గొన్నాడు. విప్లవము ఓడిపోవడముచేత 5 ఏండ్ల శిక్షకు గురి అయాడు. జర్మనీనుంచి వెళ్ళగొట్టబడ్డాడు. అమెరికాలో 'ఆత్మహత్య' చేసుకొన్నట్లు ప్రకటించబడింది. నాజీలు హత్య చేశారనికూడా అనుమానము. అతను వ్రాసిన నాటకాలలో రెండు పాత్రలచేత ఇలా అనిపించుతాడు.]

"పిచ్చి! పిచ్చి! ఎక్కడికి? ఎక్కడికి పోవాలి? యుద్ధానికా? తప్పించుకొనే మార్గము లేదా. లక్షలకొలది వికల హస్తాలు నన్ను కౌగలించుకొంటానికి వస్తున్నాయి. లక్షలకొలది తల్లుల ఆక్రందనాలు నాచెవులలో గింగురు మంటున్నాయి. ఒక ప్రక్క గర్భాలలోనే ఉన్న శిశువుల క్షీణ స్వరాలు! మరొక ప్రక్క



ఎర్నెస్టు టాలెర్

ఈ ఉన్మత్తుల గర్జనలు! ఓ! శోక దేవతా! ఉపన్యాసాలలో కల్మషము హెచ్చింది. మానవులలో కల్మషం పెరిగింది. దేశము కోసమా! భగవానుడా - - - ఇది నిజమా? కాదు—కాదు—లక్ష సార్లుకాదు. విశ్రాంతి — ఆశ, లేకుండా తిరగనైనా తిరుగు తిరుగుతాను (కాని యుద్ధములో పాల్గొనను.)"

★

[మరొక నాటకంలో యుద్ధములో ఒకని పురుషావయవం పోతుంది. అతనిచేత టాలెర్ ఇలా అనిపిస్తాడు.]

"ప్రపంచానికి ఆత్మ నశించింది. నాకు నా అవయవం నశించింది."

★ ★

[అమానుషమైన యుద్ధాలను గమనించి మనమేం చేయాలి? టాలెర్ చెప్పినట్లు] "ఈ అనాగరిక సంకెళ్ళకు కట్టుబడి సహించి ఊరుకోరాదు. వ్యతిరేకముగా పోరాడాలి. ఇలాంటి సమయాలలో ఎవడైనా మెదలకుండా ఉన్నాడంటే, అతడు మానవ కళ్యాణానికి విద్రోహి అన్నమాట."

గుడుగుడు కుంచం ....

హిట్లర్ - ఛాంబర్లేనుల బాంధవ్యం

లింకు 1. 1932 నవంబరులో హిట్లరు ఎన్నికలలో కార్మికుల వ్యతిరేకత వలన ఓడిపోయాడు. అందుచేత, హిట్లర్ ఈ క్రింది ఆయనతో సంధికి వచ్చాడు ఆయన పేరు....

లింకు 2 హెర్‌వన్ పేపర్. ఇతడు రీచ్‌కి ఎప్ప ఛాన్సలర్, రాబోయే వైస్ ఛాన్సలరు కూడా. వీరిద్దరికీ ఈ ఒడంబడిక కుదిర్చినది....

లింకు 3. కర్టువాన్ ష్రోయిడర్, పెద్ద పలుకుబడిగల బ్యాంకర్, స్టీన్ బ్యాంకులో ఎక్కువ షేర్లున్నాయి. ఎ. జి. స్టాల్వర్గు మైనింగు కంపెనీలోకూడ ఎక్కువ షేర్లున్నాయి. ఇతడు స్పానిషు తిరుగుబాటును ప్రోత్సహించిన వారిలో ఒకడు. పై రెండు కంపెనీలలో, ఇతనితోపాటు వ్యవహారాలు చూచేది....

లింకు 4. మిస్టర్ మెర్టన్, ఇతనికి గొప్ప పలుకుబడి ఉన్న కంపెనీ.....

లింకు 5 మెటల్జెసెల్లెషాఫ్ట్ ఎ. జి. ఈ కంపెనీ మరొక ప్రసిద్ధమయిన కెమికల్ కంపెనీ ఐ. జి. ఫార్బెన్ ఇండస్ట్రీ, తో బాగా సంబం ఉంది. మరొక మైనింగు కంపెనీతో పైన చెప్పబడిన మొదటికంపెనీ మరొక కంపెనీని ....

లింకు 6. యూరోపియన్ పైరైట్సు కంపెనీని - యుద్ధ సామగ్రి తయారు గావించడానికి నెలకొల్పింది. మరొకమైనింగు కంపెనీ అన్నామే అది. ...

లింకు 7. రియోటింటో కంపెనీ లిమిటెడ్. స్పైను యుద్ధంలో దీనికి ప్రాముఖ్యత హెచ్చు. దీని డైరక్టరులలోను, నిర్వాహక సభ్యులలోను ఒకడు.....

లింకు 8. సర్ జోసెఫ్ ఫ్రాంసిస్, ఇతనికి బ్రిటన్‌లోని పెద్ద పెద్ద అధికారాలున్నాయి. ముఖ్యంగా.

లింకు 9. బర్మింగు హామ్ స్మాల్—ఆరమ్సు కంపెనీలో భాగం ఉంది. ఇచ్చట మెషిన్ గనులు, పెద్ద పెద్ద ఆయుధాలు చేస్తారు. ఈ కంపెనీకి చైర్మను ఎవరో తెలుసునా? ఎవరో కాదు....

లింకు 10. నెవిలీ ఛాంబర్లేను

యుద్ధసమయంలో ఇండియా దోపిడి

"యుద్ధాలను ఈరోజుల్లో ప్రకటించరు. ప్రకటించకుండానే ప్రారంభిస్తారు." అని అన్నాడు స్టాలిన్. అబిసీనియా యుద్ధంతోనే మరొక సామ్రాజ్యవాద యుద్ధం ప్రారంభమయింది. అది మరొక మహా సామ్రాజ్య యుద్ధంగానో, ప్రపంచ యుద్ధంగానో ఏ క్షణానో మారి మన నెత్తిని పడేటట్లున్నది.

మన దేశంలోకూడ యుద్ధానికై విపరీత సన్నాహాలు జరుగుతున్నాయి. వచ్చే యుద్ధంలో జరుప వలసిన సన్నాహాలను గురించి, బ్రిటిషు, ఇండియన్ ఆఫీసర్ల మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి. 'బ్లాక్ ఔట్'లు, 'గాస్-దాడులు', సైనిక ప్రదర్శనాలు, మామూలయి పోయినయి. సరిహద్దులలో బాంబులతో ప్రజల తిరుగుబాటును అణచడం మనం చూస్తూనే ఉన్నాం.

గత సంవత్సరం జకోస్లోవేకియా క్రైసిస్‌లో (క్లిష్ట స్థితి) హిందూదేశ స్వాతంత్ర్యాన్ని అణచడానికై ప్రయత్నాలు జరిగాయి. పత్రికలను సెన్సార్ చేయడం, మిలటరీ, సివిల్, ఆఫీసర్ల సెలవులు రద్దుచేయడం, పంజాబులో రిక్రూట్‌మెంటు సాగించడం, అర్డినెన్సుల తయారుచేసి ఉంచడం, కాన్‌సెంట్రేషన్ క్యాంపు (జైళ్ల లాగా ఉపయోగపడే శిబిరాలు) లకు సన్నాహాలు, స్వాతంత్ర్య పోరాటానికి తలపడే వారిని అనుమానింపబడిన వ్యక్తుల పేర్ల జాబితా తయారు చేయడము:—ఇవన్నీ మనం నోరు మెదపక ముందే జరిగిపోయాయి. ఇప్పుడు మళ్లా మరో క్లిష్టస్థితి (క్రైసిస్) డాంజిగ్ సమస్యపై రావచ్చు. పై ప్రయత్నాలన్నీ నేడూ జరుగుచున్నాయి. ప్రతి రాష్ట్రంలో ఇప్పుడే 'రిక్రూట్‌మెంటు' సాగింది.

గత మహాయుద్ధం

గతమహాయుద్ధంలో (1914-18) మన హిందూదేశము బ్రిటన్ దోపిడికి తీవ్రంగా గురి అయింది. ధనాన్నీ మనుష్యుల్నీ, తమ ఇష్టంవచ్చినట్లు ఉపయోగించు కొన్నారు బ్రిటిషువారు.

మనుష్య సహాయం.

మహాయుద్ధసమయంలో రిక్రూట్‌మెంటు ఈ విధముగా జరిగింది.

పంజాబు	349,688
సంయుక్త రాష్ట్రాలు	163,578
మద్రాసు	51,223
బొంబాయి	41,272
సరిహద్దు	32,181
బర్మా	14,094
బీహార్, ఒరిస్సా	8,576
అజ్మీర్-మీర్వార్	7,341
బెంగాల్	7,117
సంయుక్తపరగణాలు	5,376
బెలూచిస్థాన్	1,761
అస్సాం	942
మొత్తం	6,83,149
పోరునాక నేపాలునుండి	58,904
ఇతరస్థలాలనుండి	414,493
మొత్తం	1,156,546

ధనసహాయం

1917 ప్రత్యేక యుద్ధపు పద్దుక్రింద 150 కోట్లు రూపాయలు ఇండియా గవర్నమెంటు ఇచ్చింది. దీని వడ్డీల తాలూకు 9 కోట్లు రూపాయలు అదనముగా ఇస్తూ ఉంది. 1918 సెప్టెంబరులో మరొక 67½ కోట్ల రూపాయలు ఈయడానికి నిశ్చయింప బడింది. కాని త్వరలోనే యుద్ధం ఆగిపోవడము వలనను, సరిహద్దురాష్ట్రంలో 'నిర్మాణపద్ధతి' (ఫార్వర్డుపాలసీ) అనే వంకతో 38 కోట్ల 90 లక్షలు ఖర్చుపెట్టడం వలనను, 1920 మార్చిలో పై మొత్తాన్ని తగ్గింపవలసి వచ్చింది. దానిని 21 కోట్ల 60 లక్షల రూపాయలకు తగ్గించారు.

1914-20 సంవత్సరాల మధ్య మిలటరీకయిన ఖర్చు 176 కోట్ల 60 లక్షలు. ఇందులో అఫ్ఘన్ యుద్ధానికి, 38 కోట్ల 90 లక్షలు తీసివేసినా, హిందూదేశానికే 137 కోట్ల 70 లక్షల రూపాయలు పడింది. ఈ మొత్తంలో 1920 లో తగ్గించి పంపిన 21 కోట్ల 60 లక్షలరూపాలుకూడా ఉన్నాయి. దీనిలో మొదటి 150 కోట్లరూపాయల సహాయానికి అయిన అప్పు 9 కోట్ల రూపాయిలు కలపలేదు.

ఇదేకాదు. ప్రతియేటా మిలటరీ ఖర్చులకై ఇండియా ఎంతభరిస్తున్నదో చూడండి:

మిలటరీ ఖర్చులు

మహాయుద్ధపు ఖర్చులు పైన వివరించాం. తర్వాత చూడండి.

1921—22	68 కోట్ల రూపాయలు
1922—23	63¾ ,,
1923—24	55 ,,
1924—25	55¾ ,,
1925—26	56 ,,
1926—27	56 ,,
1927—28	54.¾ ,,
1928—29	55 ,,
1929—30	55 కోట్ల 10 లక్షలు
1930—31	54 కోట్ల 30 లక్షలు
1931—32	51 కోట్ల 76 లక్షలు
1932—33	46 కోట్ల 74 లక్షలు
1933—34	44 కోట్ల 42 లక్షలు
1934—35	44 కోట్ల 34 లక్షలు
1935—36	44 కోట్ల 98 లక్షలు
1936—37	45 కోట్ల 45 లక్షలు
1937—38 (రివైజ్‌డ్ బడ్జెటు)	47 కోట్ల 22 లక్షలు
1938—39 (బడ్జెటు)	45 కోట్ల 18 లక్షలు

ఆయా దేశాలకు మన దేశాలకు గల వ్యత్యాసం చూడాలి. వచ్చిన మొత్తం రెవిన్యూలో ఆయా దేశాలు 100 కి ఈ క్రింది వంతున ఖర్చుపెడుతున్నాయి. ఫ్రాంసు 10, ఇంగ్లండు 14, ఇండియా 42. నూటికి 42 పాళ్లు మిలటరీకే ఖర్చు అవుతుంటే మనకు తిండి ఎక్కడిది? చదువెక్కడిది? పని ఎక్కడిది?

క్రిమినల్ లా బిల్లు

మన స్వాతంత్ర్యాన్ని హరించడానికిమృత్యు దేవతా స్వరూపంలా ఉన్న క్రిమినల్ లా బిల్లును గత సంవత్సరం సవరించారు. కేంద్రశాసన సభలో "యుద్ధబిల్లు" తెచ్చారు. 1938 అగస్టు 8 వ తేదీన ఇండియా గవర్నమెంటు డిఫెన్సు సెక్రటరీ అయిన మిస్టర్ ఆగిల్వీ క్రిమినల్ లా బిల్లుకు సవరణ తెస్తూ ఇలా చెప్పాడు.

"గత 18 నెలలోను, ఆర్మీలలో చేరవద్దని, చేరినా తిరగబడమని కొందరు ఉపన్యాసాలివ్వడం ప్రభుత్వం గమనించింది. ఉపన్యాసకుల ఉద్దేశ్యం శాంతిని కోరడముగాదు. బ్రిటన్ పాల్గొనే ఏయుద్ధంలోనూ, ఎవరూ చేరకుండా చేయడానికే. అలాంటి వారిని శిక్షించడానికే ఈ బిల్లు."

ఈ బిల్లులోని విషయాలు ఉల్లంఘించిన వారికి రెండేండ్లు శిక్ష లేక జరిమానా, లేక రెండూ విధించవచ్చు. ఈ బిల్లు కాంగ్రెస్ సభ్యులు తీవ్రంగా ఎదిరించినా, జిన్నా ద్రోహం వలన కేంద్రసభలో ప్యాసయింది. ఇదివరకున్న అగ్నిలో ఆజ్యం పోసినట్లయిందీ బిల్లు. ఇదివరకున్న నిర్బంధ పరంపరలను చూడండి

"మిలటరీ, నౌకా, విమాన, పోలీసు సర్వీసులలో చేరదలచుకొన్న వారిని,చేరవద్దన్నా—ప్రోత్సహించినా—ఒక సంవత్సరం శిక్ష లేక జరిమానా లేక రెండూ

(క్రి. లా. అమెండుమెంటు ఆక్టు)

★

ఆఫీసర్నుగాని, సైనికునిగాని, నావికా సైనికునిగాని, వైమానికునిగాని, పోలీసు ఆఫీసర్నుగాని, అతని విధిని నెరవేర్చకుండా ప్రోత్సహించే వ్రాతలు వ్రాసినందుకు—

—సెక్యూరిటీగాని, ప్రెస్ గాని లాక్కోవడం [ఇండియన్ ప్రెస్ (ఎమర్జన్సీ పవర్సు) ఆక్టు]

★

సైనికుని, ఆఫీసర్‌ను, నౌకా సైనికుని, వైమానికుని, పోలీసును—వీరిలో ఎవరినైనా—విధినుండి తప్పించుటకు ప్రయత్నించినా, లేక తిరుగుబాటు తెచ్చినా—

—ఉరి (తిరుగుబాటు జరిగితే) లేక యావజ్జీవశిక్ష, లేక 10 ఏండ్ల శిక్ష, జరిమానా,

(ఇం. పీ. క్రో. 131 & 132 సెక్షన్లు)

★

తన విధిని చేయకుండా ద్రోహం చేయడానికి ప్రోత్సహించినందులకు—

—2 ఏండ్లు శిక్ష లేక జరిమానా లేకరెండూ—

(ఇం. పీ. కో. 135 సె.)

★

పై అధికార ఆజ్ఞలను తిరస్కరించినందులకు—

—6 నెలల శిక్ష లేక జరిమానా లేక రెండూ

(ఇం. పీ. కో. 138 సె)

★

తన విధిని మాని పారిపోయివచ్చిన వానిని దాచినందులకు—

2 ఏండ్ల శిక్ష - జరిమానా - లేక రెండూ

(ఇం. పీ. కో. 36 సె)"

★

ఈ విధంగా అమానుషమైన చట్టాలతో మన ప్రాణాలను బలిగొంటానికి ఉచ్చులు బిగించుక కూర్చున్నది ప్రభుత్వము.

(మిగతా 22 వ పేజీలో)

చీనా రోదనం

రచయిత:

త్రిపియోకోవ్

అనువాదం:

శ్రీ కృత్తివాసతీర్థులు

(నవ్యసాహిత్య పరిషత్తు)

(గత సంచిక తరువాయి)

కార్టీలియా (సూక్ష్మంగా తెలివిగా)

కొందరు అనాగరిక ప్రజల్లాగ!

బ్రూచ్ లే సతి

కార్టీలియా! లెఫ్టినెంట్ దగ్గర అలా మాటాడతావు సిగ్గులేదూ?

కాపర్

అయినా ఫరవాలేదు. నేను ఖులాసాగా విని ఊరుకుంటాను.

బ్రూచ్ లే సతి (భర్తతో)

దొరగారు ఒప్పుకుంటారండి సందేహంలేదు.

బ్రూచ్ లే (భార్యను అనుకరిస్తూ)

ఓం తప్పక ఆయన అంగీకరిస్తారు. పందెం? ఆయన ఒప్పుకుంటారు. (భర్త బట్టతలమీద భార్య చెమట తుడుస్తూ) పాపం మహాశ్రమపడ్డారు. ఎక్కువపనితో అలసిపోయారు. ఏముంది మీకు పొట్టి యెముకలూ, తోలూ!

బ్రూచ్‌లే (కార్టీలియాతో నాట్యం చేస్తున్నప్పుడు అష్‌లేతో) మీరు తాయ్‌లీకి అమ్మలేరు. తాయ్‌లీ మమ్మల్ని మోసం చేస్తాడు. దగ్గర పైసాలేదతనికి. ఇరవై నాలుగేళ్ళనుంచీ ఈదేశంలో పాతుకు పోయాను. నన్ను నమ్మండి.

అష్ లే

కావచ్చు - అయితే తాయ్‌లీ ముందురొఖ్ఖం చేతిలో పడేస్తాడు. ఈ దేశస్థులలో వాడు జమీన్‌దారు.

(నాట్యం ఆపేస్తారు)

కార్టీలియా

అష్‌లేగారూ అమెరికన్‌నృత్యం దివ్యంగా చేస్తారే! అదంతా ఈదుతున్నట్లు వుంటుందే?

అష్‌లే (ఆమెమాట వినక)

నాకు భయం. ఈదలేను.

కార్టీలియా

ఏమి మూర్ఖుడు.

కాపర్ (బ్రూచ్‌లేసతితో)

కార్టీలియా అవతలకి నడిస్తే నయం ఇక్కడ వుండడంకన్న.

బ్రూచ్ లే

షాంగ్‌హేలో 40 వంతుల రొఖ్ఖం, ఇప్పుడు 60 వంతులుఇస్తాను.

అష్ లే

డబ్బంతా ముందు చేతులో పడవేసి మరీ మాట్లాడాలి.

కెప్టెన్ (కాపర్‌తో)

అతనికి కొంచెం విస్కీ పొయ్యి.

బ్రూచ్ లే (గ్లాసుఎత్తి)

నూటికి అరవయ్యోవంతు రొఖ్ఖం చేతులో పెడతాను. అందుకోసం ఖమ్మని సారా తాగుదాము.

అష్ లే

(గ్లాసెత్తి గడియారం చూస్తాడు. గ్లాసు కిందపెట్టి వేస్తాడు) వెళ్ళిపోవాలి. వేళయింది. క్షమించండి.

కెప్టెన్

క్షణం ఆగు. బోటువాడు ఏర్పాటుచేసి తెస్తాడు.

అష్ లే

మరేం ఫరవాలేదు. బోటుఏర్పాటు చేసుకొంటాను.

బ్రూచ్ లే (నవ్వుతో)

అరవయ్యోవంతే కదూ డబ్బియ్యడం?

అష్ లే

నూటికి నూరువంతులు డబ్బుచెల్లించు ఆలస్యం పనికిరాదు. మాషాహంకార్లదగ్గిర. నన్ను. క్షమించాలి మంచిది. శలవు.

(బయలు దేరును)

బ్రూచ్ లే

(చప్పట్లు కొట్టి) 75 వంతులు సొమ్ము చ్చేటట్టు!

అష్ లే

నూరువంతులు ఇవ్వాలసిందే. (వెళ్ళిపోతాడు. పైనున్న కెప్టెన్ వంతెనమీద కనపడతాడు)

కెప్టెన్

మంచిది.

బ్రూ సతి

అమ్మో భయంకరం ఆముఖం!

కార్టీలియా

వాడు శుద్ధమూర్ఖుడు, అవునుగాని నేను చాలాసేపు నృత్యంలో మడమలమీదే వున్నాను.

కాపర్

అష్‌లే పాదాలు మహాబరువు!

బ్రూచ్ లే

మీ ఆంగికాభినయం నాబుర్రకెక్కదు. నాఖాతాపోయి నేను విచారిస్తున్నాను.

కెప్టెన్

వెళ్ళి అతనికి బోటు తెప్పించు. (కాపర్ నిష్క్రమణ. అమెరికావాడు అష్‌లేను కలుసుకొంటాడు. వంతెనమీద రెండుదృశ్యాలు గోచరమవుతవి.)

కాపర్ (వంతెనమీద నదివైపు)

ఏయ్! అక్కడికి నీబోటు తీసుకురారా!

(బోటువాడు 'ఛీ' వెనక్కు తిరిగి ఏదో చైనాభాషలో అంటూ చప్పట్లు కొడతాడు తక్కిన బోటువాళ్ళను ఉద్దేశించి అంతావింటారు.)

అష్ లే (అదుర్దాగా)

వాడేమంటున్నాడు చైనా భాషలో?

కాపర్

నాకు వినపడలేదు. (నదికేసితిరిగి మళ్ళీ) ఏయ్! కుర్రాడా! ఎక్కడికి పోతావురా?

కుర్రవాడు (లోపలికి నడ గెత్తుతూ)

అయ్యాందొరా!

కాపర్ (బోటు కళాసుకేసి చూపించి)

తక్షణం ఈ పడవనున్న పిచ్చైన దగ్గిరికి బోటు తెమ్మని ఆకళాసుతో చెప్పు.

చైనా కుర్రవాడు (చైనా భాషలో కేకలు వేస్తాడు. రెండు చేతులూ కలిపి గొట్టంవలె పెట్టి)

అయ్—గీ గీ గెయ్—యూలీ సంపన్!

(బోటు కళాసు జవాబిస్తాడు)

కాపర్

వాడేం చెప్పాడు?

కుర్రవాడు

వాడు రానంటున్నాడు. ఆ మెరికా దొర అష్‌లేగారు కళాసుకు తిన్నగా కూలీ ఇయ్యలేదట. పైగా దొరగారు వాణ్ణి కర్రుచ్చుకొని ఉలికారట.

అష్ లే

అంతా పాడయిపోతున్నారు. వెధవ కూలీ ముఠా!

రైతులోకం

చెర్వుపల్లె పోలీసు జులుం విచారణ.

జి. సి. కొండయ్యగారు యిట్లు వ్రాయుచున్నారు:

చెర్వుపల్లె (ఆత్మకూరు తాలూకా) పోలీసుల లంచాలను గురించి. మే 12 వ తేదీన కాంగ్రెసు మీటింగును భగ్నం చెయ్యడం. పాఠకులు యిదివరకు చదివేవున్నారు. అయితే యీ పోలీసులు మీటింగు పాడుచేసి బందబూతులు తిట్టడం యివిఅన్నీ పత్రికల్లో వచ్చిన తర్వాత సూపర్నెంటాఫ్ పోలీసు ఆత్మకూరు తాలూకా సర్కిల్ వెంకటేశ్వరరావుగార్ని విచారించమన్నారనీ. వీరు జూన్‌నెలలో చెర్వుపల్లెకు విచారణకుపోయిరి. పోతూనే రైతుల కొంతమందిని పిలచి. మీటింగు కేసు సంగతేమని అడిగిరట. రైతులలో చెర్వుపల్లె సబ్‌యినస్పెక్టరు అంతకుముందు చెప్పవద్దని చెప్పివుండినా రైతులు లెక్కచేయక సర్కిల్‌తో జరిగింది జరిగినట్లు చెప్పితే. సర్కిల్ యినస్పెక్టరు వొప్పుకోలేదట. రైతులను యీక్రింది వాక్యాలతో బెదరించారట. మీరు చెడిపోతారు మీటింగులో తిట్టించి చెప్పితిరా మీతారు తెంచుతా యీ కాంగ్రెసువాండ్ల మాటలు విన్నారంటే మీకొంపలు పాడైపోతయి. నేనుండగా యేవిషయమైనా కొండయ్యతో యెందుకు చెప్పుతారు? కాంగ్రెసువారు అమ్మా. అబ్బకు తిండి బెట్టరు. యింట్లో వాకింట్లోపడిలి, పల్లెలమ్మట రైతులను ఆశ్రయించి రైతుల దగ్గర లంచాలు తీసుకొని అవిచేయిస్తాము యివి చేయిస్తామని మిమ్మల మోసగించి. ఆఖరున మిమ్ముల జైల్లోపెట్టిస్తారు. అని యింకా ఏమేమో పలికేరట రైతులను బెదరింపులుచెప్పి యేవో స్టేటుమెంటువ్రాసి, దానిపై కొంత మందిచేత వేలిముద్రలు వేయించుకొన్నాడట. వేలిముద్రలు వేస్తుండగనే, యిక మీసంగతిచెస్తా. మిమ్ము పయిసగా అనుమానం క్రింద సి. బి. ఆస్టులోచేర్చి వరసగా జైళ్ళకు పంపిస్తా. మేము మిమ్ముల కొట్టకూడదా. దొంగపనులుచేస్తా కొట్టితే దెబ్బలు తినాలి. కొట్టమని మాకు పైనుంచి ఆర్డర్లు వున్నవి. కాబట్టి మాయిష్టమొచ్చినట్లు తంతాము. చాకలివానికేసు మళ్ళీ విచారణజరిపించి జైల్లో వేయించకపోతానా అని చెప్పిపోయాడట. మీటింగు కేసు యిప్పటికి యేమీకాలేదు. నెల్లూరు జిల్లా కాంగ్రెసువారికి రైతులు జరిగింది జరిగినట్లు తెలియజేసారు. అయినా యేమీ తేల్లేదు. చాకలివాని కేసు (కావలెనని చోరీకేసు అచట్టి అతనిపైమోపిరి) తేల్లేదు అని యిదివరకు విడిచిపెట్టి వుండి మీటింగు కేసు జరిగిన తర్వాత రైతుల బెదరించనూ కాంగ్రెసును రైతులనుసరించకుండా చేయను. మళ్ళీ కేసు వారిపైపెట్టి విచారణ తతంగం జరుపుచున్నారు. ముద్దాయిల నందరినీ జైల్లో వేసివున్నారు. కాంగ్రెసువారి మాటవినబట్టి మీపై యిట్లాంటి కేసులు పెట్టుతాము తెలుసా అని అంటున్నారు పోలీసులు. ఖుది యెక్కడి వుపద్రవమురా దేవో అని రైతులు. మాకు కాంగ్రెసొద్దూ గీంగ్రెసువొద్దు పొమ్మంటున్నారు. నేను జూలై 22 వ తేదీ చెర్వుపల్లెకుపోయి ఒక రైతు యింట్లోకూర్చొనివుండగా పోలీసులు ఆరైతును యేదో బెదిరించి మీయింట్లో అన్నం పెట్టకుండా మీయింటో లేకుండా నన్ను తరిమెయ్యమనిచెప్పగా ఆరైతు భయపడి నన్ను బ్రతిమిలాడి అయ్యా మాయింటికిపడ్డి వద్దు పొమ్మని సాగనంపేసు. యీవిధంగావున్నయి పోలీసు చర్యలు. యీ పోలీసుల దుండగా లెదుర్కొని రైతుల భయం తీర్చాలంటే రైతులు విరివిగా కాంగ్రెసుపైపుకు మళ్లించాలంటే జిల్లా కాంగ్రెసువారు ఆత్మకూరు తాలూకా కాంగ్రెసువారు ధైర్యంగా యీపోలీసు చర్యల అరికట్టంది గాని లాభంలేదు. అది కాంగ్రెసువారు గమనిస్తా రనుకొంటా.

* * *

గుంటూరు, తెనాలి తాలూకాల రైతుల విజ్ఞప్తి.

ముసునూరు భార్గవరావుగారు యిట్లు వ్రాయుచున్నారు:—

కృష్ణా వెస్టున్న డివిజను హై లెవెల్ ఛానలు క్రింద పెద్దపల్లపూడి. చిలూవూరు కందంరాజు కొండూరు వగైరా గ్రామముల తాలూకుభూములుకొన్ని మెరకలైనందున ఆయకట్టులో చేర్చబడక అప్పటిలో సాగు చేయక వదలిపెట్ట బడినవి. సదరు భూములను లో లెవెల్ చేసినయడల ఆయకట్టులో చేర్చబడునని స్పెషల్ డ్యూటీవారు రైతులలోచెప్పియున్నారు. సదరు ఆఫీసర్లు మాటల ప్రకారం పై దెల్పిన గ్రామముల రైతులు కొంతమంది వారితాలూకు భూములను యకరం 1కి రు 200—0—0 ఖర్చు చేసి లో లెవెల్ చేసికొని సదరు విషయమును అధికారులకు తెల్పుకొనగా వారు ప్రస్తుతము సదరు భూములను ఆయకట్టులో చేర్చుకొనబడదని తెలియజేయుచు నుపరి సద రాభూములను సాగుచేసిన యడల రెట్టి తీర్వాలు విధింపబడునని గ్రామములందు దండూర వేయుట రైతులలో మిగుల ఆందోళనకు కారణమైనది.

మరియు యిటుల వసూలు చేయుట రైతులను పీడించుటయే యగును.

కనుక రెవిన్యూ మంత్రిగారిని తీర్వలు రైతులవద్దనుండి వసూలు చేయకుండునట్లు చేయవలయు ననియు పబ్లిక్ వర్క్సు మంత్రిగారిని సదరు భూములను మొదట స్పెషల్ డ్యూటీవారు చెప్పిన విధముగా ఆయకట్టులో చేర్పించవలెననియు. యీ ప్రాంతముల రైతులు ఆయా మంత్రులను ప్రార్థించుచున్నారు.

* * *

కోవూరు తాలూకా తహసీల్దారు వైపరీత్యం

కోవూరుతాలూకా రైతు సంఘాధ్యక్షులైన బి. శేషయ్యగారు యిట్లు వ్రాస్తున్నారు:—

కోవూరు తాలూకా బుచ్చికాగుల్లు గ్రామ రైతులు ఫారెస్టువల్ల పడుచుండిన బాధలను చెప్పుటకు అ రైతుల తరపున తే 4-7-39 ని కోవూరుతాలూకా తహసీల్దారువద్దకు వెళ్ళి కొన్ని సంగతులు చెప్పినతర్వాత నీకు సంబంధములేని విషయాలను యెందుకు మాట్లాడుతున్నావని అడుగగా నేను కోవూరుతాలూకా రైతు సంఘ అధ్యక్షుడను కాబట్టి రైతుల కష్టాలను తెలియజేయుటకు వచ్చితినని చెప్పితిని. నాతో మాట్లాడుటకు నీకు అర్హత లేదని బయటకు వెళ్ళిపొమ్మని నీచంగా మాట్లాడిరి ప్రధానమంత్రి రాజగోపాలాచారిగారు ప్రభుత్వ ఉద్యోగులతో ప్రజలు కలసి మెలసి వుండాలని చెప్పినదానికి కలిగిన ఫలితము కాబోలునని యెంచుచున్నాను.

సిపాయి జీవితం

(5 వ పేజీ తరువాయి)

పూర్తిచేసి బయటికివస్తే పెన్షన్ వస్తుందని కొందరిభ్రమ. ఇప్పుడు. 'పెన్షనర్ల' స్థితి మనం చూడడం లేదా? మొగుడుతింటే పెళ్ళానికి లేదు పెళ్ళాంతింటే మొగుడుకుండదు. మిలిటరీ సర్వీస్ అవడంతోనే 'సివిల్'లో యిద్యోగాలు చెయ్యవచ్చునని కొందరు ఆశపడతారు. పూర్వం అక్కడక్కడ ఎవేవో చిన్న చిన్న యిద్యోగాలు యిచ్చినా ప్రస్తుతంలో యిచ్చేవి బంట్రోతు యిద్యోగాలు పెద్ద శిఫార్సువుంటే రిజర్వు పోలీసువని అంతకు మించి ఎక్కడా కానరాదు. దానికికూడా విపరీతమైన పోటీ. మిలిటరీ 'క్వాలిఫికేషన్'. అంటే ప్రస్తుతం ఏమి విలువలేదు. ఇక దరఖాస్తు భూములు. ఎందుకూ పనికిమాలిన పుంతలు. అడవులు. విశేషముగా పనిచేసిననే గాని ఉపయోగించని చెరువులు మొదలైనవి. వాటిఖరీదుతో సమానంగా ఖర్చుపెట్టి పాట్లుపడితే నూటికి ఏ ఐదుగురికో అక్కడక్కడ యిచ్చేరు. కాని యీమధ్య అదీలేదు. సైన్యంలో పనిచేస్తే పెద్ద గౌరవమని. ఉద్యోగస్థులు మర్యాద చేస్తారని కొందరభిప్రాయము. కాని యీనాడు ఎవరికెంతెంత గౌరవమున్నదో వేరే చెప్పనక్కరలేదు.

బందిఖానా జీవితమే

మిలిటరీ నిర్బంధ శాసనాలు జైలువాట్ని మించుతాయి. నలుగురు సమావేశమై మంచి చెడ్డలు చర్చించుకొనుటకు గాని. పుస్తకాలు పత్రికలు చదువుకోడానికి గాని. వ్రాసుకో దానికి గాని తీరికే యుండదుగా? తీరిక చేసుకొన్నను అట్లు చేయుటకు వీలులేదు. సిపాయికిచ్చే పుస్తకాలు. పత్రికలు కన్నజైళ్ళలోని ఖయిదీలకిచ్చేవి చాలమెరుగు. అంటే మిలిటరీ లైబ్రరీలో నుంచి పుస్తకాలుండవనిగాదు. అవి అన్ని బ్రిటీష్ ఆఫీసర్ల కొరకు మాత్రమేగాని భారతీయునికి కంటితో చూచేభాగ్యముకూడ లభించదు. ఖానీ స్వయంగా తెప్పించుకొని పుస్తకాలు పత్రికలు చదువుకుందా మంటే పట్టుకొని శిక్షిస్తారు. ఎప్పుడూ ఆవరణదాటి అడుగుబెట్ట కూడదు. ఎట్టకేలకు ఏడాదికి ఒకటి లేక రెండు పర్యాయములు పరిమిషన్ యిస్తే 'నమోనా' జంతువులాగ తయారై. ఆఫీసర్లచే పరీక్ష చేయించుకొని నమోనా పద్ధతిని నడచివెళ్ళి ఒకటి లేక రెండు గంటలు కాలములో తిరిగివచ్చి చేరుకున్నట్టుల రిపోర్టు యివ్వాలి. తనకంటె 'సీనియర్ల'యిన తన హోదావాళ్ళు ఎప్పుడు ఏపని చెప్పితే ఆపని కుయ్. కయ్ మనకుండాచెయ్యవలసిందే. అది అన్యాయమైతేకూడ ఫిర్యాదు చేయకూడదు. చేస్తే వినేవారుకూడ వుండరు.

చీటికి మాటికి చివాట్లు. బూతులకు తోడు తరచు 'ఎక్సట్రాడూటీ. ఫెటేగ్ మార్చింగ్ ఆర్డర్. కన్‌ఫైన్‌మెంట్ లైన్సు.' కొంచెము పెద్ద తప్పయితే "రిగరస్ ఇంప్రిజన్‌మెంట్" (కఠినశిక్ష) అదేమూడు మాసముదాటితే 'సివిల్ జైల్' మొదలగు శిక్షలు విధిస్తుంటారు శిక్షలలో పెట్టుబాధలు చెప్పశక్యముగాదు ఖయిదీలను పెట్టే బాధలకెన్నో రెట్లు. వీటికితోడు జరిమానాలుకూడా యుంటాయి.

'మిలిటరీ'ఉద్యోగుల నిరంకుశత్వము మచ్చుకైనా 'సివిల్'లో చూడము. దేనికైనను అడ్డు చెప్పకూడదు. ఏమిచెప్పినా సరే "అచ్ఛీ బాత్ సాహెబ్" అనవలసిందే. ఉద్యోగస్థుల అన్యాయాలు ఎవరితోను రిపోర్టు చెయ్యకూడదు. చేస్తే ఎవరూ వినరు. విన్నప్పటికి చెప్పిన సిపాయికే దెబ్బ. ఆఫీసరు కనుపించినప్పుడల్లా. ఆఫీసరు దగ్గరకు వెళ్లినపుడు. అతని దగ్గర నుండి వచ్చేటప్పుడు. ప్రక్కనుండి వెళ్లేటప్పుడు 'నమోనా' ప్రకారం పొజిషన్‌గా 'సెల్యూట్' చెయ్యాలి. ఎప్పుడైనా పొరపాటు పడితే శిక్ష తప్పదు.

దురలవాట్లు

మిలటరీలో ఏది నేర్చుకున్నా. నేర్చుకోకపోయినా నూటికి 99 మంది తప్పకుండా త్రాగుడు నేర్చుకుంటారు పేరుకు రిక్రూట్ త్రాగకూడదనీ. సిపాయి అంతకు పై 'రేంకు' వారు రోజు 1కి 2 గ్లాసులకు మించి 'బీర్' త్రాగకూడదని నియమమున్నా అచ్చట బాధలన్ని మరచిపోడానికి డబ్బు చిక్కినంతవరకు విశేషంగా త్రాగుతారు. తమ జీతాలు చాలక యిండ్లవద్దనుండి తెప్పించుకొనికూడా త్రాగుతారు. ఒక్క త్రాగుడే గాదు. వ్రాయడానికి వీలులేని ఎన్నో దురభ్యాసాలకు నిలయం-సామ్రాజ్యవాదుల సైన్యం.

దరఖాస్తు 'ఫారమ్' మీద ఎట్టి జాతి మత భేదములు పాటించకూడదనియున్నా. ఆచరణలో ప్రభుత్వమే జాతి మత భేదాలుకల్పిస్తుంది. పంజాబీ హిందువులు. శిక్కులు. మద్రాసీ హిందువులు. మద్రాసీ మహమ్మదీయులు. క్రిష్టియనులు అనేక తెగలుగా ప్రతిచోట విడదీస్తారు. మతమనే పిచ్చి బాగుగా ఎక్కుటకై సిపాయికి నెలకు 8 అణాలుకు తక్కువగాకుండా వసూలు చేసి. మసీద్, మందిర్, చర్చి గురుద్వార్‌లు నిర్మించి ప్రార్థనలకై నిర్బంధముగా పంపుతారు.

సిపాయిలకు రాజకీయా లేమీ తెలియవు. తెలియ కూడదు. సైన్యంలో చేరక ముందుగాని, చేరిన తరువాతగాని రాజకీయాలతో ఎట్టి సంబంధము వుండరాదు. అట్లు కలిగియున్నారనే అనుమానంవొస్తే పెద్దనేరముగా యెంచబడును. సిపాయిలలో ఎట్టి రాజకీయ చైతన్యము కలుగకుండా కనిపెట్టి చూస్తుంది ప్రభుత్వము. ఎందుకొరకు ఎవరితో పోరాడుచున్నాము. ఎందుకొరకు ఏపని చేయుచున్నాము. అనే సంగతులు తెలియకుండగనే సైనికులచే యంత్రములోని పనిముట్లవలె పనిచేయిస్తారు.

ఈ బాధలన్ని గుర్తించి. ఏదోవిధముగ బయటబడదామంటే. ఆరోగ్యముగా నున్నంత కాలము. పెద్దశిక్ష పడనంతకాలము యీవలికి వచ్చుటకు సాధ్యముకాదు. అనేకులు అనేక శరీరబాధలున్నాయని. యింటివద్ద బాధలున్నాయని రకరకాల ప్రయత్నాలు చేస్తారు. కాని విముక్తిపొందుట దుర్లభం. ఒకసారి అవలలో చిక్కుకుని తిరిగి అనరకము నుండి బయటపడడమంటే పునర్జన్మ ఎత్తడమే!

నేటి ప్రపంచం

(13 వ పేజీ తరువాయి)

ధృఢమైనది"'అని అన్నాయి. కాని జనరల్ ఫ్రాంకో "స్పెయిన్ తటస్థత వహించుతుంది యుద్ధంవస్తే" అని అన్నాడు. అవసరం వచ్చినపుడు. ఆర్థిక, మిలటరీ సంధి ఇటలీ స్పెయినులు చేసికొంటాయి అని ఇటలీ పత్రికలు వ్రాశాయి. సీనర్ గయాడాకూడ సియానో స్పెయిన్ వెళ్లడంవలన మంచి ఫలితమే గల్గిందని సంతోషం వెలిబుచ్చుతున్నాడు. ఇటాలియన్ విదేశశాఖ ఇలా ప్రచురించింది. "ప్రజాస్వామ్య దేశాల వ్యతిరేకులలో స్పెయిన్ కలిసిపోయింది." ఇంతేగాదు. జనరల్ ఫ్రాంకోకు సియానో "ఇటలీ మీతరపున ఉంటుంది." అని తంతినిచ్చాడు.

ఇటలీ ఇంతగా స్పెయిన్‌ను పైనబడి కావిలించుకోడందేనికి? బ్రిటిన్ ఫ్రాంసుల వలలో పడకుండేమోనని. స్పెయిన్ మరోయుద్ధానికి తయారుగా లేదు. ఇప్పటికే 5 లక్షలమంది



రష్యాలో తల దాచుకొంటున్న పాషనారా

పూర్వపు ప్రభుత్వం తరపున పోరాడినవారు జైళ్ళలోఉన్నారు. ఇంకా గ్రామాలలో ఫ్రాంకోకు ఎదురుతిరుగుతూనే ఉన్నారు ప్రజలు. బాంబులచే నాశనమయిన దేశాన్ని పునర్నిర్మించడానికి ధనంకావాలి. పెట్టుబడిపెట్టడానికి బ్రిటన్ ఫ్రాంసులు తయారుగా ఉన్నాయి. ప్రైగా జక్ బంగారాన్ని హిట్లర్‌కు అప్పగించినట్లుగానే జనరల్‌ఫ్రాంకోకు స్పానిష్ పూర్వప్రభుత్వంవాడుకొన్నబంగారాన్నిఇచ్చివేయడానికి ఫ్రాంసు అంగీకరించింది. ఇంతేగాక ఫ్రెంచి క్యాంపులలో తలదాచుకొంటున్న స్పానిష్‌వారిని 50 వేలమందిని ఫ్రాంకోకు అప్పగించడానికి ఫ్రాంసు అంగీకరించింది. ఈవిధంగా ఫ్రాంకోను ఫ్రాంసు బుజ్జగిస్తున్నది.

స్పెయిన్‌లో. ఇటలీ జర్మనీల పెత్తనానికి ఇష్టపడని కొందరు సైన్యాధిపతులున్నారు. (1) జనరల్ క్వీపోడిలానో. ఇతను 'గర్వపోతుగా' మాట్లాడని కమాండర్ ఇన్ చీఫ్ పదవినుండి తీసివేశారు సియానోకు స్వాగతం ఈయడం ఇతనికి ఇష్టంలేదు. (2) జనరల్ యాగ్వే ఇతనికి ఇటలీ జర్మనీల పెత్తనము ఇష్టంలేదు. పూర్వము స్పెయిన్ యుద్ధములో రిపబ్లికుల అప్రతిహత సాహసానికి మెచ్చుకొన్నాడు. వారిద్దరూ అరెస్టు చేయబడ్డారు. (3) జనరల్ ఫ్రాంకో బావమరిది సీనర్ సూనర్. ఇతను పూర్తిగా స్పెయిన్ డిక్టేటర్ అనవచ్చు. జర్మనీ ఇటలీల ఫెసిస్టు పద్ధతుల ననుసరించి ఏర్పడ్డ 'ఫెలాంగిస్టు' పార్టీని సమర్థించుతాడు. (4) జనరల్ అరండా. ఇతను బ్రిటన్ ఫ్రాంసులలో స్నేహము వాంఛించుతాడు. అరండాయేగాక, జనరల్ సోల్చాగా, మాస్కార్డో అను సైనిక నాయకులుగూడ ఇటలీకి వ్యతిరేకులే. ఈమధ్యనే జర్మనీకి వెళ్లివచ్చిన అరండా. బ్రిటన్‌తో తాము స్నేహం వాంఛించుతున్నామని తెల్పాడు. 'ఫ్రాంకో' రాజకరిక ము తిరిగి స్థాపించాలనే రకము. కాని అతని బావమరది సీనర్‌సూనర్ ముఠాకు అది ఇష్టంలేదు. రాచరికపు పార్టీనాయకుడగు డ్యూక్ ఆఫ్ డి మూర్కో. పూర్వపురాజు అల్ఫాంజోవద్దకు రాయబారానికి వెళ్లాడని వార్త. కాని సూనర్ ఉన్నంతవరకు, ఫెలాంగిస్టు పార్టీ ఉన్నంతవరకు దీనికి సమ్మతించరు. స్పెయిన్‌లో జరిగిన ఈ అరెస్టులను, విభేదాలను పట్టి అబద్ధమంటూ స్పెయిన్ ప్రభుత్వము త్రోసివేసింది, సీనర్ సూనర్ ఇలా ప్రకటించాడు.

"లానోతోవచ్చిన తగాదా సులభంగా, నెమ్మదిగా పరిష్కారం అయింది. యాగ్వేవీని అరెస్టు చేయడం అబద్ధం. నాతో చక్కని సన్నిహిత బుద్ధితో ఉన్నాడు." స్పెయిన్ ఎంత తటస్థంగా ఉండాలని తలచినా, ఇటలీ జర్మనీలు ఊరుకోవు. వచ్చే యుద్ధంలో ఫ్రాంసుకు వ్యతిరేకముగా దాన్ని ఉపయోగించాలని ప్రయత్నిస్తాయి.

5 లక్షలమంది రిపబ్లికులు జైళ్లలో మ్రగ్గడమేకాదు. ఈ మధ్యకొందరు పత్రికా విలేఖరులు ఉరితీయబడ్డారు. డాన్‌జూలియన్ బెస్టిరోకు 30 ఏండ్ల శిక్ష విధించారు. ఇతను మితవాద సోషలిస్టు. చివరరోజుల్లో స్పెయిన్ ఓడిపోతుందన్న భయంతో, విద్రోహం చేశాడు. కాసాడోతో కలసి మాడ్రిడ్‌ను అప్పగించాడు. అయినా అతనికి శిక్ష తప్పలేదు. అతడు శిక్ష పూర్తిచేసేటప్పటికి బ్రతికి ఉంటే—99 ఏండ్లు నిండుతాయి. సగౌరవంగా రిపబ్లికన్ నాయకుల వలెనే ఇతర దేశాల్లో తలదాచుకొన్నా బాగుండేది. ద్రోహం చేయడంకన్న.

అమెరికాలో పర్యటనం ముగించికొని. నెగ్రిన్ (పూర్వపు ప్రధాని). డెల్‌వాయో (విదేశమంత్రి) ప్రీటో (న్యాయశాఖామంత్రి) పారిస్ వచ్చారు కబాలెరో, బ్లూమ్సబరీ (లండన్) లో ఉంటున్నాడు. పాషనారా, సోవియటు రష్యాలో ఉంటున్నది.

టిరాల్ సమస్య

జులై 11 వ తేదీన ఒక వార్త వచ్చింది. టిరాల్‌లోని విదేశీయులను వెళ్లగొట్టుతున్నారని' దానికి కారణం రాజకీయమూ, ఆర్థికమూ, అని కొన్ని పత్రికలు అన్నాయి. సీనర్ గయాడా "ఇందులో వెళ్లగొట్టడం ఏమీలేదు. వెళ్లిపోతున్నారు" అని అన్నాడు. వెళ్లగొట్టబడిన విదేశీయులలో ఇంగ్లీషు, డచ్, స్విస్ దేశస్థులున్నారు (జర్మనులుగాక.) జర్మనులను జర్మనీకి పంపించడానికి అంగీకరించాడు ముస్సోలినీ. టిరాల్ పూర్వచరిత్ర గమనించాలి.

టిరాల్ జర్మనీలోని ఒకభాగం జర్మనీకి దక్షిణంగా, ఇటలీ నెత్తిమీద ఉంటుంది 1767 నవంబరులో జన్మించి 'హోఫర్' అనే దేశభక్తుడు ఫ్రెంచివారినీ బవేరియనులను 3 సార్లు వెనక్కు తరిమాడు.

కాని 1810 జనవరిలో హోఫర్ పట్టుబడి, కాల్చి చంపివేయబడ్డాడు. నెపోలియన్ పతనముతో టిరాల్ మళ్లా ఆస్ట్రియాకుపోయింది ప్రపంచ యుద్ధానంతరం ఇది మళ్లీ ఇటలీకి చెందింది.

జర్మనీ భాష మాటాడువారు 225,000 మంది దక్షిణ టిరాల్ లోఉన్నారు. వారిని జర్మనీ పంపివేస్తున్నారు. ఈ అధికారాన్ని ధిక్కరించినవారిని ఇతరస్థలాలకు పంపుతున్నారు, కాని ఇంతమందినీ జర్మనీ తీసుకోడంలేదు. ప్రస్తుతం 6 వేల మందినే జర్మనీ తీసుకొంది. యుద్ధసన్నాహాలలో పని చేయించడానికే, "మీరు మా జర్మనుజాతివారు" అనే వంకతో హిట్లర్ తీసుకొంటున్నాడు. ఇటాలియన్ ఫాసిజం క్రింద బాధపడుతున్న ఈ టిరాలియనులను జర్మను తీసుకోకమేగాకుండా-



ముస్సోలినీ

ఈకార్యం ఏదో ఇటలీని ఉద్ధరించడానికి జరిగింది అన్నట్లు-ఇటలీనుండి ట్రీస్టీ (ఇటలీ) రేవును అడిగింది. దీనివలన మధ్యధరా సముద్రంలోకి జర్మనీ ప్రవేశించడానికి అవకాశం దొరుకుతుంది. కాని ఒక రాజకీయవేత్త ఇలా అన్నాడు.

"ట్రీస్టీను అమ్మడం అసంభవం. 10 సంవత్సరాలుగాదు—100 సంవత్సరాలుకాదు—ఒక్క నిమిషంకూడా దానిని ఇతరులకు ఈయం." కాని ఈయన మాటలను ముస్సోలినీ లెక్కచేస్తాడా? హిట్లర్ వత్తిడివలన ముస్సోలినీ, అంగీకరించాడు. ఇటాలియన్ ప్రభుత్వప్రకటన ఇలా వెలువడింది. "ట్రీస్టీరేవు స్వేచ్ఛా ప్రవేశము క్రింద (జర్మనీకి) ఉంటుంది. కస్టమ్సుఆఫీసు కూడా నెలకొల్పబడుతుంది ఆస్ట్రియాలోకి దిగుమతులకోసం ఈ రేవు ఉపయోగపడుతుంది"

స్విజర్లండు దేశస్థులకు మాత్రం కొంత నష్టపరిహారం ఇస్తుందట టిరాల్‌నుంచి వెళ్లిపోతున్నందుకు. టిరాల్‌సమస్యవలన ఇటలీ మరింత జర్మనీకి లొంగుపోతున్నదని తేలుతున్నది. ఇటలీలోని ఈక్రింది సామెత ఊరకే వ్యాపించిందా! "మనదేశంలో హిట్లర్ ప్రభుత్వం కంటె ముస్సోలినీ ప్రభుత్వమే బాగుండిరా!".

ఇలా, హిట్లర్, ముస్సోలినీని గుప్పెటిలో పెట్టుకొని బ్రిటన్ ఫ్రాంసులను బెదరిస్తున్నాడు. ఫ్రాంసు సరిహద్దులలో. డాంజిగ్‌లో యుద్ధ సన్నాహాలు జరుగుచున్నాయి. కాని ఆంగ్లో సోవియటు రాయబారాలు సఫలము కావంత వరకూ బ్రిటన్, పోలెండు రుమేనియాలకిచ్చిన హామీలు ఎందుకూ పనికిరావు.

ఆంగ్లో - సోవియటు సంభాషణలు

ఫెసిస్టు కుట్రదారుడైన బోనెటు మంత్రి, ఫెసిస్టు మిత్రుడయిన ఛాంబర్లేనులు ఏది ప్రకటించినా నమ్మశక్యముగాకుండా ఉంటున్నది. "ఇదిగో సంధి కుదిరింది. కొద్దిగా మాత్రము మిగిలింది." అని బోనెటు అన్నాడు మొన్న. ఈనాడు ఛాంబర్లేను "త్వరలో సంధికుదురుతుంది. ఈలోగా మిలటరీ స్టాఫ్ సంభాషణలు సాగించుతాం" అని మిలటరీ రాయబారుల పేర్లు ప్రకటించాడు. ఇలా ప్రకటించడం కొంత ముందు పోయినట్లప్పటికే గత చరిత్ర చూసుకుంటే ఇది, మరొక ద్రోహానికి ప్రజకళ్లల్లో దుమ్ము కొట్టడానికి అని తోస్తుంది. చైనాలో గావించిన ద్రోహానికి, ప్రజలలో ఆగ్రహము వృద్ధి అయింది. డాజింగ్‌ను సమర్పించే యెత్తులు ప్రజలకు తెలియకుండా కొంతసాహసించియైనా మిలటరీస్టాఫ్ సంభాషణల కంగీకరించాడు ఒకవేళ సోవియటుతో సంధి కుదిరితో అది ప్రజాభిప్రాయము వలన, ఛాంబర్లేను సలహాలను హిట్లర్ పెడచెవిని బెట్టి బాల్కన్ రాజ్యాక్రమణకు సంసిద్ధుడగుట వలననే.

నవశక్తి

జూలై

31 వ తేదీవరకు చేర్పించినవి.

	సం. చం.	½ సం.	విరాళాలు
విశాఖపట్టణం	3	3	
తూర్పుగోదావరి	5	1	4-0-0
పశ్చిమ గోదావరి	21	6	47-2-9
కృష్ణా	14	12	10-0-0
గుంటూరు	14	11	20-8-0
నెల్లూరు	67	2	20-0-0
ఇతరస్థలాలు	4	4	
	128	39	110-10-0

స్వరాజ్యం నా జన్మహక్కు

(7 వ పేజీ తరువాయి)

పేశముయింది. మాంటేగ్యూ – ఛెమ్స్ఫర్డు సంస్కారణ లను ఏవిధంగాసవరిస్తే భారతీయుల అంగీకారాన్ని పొందగలవో సూచిస్తూ ఒక తీర్మానం ఏకగ్రీవముగా ఆమోదించబడింది. ఈతీర్మానం ముస్లింలీగ్ వారుకూడా తరువాత అంగీకరించారు.

ఢిల్లీలో జరుగనున్న సాధారణ కాంగ్రెసుకు తిలక్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు కాని. ఆయన వేలంటైన్ షిరాల్ మీద పరువునష్టపు దావావేయడానికి ఇంగ్లండు వెళ్లడంవల్ల అధ్యక్షత వహించలేకపోయాడు. తిలక్‌ను వేలంటైన్ షిరాల్ "రాజద్రోహి" అని నామకరణంచేస్తూ పత్రికలలో వ్రాసినందుకు అతని మీద తిలక్ దావా వేశాడు. అందుకై ఇంగ్లండు వెళ్ళాడు అక్కడ లేబర్‌పార్టీ సభ్యులతో స్నేహం సంపాదించాడు. స్వరాజ్యపోరాటానికి వారు సహాయం చేస్తారని యితని విశ్వాసం. అందుకై వారికి 3000 పౌనులుకూడా యిచ్చాడట. కాని ఆశాభంగం కలిగి ది. మానసష్టపు దావాలోకూడా తిలక్‌కు వ్యతిరేకంగానే తీర్పు యిచ్చారు.

అమృతసర్ కాంగ్రెసు

ఇండియాకు తిరిగివచ్చి తిలక్ 1919 లో అమృతసర్ కాంగ్రెసుకు హాజరు అయాడు. రాజ్యాంగ సంస్కారణలను గురించి 5 గంటలసేపు కాంగ్రెసులో చర్చ జరిగింది. చివరకు గాంధీజీ. సి ఆర్. దాసు. తిలక్. బిపిన్‌చంద్రపాల్. మాలవ్యాలు ఒక రాజీకి వచ్చారు. ఇండియా గవర్నమెంటు చట్టాన్ని బాధ్యతాయుత పరిపాలనకొరకు ఆచరణలో పెట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

తరువాత రౌలట్ చట్టం. సత్యాగ్రహోద్యమం.వచ్చాయి. గాంధీజీ భారతరాజకీయాలలో నాయకత్వం వహించాడు. ఒక్క శాసనసభా బహిష్కారం తప్ప మిగిలిన కార్యక్రమం అంతటిలోను తిలక్‌కూడా ఏకీభవించాడు. కాని కార్యరంగంలోకి రావడానికి ఆరోగ్యం సరిగా లేకపోయింది. 1920 అగష్టు 1 వ తేదీన నెమోనియా వల్ల తిలక్ బొంబాయిలో మరణించాడు. ఈ విధంగా తిలక్ తన జీవితాన్ని దేశారాధనకు ధారపోసి ప్రజల మన్ననలకు పాత్రుడయాడు

గత ప్రపంచయుద్ధంలో బ్రిటిష్‌వారికి సహాయం చేయాలని కాంగ్రెసు నాయకులు నిశ్చయించారు సహాయం చేయకూడదని వాదించే నాయకులు తిలక్ వంటి ఏ నలుగురైదుగురో ఉంటారు. అందువల్ల భారతీయులకు "బాధ్యతాయుత పరిపాలన"యిస్తాం అని అప్పట్లో బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.భారతీయుల దాస్య శృంఖలాలు అలాగే ఉన్నాయి. అయితే. "గదర్" పార్టీవంటి విప్లవ సంస్థలు కొన్నిరహస్యముగా తిరుగుబాటుకు సన్నాహాలు చేశాయి. జర్మనీనుంచి ఆయుధాలతోను. ధనంతోను. స్టీమర్లుకూడా బయల్దేరాయి. కాని ఆ ఉద్యమంకొన్ని ప్రదేశాలలో మాత్రమే ప్రచారంలో ఉన్నందువల్ల. ప్రజల విశ్వాసం చూరగొనియున్న నాయకులు ఏమీ కలుజేసుకోనందువల్ల. ఆ ప్రయత్నాలన్నీ విఫలం కావడమే గాకుండా నిర్బంధవిధానం ఎక్కువయింది.

అట్టి పొరపాటు యీసారి చేయకుండా మన నాయకులు జాగ్రత్త పడతారా ?

నేడుకూడా యిట్టి పరిస్థితు లేదేశంలో ఉన్నాయి. యుద్ధం ఏ నిమిషాన్ని వచ్చి మీద పడుతోందో చెప్పలేము. 1917 లో కాంగ్రెసు నాయకులు బ్రిటిష్‌వారికి సహాయం చేసారుగాని నేడు. కాంగ్రెసు. యుద్ధవ్యతిరేక తీర్మానాన్ని అంగీకరించింది. అయినప్పటికీ, గాంధీజీ తన పూర్వపు వైఖరిని మార్చుకున్నట్లు తనపగరు శత్రువుయొక్క అపత్కాలంలో మనం స్వరాజ్య పోరాటం సాగించడం సత్యాగ్రహ ధర్మం కాదని ఇటీవల గాంధిగారు వ్రాసారు. కాని. భారతీయులు బ్రిటిష్ ప్రభుత్వం క్రింద ప్రతి నిమిషము ఆపత్తులో ఉన్నారనే విషయం గ్రహించక పోవడం విచారకరం.

ఇండియా దోపిడి

(18 వ పేజీ తరువాయి)

పెట్టుబడిదారుల వైఖరి

పెట్టుబడిదారుల ధన కాంక్షయే యుద్ధానికి ప్రోత్సహిస్తుంది. లక్షలకొలది మానవులు ఒకరి కుత్తుక లొకరు నరుక్కోడానికి కేపిటలిస్టులు (పెట్టుబడిదారులు) ఆయుధాలను సృష్టిస్తున్నారు. ఈ మానవ సంహారక కార్యంలో మన దేశీయ పెట్టుబడిదారు లెంతవరకు తోడ్పడుతున్నారు: కేంద్ర శాసనసభలో జరిగిన ప్రశ్నోత్తరాల వలన ఈ విషయం విశదమౌతుంది. 1938 ఢిల్లీ శాసన సభలో మనుసుభేదారు (కాంగ్రెసు) ఈ ప్రశ్నల నడిగాడు.

(1) ఇతరదేశాలనుండి ఆయుధసామగ్ర దిగుమతిని తగ్గించి, హిందూదేశంలో తయారైన వస్తువుల పైన ప్రభుత్వం ఆధారపడగలదా ? హిందూదేశ సామగ్రిపైన ఆధారపడగలగా ?

(2) డిఫెన్సు డిపార్టుమెంటుకూ. ఛాంబర్స్ ఆఫ్ కామర్సుకు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయా ? లేక ఏవైన ప్రత్యేక పరిశ్రమాధికారులకు. స్థానికంగా కావలసివచ్చు వస్తువుల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినవా ?

(3) వర్తకసంఘాల సహాయంకోసం ఈ విషయమై తమ పాలసీని తెలియజేసెదరా ?

మిష్టర్. ఆగిల్వీ ఇలా సమాధానం ఇచ్చాడు.

"ప్రభుత్వం, నేను గత సెప్టెంబరు 17 వ తేదీన సూచించినట్లు, సాధ్యమైనంత వరకు డిఫెన్సు సర్వీసులలో ఇండియా తనంతకు తానే సహాయపడేటట్లు చూస్తుంది. గవర్నమెంటు పాలసీ. హిందూదేశ వస్తువుల వప్లయిని ప్రోత్సహించుట, ఉపయోగించుట" మనుసుబేదారు మళ్ళా ఇంకొక ప్రశ్న అడిగాడు.

ప్రశ్న:—

"ఇదివరకు హిందూదేశములో తయారుచేయని ఆయుధ సామగ్రిని తయారు చేయడాన్ని గురించి. ప్రభుత్వం వద్దకు రాయబారం రావడానికి వీలుందా?"

సమాధానం: "తప్పకుండా." (1) మను సుబేదారు. బొంబాయి ఛాంబర్ ఆఫ్ కామర్సు ప్రతినిధి. కాంగ్రెసు శాసనసభ్యుడయికూడా.తమ వర్గ క్షేమాన్ని ఆలోచించి పై ప్రశ్నలు కుతూహలంతో అడిగాడు.

కాని ప్రజా పక్షము వహించి. కాంగ్రెసు యుద్ధ వ్యతిరేక తీర్మానాలను మనస్సులో పెట్టుకొని, ప్రశ్నలడిగే సభ్యులు లేకపోలేదు. ఆచార్య రంగాగారు ఈ క్రింది ప్రశ్నలడిగారు.

1. 1914–18 మహాయుద్ధములో అజ్మీర్‌లోను. మాతంగలోనూ 'షెల్ కేసు.లను తయారు చేశారా?

2. 1914–18 లో ఎక్కడెక్కడ ఆయుధసామగ్రి తయారు చేశారో. ఆ వర్కుషాపుల పేర్లు ఇవ్వగలరా?

3. అవసరము వస్తే, యుద్ధ సామగ్రిని తయారు చేయడానికి ఇండియన్ వర్కుషాపు లేవయినా తగి ఉన్నవా?

సమాధానము :—

1914-18 లో 'షెల్‌కేసు'లు బి. బి. సి. ఐ. రైల్వే వర్కుషాపు—అజ్మీరు—లో తయారు చేయబడినాయి. మాతంగ వర్కుషాపు (ఎ. ఐ. వి.) ఆయుధసామగ్రికి పనికివచ్చే అంత ఉపయోగపడలేదు ఆనాటికి ;

(ఈ సమాధానం తప్పు. మాతంగలోకూడ షెల్ కేసులు తయారుచేసారు.)

(2) ప్రతి ఇండియన్ రైల్వేవర్కుషాపూ. ఆయుధ సామగ్రికి కావలసిన భాగాలు తయారు చేయగలదు.

(3) ఆయుధసామగ్రికి తయారుచేసే. సన్నాహము రైల్వే వర్కుషాపులకు లేదు. కాని అత్యవసర సమయాలలో యుద్ధసామగ్రి చేయడానికి. ఉన్నవారిని ఉపయోగించుకోవచ్చు."

మన కర్తవ్యం

కాబట్టి. రైల్వే వర్కుషాపులనూ. ఇండియాలోని కొన్నిపరిశ్రమలను రాబోయే యుద్ధంలో ఉపయోగించుకొంటారనుట నిర్వివాదాంశం. మన పెట్టుబడిదారులు (కొందరు కాంగ్రెసు వారే) ఉత్సాహాన్ని చూపించుతున్నారు.

హిందూస్థాన్ టైమ్సు (దేవదాసు గాంధీగారు సంపాదకులు) యుద్ధం వస్తే. మన పరిశ్రమలు వృద్ధి అవుతాయని చంకలు గ్రుద్దుకొంది. యుద్ధ సమయంలో పనికివచ్చే మోటారు సామగ్రిని తయారు చేయాలని విశ్వేశ్వరయ్యర్ 'నేషనల్ ప్లానింగ్ కమిటీ'కి సూచనలిచ్చాడు. జవహర్‌లాల్ దానికి వ్యతిరేకముగా తీవ్రముగా పోరాడాడు.

ఈ పెట్టు బడిదారుల ఉత్సాహాన్ని తగ్గించాలంటే కాంగ్రెసు తీర్మానాలను విరివిగా ప్రజలలో ప్రచారము గావించాలి.

యుద్ధసామగ్రి తయారుజేసేదంతా రైల్వే కార్మికులు. ఇతర కార్మికులు. కార్మికులను సరిగా సంఘటన పరచి. ఆలిండియా జనరల్ స్ట్రయిక్‌కు సిద్ధపరచడము కాంగ్రెసు విధి. కార్మికనాయకుల విధి. గత ప్రపంచయుద్ధాన్ని మనస్సులో నిడికొని "ఒక్క పైసాను. గాని ఒక్కమనిషినిగాని సహాయం చేయకూడదు" అనే నినాదం ప్రచారం గావించాలి.

ప్రకటన

కావాలి !

మనుష్యులు కావాలి: !!

లక్షల కొలది మనుష్యులు తక్షణం కావాలి !

క్రొత్త పరిశ్రమ !

క్రొత్తది, అద్భుతమైనది, గొప్పది ఆశ్చర్యకరమైనది—ఈ పరిశ్రమ.

*

ఎప్పుడయినా నీవు నరక యాతనలు అనుభవించావా?

ఎప్పుడయినా నీవు పిచ్చి ఆసుపత్రినుండి తప్పించుకొన్నవా ?

ఎప్పుడయినా నీకు భావులలో విషం కలపాలనే ఊహలు కలవా?

ఎప్పుడయినా నీవు వేలకొలది మంటల్లో పడిచచ్చే దృశ్యాలను కలలు గన్నావా?

అయితే నీవే. అచ్చంగా నీవే. కావాలి.

మేం పక్కాపత్తకులం : మా వర్తకానికే మీరు కావాలి.

దరఖాస్తులకు : మధ్యయూరప్‌కు వ్రాయండి.

నేర్పరితనం అక్కరలేదు.

ఆశలవసరంలేదు.

మెదడు ఉండనవసరంలేదు.

నీతినియమాలను అంగీకరించం.

ఈవృత్తిలో శాశ్వతమైన ఉద్యోగాన్ని సంపాదించుకోండి.

జీతం : మృత్యువు.

వివిధ రాష్ట్రాలలో కార్మిక తగాదాలు

4 లక్షలమంది పాల్గొన్నారు 9 లక్షల రోజుల పనిపోయింది

1938 లో ఇండియాలో జరిగినన్ని పారిశ్రామిక కలహాలు ఇదివరకు ఎన్నడూ జరిగియుండలేదు. 399 కలహాలు జరిగినవి: 401,000 కార్మికులకు నష్టం కలిగింది: 379 తగాదాలు నిరుడు వచ్చాయి. 648,000 మందికి నష్టం కలిగింది. 9,10,000 రోజుల పని నష్టమయింది.

1937 లో 8,982,000 రోజుల పనినష్టం కలిగింది.

బట్టల మిల్లులు, జనపనార మిల్లులలోనే ఎక్కువ సమ్మెలు జరిగాయి. మొత్తంలో 100 కి 39 వంతులు. కార్మికులలో 100 కి కారణాలు:—కూలి 74, బోనసు 0, మనుష్యుల కోసం 10, సెలవులు 3, ఇతరములు 16, ఫలితాలు జయప్రదమైనవి 5, సగం జయప్రదమైనవి 43, జయము కానివి 63.

సి. పి. తగాదాలు 14. కార్మికులు 18,260. పోయిన రోజులు 307,403. కారణాలు కూలి కోసం 10, బోనసు 0, మనుష్యుల కోసం 1, సెలవులు 0, ఇతర కారణాలు 3, ఫలితాలు జయప్రదమైనవి 1, సగం జయప్రదమైనది 3, జయప్రదముకానివి 10.

ఢిల్లీ:—తగాదాలు 1, కార్మికులు 3307. పోయిన రోజులు 71,455. సమ్మెచేసిన కారణాలు. కూలీ 0. బోనసు 0, మనుష్యుల నిమిత్తం సెలవులు 0, ఇతర కారణాలు 1.

* * *

ఆంధ్రప్రభ సమ్మె

ఏలాటి షరతులేక సమ్మె మానుటకు నిశ్చయింపబడెను

మదరాసు ముద్రణాలయ పనివారల సంఘ కార్యదర్శి శ్రీ ఏ. యస్. కే. అయ్యంగారు యీ క్రింది విధముగా వ్రాయుచున్నారు:—

జూలై 27 వ తేదీని రాత్రి యూనియను భవనమున జరిగిన ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సమ్మెదార్ల సభలో సమ్మె ఏలాటి షరతులేక మానుటకు నిశ్చయింపబడెను.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కార్యాలయమున సమ్మె జూను 27 వ తేదీని ప్రారంభింపబడి ఒక నెలరోజులు జరిగెను. సమ్మె సందర్భమున 85 మంది పోలీసులచే పత్రికా కార్యాలయము పికెటు జేసినందుకు అరెస్టు చేయబడిరి.

గౌ॥ గిరిగారి అధ్యక్షతను యూనియను ప్రతినిధులు పత్రికా యజమానుల మధ్య సమాధానమునకై ఒక వారముక్రింద జరిగిన సభ విఫలమయ్యెను. పనివారిని శిక్షించుట విషయమై హక్కును యజమానులు వదులుకోలేదు. ఈ విషయమున రాష్ట్రపతి సమాధానము కుదుర్చవలెననికూడా యూనియను కోరెను. తగాదా పరిష్కారమై మరల సభ జరిగియు ఫలము లేక పోయెను. పత్రికా యజమానులు ఒప్పుకొన్న ఈ క్రింది షరతులు కార్మిక కమిషనరు యూనియనునకు దెలిపిరి.

(1) ఏకుమలైను పనిలో చేర్చుకొనుటలేదు. (2) రామన్‌నంబియారుకు 6 నెలల జీతము (నెలవారిగా) యివ్వబడును. (3) అధికారులకు తృప్తికరముగా క్షమాపణము యిచ్చే యెడల పెరుమాళ్ మరి ముగ్గురు సైకిలు బంట్రోతులు పనిలో చేర్చుకోబడెదరు. (4) తెలుగుశాఖలో మొత్తం 29 పనివారిలో 15 మంది కంపాజిటర్లు మాత్రమే చేర్చుకోబడెదరు. (5) తమిళశాఖలో 33 మందిలో 8 మంది కంపాజిటర్లు మాత్రమే చేర్చుకోబడెదరు. (6) మిషన్ డిపార్టుమెంటులో 11 గురిలో ముగ్గురు చేర్చుకోబడెదరు. (7) తతిమ వారిని ఖాళీలు పడినపుడెల్ల పనిలో చేర్చుకొనుట జరుగును. అయితే తమిళశాఖలో లినో ఆపరేటర్లు నియమింపబడుటవలన 16 మంది తమిళ కంపాజిటర్లు తిరిగి ఎప్పుడూ చేర్చుకోబడరు. పనివారందరు ఫ్రీ ప్రెస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ విధించు నిబంధనలకు అణగి పనిచేయవలెను.

మదరాసు ముద్రణాలయ పనివారల సంఘమువారు యీ సందర్భమున సర్వ విషయములు బాగా ఆలోచించి సమ్మె మానుటకు నిశ్చయించిరి. పోలీసువారి నిర్బంధ చర్యలును ప్రభుత్వ ఉదాసీనత మున్నగు ప్రతికూల పరిస్థితులలో సమ్మె సాగించుటయందు ప్రయోజన ముండదని సంఘము ఈ నిర్ణయములకు వచ్చినది.



కర్నూలు

కర్నూలు పట్టణప్రెస్ పనివారల ద్వితీయ సమావేశము 2-7-39 తేది ఉదయం 9 గం॥ లకు జరిగినది. కామ్రేడ్ టి.వి. నరశింహమూర్తి మద్రాసు ప్రభుత్వము గావింపనున్న కార్మిక శాసనమును గురించిన మెమొరాండములోని విషయములను, మద్రాసు రాష్ట్రీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌వారు ప్రకటించిన నివేదికలోని అంశములను విపులముగా చర్చించిరి. సమగ్ర కార్మికశాసనము ఏపద్ధతుల నాధారము చేసికొనిన,కార్మికోద్యమమునకుశ్రేయోదాయకమో సభ్యులకుతెలియపరచిరి. తుదకు మద్రాసు రాష్ట్రప్రభుత్వము కార్మికశాసనము చేయనున్నందులకు అభినందించుచూ. రాష్ట్రీయ ట్రేడ్‌యూనియన్‌వారు తెల్పిన సూచనల పొందుపరుపవలెనని కోరుచూ, ముఖ్యముగా కార్మికుల సమ్మెకట్టు హక్కుకు భంగకరముగా లేనిశాసనము త్వరలో తేవలెనని మంత్రివర్గమువారిని కోరుచూ ఒక తీర్మానము గావింపబడినది. ప్రెస్ పనివారలు తమతమ ప్రెస్సులలోగల వివిధ కష్టములను తెలియ జేసిరి. తిర్గి 30-7-39 తేది సమావేశమగుటకు తీర్మానించుచూ సమావేశము ముగిసెను.

* * *

రైల్వేపనివారలసభ

జులై 22 వ తేదీ యం. యస్. యం. పనివారల యూనియన్ యాజమాన్యమున బెజవాడరైల్వేకాలనీవద్ద రైల్వే పనివారల బహిరంగసభ జరిగెను. సభకు చాలా మంది పనివాండ్లు హాజరైరి కామ్రేడ్ నారాయణసింగుగారు అధ్యక్షత వహించిరి.

కామ్రేడ్ సుబ్బరామయ్యగారు మాటాడుచు20-7-39 తేది రైల్వేబోర్డువారికిని. ఎ. ఐ. ఆర్. ఫెడరేషను వారికిని జరిగిన సమావేశమును గురించి 21-739 తేదీ మద్రాసు మెయిలు పత్రిక ప్రకటనను సభ్యులకు తెలియజేసి, పనివారల తరపున, ఎ. ఐ. ఆర్. ఫెడరేషను వారు కోరిన సౌకర్యములు న్యాయమని తోచినను రైల్వే బోర్డువారు సౌకర్యములు కలుగజేయుటకు నిరాకరించుట శోచనీయమనియు, కేవలము కొద్దిజీతముల వారికి ప్రావిడెంటుఫండుకూడా లేకుండా చేయుట చాలా అన్యాయమనియు ప్రస్తుతము యిచ్చుటకు వీలులేదని చెప్పుట ఆలోచించి యిచ్చిన తీర్పుగా తోచుట లేదని నుడివిరి.

కామ్రేడ్ రహిమతుల్లాగారు మాట్లాడుచు రైల్వే అధికారులు క్రొత్తగా వుద్యోగములకు తీసుకొను రూల్సును, ప్రమోషను రూల్సును చాలా పొరపాట్లుగా యున్నవనియును, వాటిని సక్రమముగా సవరించిన చాలామంచిదనియు నుడివిరి. పనివారందరును వారిలోనున్న వ్యత్యాసములు పోగొట్టుకొని ఐకమత్యముతో పనిచేయనిది మనయొక్క కనీసపు కోర్కెలు కూడా లభించుట దుర్లభమనియు నుడివిరి. ఇంకా అనేకమంది పనివారు వారియొక్క అభిప్రాయముల వెల్లడించుచూ మాట్లాడిరి. యీక్రింది తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

1. బెజవాడలో తక్కువ జీతముగల పనివారల విషయలోను, ముఖ్యముగా కోల్‌కూలీల విషయములో క్రెత్తవారిని పనిలో పెట్టుకొనుట యందును, ప్రమోషను లిచ్చుటయందును. అడ్మినిస్ట్రేషను వారు ప్రస్తుతము అమలులో నుంచిన రూల్సును విరసించుచు, యింతటనైనను అధికారులు. తమపద్ధతులను మార్చుకొనుట. పనివారికిని, అధికారులకు కూడా శ్రేయస్కరమని యీసభవారు తెల్పుచున్నారు.

2. క్రొత్తవారిని పనిలో చేర్చుకొనుటలో రైల్వే పనివారల పుత్రులకు యేవిధమైన వసతియు యేర్పాటు చేయబడలేదనియు రిక్రూట్మెంటు రూల్సు చాలా వ్యత్యాసముగా యున్నకారణమున, ఆ వ్యత్యాస... లను పోగొట్టి. కలుషితమునకు తావులేకుండా ... నటుల రూల్సు ఏర్పాటు చేయమని ఏజంట... కోరడమైనది.

3. పెడన (Pedana) లో నున్న ... వాండ్లు, చనిపోయిన ఒక పంపరు బదులు... రైల్వేవారు పెట్టని కారణముచేత శెలవులు... సరిగా యివ్వక వారిచే ఎక్కువపని ... కాబట్టి వారియొక్క కష్టముల... చీఫ్ యింజనీరుగారిని కో...

నాణ్యమైన
ప్రింటింగ్‌కు
నవశక్తి
ప్రెస్

నవశక్తి

నలుదిక్కులా
మీ వ్యాపారం
వ్యాపించాలంటే
నవశక్తిలో
ప్రకటించండి

Published by M. Chandrasekhara Rao
Printed by Tummala Venkata Ramiah } at Navasakti Press, Governorpet, Bezwada.

END OF ISSUE